29-12-2022 గురువారం
సంపుటి : 28 సంచిక : 329,
పేజీలు : 10+4 వెల : 6.50
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ | fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM


ఏప్రిల్ 3నుంచి టెన్త్ పరీక్షలు 2లో

జెఎన్‌టియు విద్యార్థిని ఆత్మహత్య 7లో



బుధవారం రామప్ప ఆలయాన్ని సందర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# రామప్ప అద్భుతం

### శిల్పకళావైభవానికి అచ్చెరువొందిన రాష్ట్రపతి

### ఆలయంలో రుద్రేశ్వరుని దర్శించి ప్రత్యేక పూజలు

**ములుగు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రామప్ప దేవాలయం సందర్శన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం భద్రాచలం రాములవారిని దర్శించుకొని ఆమె హెలిక్యాప్టర్ లో మధ్యాహ్నం 2.55 గంటలకు రామప్పకు చేరుకుంది. రాష్ట్రపతి తో పాటు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిలకు స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వాగతం పలికారు. హెలీ ప్యాడు నుండి రాష్ట్రపతి దేవాలయానికి చేరుకోగా రాష్ట్రపతి బృందానికి మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు స్వాగతం పలికారు. రామప్ప దేవాలయానికి చేరుకొని రుద్రేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు ≫2

### భద్రాద్రిలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము 2లో

# కేంద్రం ఏమిస్తోంది?

### మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా?

### టెక్స్టైల్, చేనేత రంగంపై కేంద్ర ప్రభుత్వం విధించిన జిఎస్టీని పూర్తిగా రద్దు చేయాలి

### కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు, సిరిసిల్ల మెగా పవర్‌లూం క్లస్టర్‌కు నిధులు కేటాయించాలి

### కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని నేతన్నల సంక్షేమ, అభివృద్ధి కోసం రానున్న కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర టెక్స్‌టైల్ రంగానికి తగినన్ని నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర టెక్స్‌టైల్ శాఖ మంత్రి కె.తారకరామారావు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నేతన్న సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక వినూత్న కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టిందన్నారు. ఎనిమిది సంవత్సరాలుగా కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా అందిన ప్రోత్సాహమేది లేదని కెటిఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టఓయే చివరి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదేనన్న కెటిఆర్ అన్నారు. వచ్చే యేడాది కేవలం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమే ప్రవేశపెట్టే వీలు ఉంటుందన్నారు. అందుకే ఈ ≫7

# బాబు సభలో తొక్కిసలాట

### నెల్లూరు జిల్లా కందుకూరులో అపశ్రుతి

### ప్రాణాలు కోల్పోయిన 8 మంది


### మరికొందరి పరిస్థితి విషమం

### మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు పరిహారం ప్రకటించిన చంద్రబాబు

**కందుకూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనలో బుధవారం రాత్రి అపశృతి చోటు చేసుకుంది. చంద్రబాబు సభలో ప్రసంగిస్తున్న సమయంలో ఒక్కసారిగా జరిగిన తోపులాటలో ≫7



కందుకూరులో బుధవారం చంద్రబాబు రోడ్‌షోలో తొక్కిసలాట దృశ్యం



# సిబిఐ విచారణ షురూ

### ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిట్ విఫలమైందన్న హైకోర్టు

### సిబిఐకి అందిన తీర్పు ప్రతి

### దర్యాప్తు సమాచారం బహిరంగం చేయడంపై అభ్యంతరం.. కెసిఆర్ మీడియా సమావేశం ప్రస్తావన

### కొత్తగా మరోసారి ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్న సిబిఐ

**హైదరాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ విచారణను రద్దు చేస్తూ ఈ కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగిస్తూ హైకోర్టు వెలువరించిన తీర్పు తాలూకు కాపీ బుధవారం సిబిఐ కార్యాలయానికి చేరింది. ఫాం హౌస్ కుట్ర కేసుకు సంబంధించి ఈ నెల 26వ ≫7

### రోహిత్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు కీలక ఆదేశాలు

### స్టే ఇచ్చేందుకు నిరాకరణ 7లో




# ఆస్పత్రిలో ప్రధాని మోడీ తల్లి

## పరామర్శించిన ప్రధాన మంత్రి



**అహ్మదాబాద్, డిసెంబర్ 28:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాతృమూర్తి హీరాబెన్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. మంగళవారం రాత్రి ఆమె అస్వస్థతకు గురయ్యారు. దాంతో ఆమెను అహ్మదాబాద్‌లోని యుఎన్ మెహతా ఆస్పత్రికి తరలించారు. ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది. తల్లి అనారోగ్యానికి గురైందని తెలియగానే ప్రధాని మోడీ హుటాహుటిన అహ్మదాబాద్‌కు వెళ్లారు. మోడీ రాక నేపథ్యంలో నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. పలువురు బిజెపి ఎమ్మెల్యేలు ఆస్పత్రికి చేరుకొని హీరాబెన్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. ఈ యేడాది జూన్‌లో హీరాబెన్ శత వసంతంలోకి అడుగుపెట్టారు. ఇటీవల గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్‌కు ముందు మోడీ తన తల్లి నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. మరోవైపు మోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీ కుటుంబం మంగళవారం కారు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రహ్లాద్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

**మోడీజీ మీకు నా మద్దతు ఉంటుంది : రాహుల్‌గాంధీ**

హీరాబెన్ ఆరోగ్యపరిస్థితిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ట్విటర్ ద్వారా స్పందించారు.' తల్లీ కొడుకుల మధ్య ప్రేమబంధం వెలకట్టలేనిది. మోడీజీ..ఈ సమయంలో నా ప్రేమ, మద్దతు మీకు ఉంటుంది. మీ మాతృమూర్తి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా అని రాహుల్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా స్పందించారు. హీరాబెన్ త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు.

# వ్యవసాయ శాఖలో 148, విద్యాశాఖలో 128 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్28:** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్ల జాతర కొనసాగుతున్నది.ఇప్పటికే తెలంగాణలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. తాజాగా బుధవారంనాడు మరో రెండు శాఖల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లను విడుదల చేసింది. వ్యవసాయ శాఖలో వ్యవసాయ అధికారి 148 పోస్టుల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. 100 మల్టీజోన్-1 పోస్టులు,మల్టీజోన్-2లో 48 పోస్టులను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. వచ్చే ఏడాది జనవరి 10వ తేదీ నుంచి అదే నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొంది. విద్యాశాఖలో 128 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. సాంకేతిక విద్యాశాఖలో 37,ఇంటర్మీడియట్ విద్యాశాఖలో 91 ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. 2023 జనవరి 6వ తేదీ నుంచి అదే నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వివరించింది. 18-44 సంవత్సరాల మధ్య వయస్సున వారు అర్హులని పేర్కొంది. పూర్తి వివరాల కోసం పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించింది.

# అమెరికాలో మంచు తుఫాన్‌కు 66 మంది మృతి

**న్యూయార్క్, డిసెంబర్ 28:** అమెరికాలో మంచు తుఫాన్ విలయం కొనసాగుతోంది. ఈ శతాబ్దంలోనే ఎన్నడూ రానట్టి చలిగాలులతో కూడిన మంచు తుఫాన్ వల్ల అమెరికాలోని పలు రాష్ట్రాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. బాంబు సైక్లోన్ ప్రారంభమైనప్పటి నుంచి అత్యంత ప్రతికూల వాతావరణం ఏర్పడటంతో దాదాపు 20 వేల జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఫ్లైట్ అవేర్ వెబ్‌సైట్ ప్రకారం మంగళవారం ఉదయమే 4800 విమాన సర్వీసులు రద్దయ్యాయి. సోమవారం 4000 సర్వీసులు రద్దయ్యాయి. మంగళవారం ఉదయం వరకు 66మంది మరణించారు. ఒక్క బఫెలో నగరంలోనే 34మంది చనిపోయారు. బఫెలో నగరం మంచులో కూరుకుపోయింది.



భద్రాచలంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాష్ట్రపతి ముర్ము



గిరిజనులతో కలిసి సంప్రదాయ నృత్యం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# భద్రాద్రిలో రాష్ట్రపతి పర్యటన విజయవంతం

## ప్రసాద పథకం కింద పలు అభివృద్ధి పనులు ప్రారంభం

## విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి

## రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముర్ము

**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో భారత ప్రథమ పౌరురాలు అయిన రాష్ట్రపతి పర్యటన బుధవారం అత్యంత కట్టుదిట్ట ఏర్పాట్ల మధ్య విజయవంతంగా జరిగినది. ఉదయం హైద్రాబాద్ నుండి నేరుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చేరుకుని, అక్కడి నుండి నేరుగా భారత వాయుసేన హెలికాప్టర్‌లో బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ పీఎస్‌పీడీ పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు ఉదయం 10.53నిమిషాలకు చేరుకున్నారు. రాష్ట్రపతికి హెలీప్యాడ్ వద్ద రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి సత్యరాథోడ్‌లు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రపతి అక్కడి నుండి రోడ్డు మార్గాన భారీ కాన్వాయితో బయలుదేరి 11.10 నిమిషాలకు శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకుని రూ.41.38 కోట్లతో చేపట్టనున్న పర్యాటక పనులను సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్రపతితో పాటు ఆమె కుమార్తె ఇతిశ్రీముర్ముస్వామి, రాష్ట్ర గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంనకు చేరుకున్నారు. దేవాలయంనకే విచ్చేసిన రాష్ట్రపతికి ఆలయ వేదపండితులు, అర్చకులు పూర్ణకుంభం మేళతాళాలతో, వేదమంత్రోచ్ఛరణాలతో సాంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి ఆలయంలో మూలవరులకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయంలో వైదిక సిబ్బంది వేదాశీర్వచనం అందజేశారు. అదేవిధంగా రామాలయ ప్రాంగణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం భద్రాచలం దేవస్థానం తరుపున రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ పట్టువస్త్రాలు అందజేశారు. అక్కడి నుండి 11.34 నిమిషాలకు బయలుదేరి 11.52 నిమిషాలకు వీరభద్ర ఫంక్షన్‌హాలుకు చేరుకున్నారు. అక్కడ సమ్మక్క సారలమ్మ పూజారుల సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ .. విద్యార్థుల చదువులపై మనస్సు లగ్నం చేయాలని, చదువు పూర్తి చేసి స్వాలంబన సాధించాక సమాజ పురోగతి దోహదపడాలని సూచించారు. సమాజ పురోగతి బాధ్యత ప్రభుత్వానిదో .. లేక సంబంధిత సంస్థలది మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు. అనంతరం ఆసిఫాబాద్, మహబూబాబాద్ జిల్లాలలో గిరిజన ప్రాంతాలలో విద్యాసదుపాయాలు మెరుగుపరుచుకునేందుకు నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను రాష్ట్రపతి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి తెలుగులో అందరికి నమస్కారం అభివాదం చేసి ఆశ్చర్యానికి గురిచేశారు. ప్రముఖ కవి దాశరథి రాసిన నా తెలంగాణ కోటి రత్నాల వీణ అనే కవితాపంక్తులను ప్రస్తావించారు. తెలంగాణలో మొట్టమొదటిసారిగా ఆలయాలల్లో దర్శనార్థం చేస్తున్న పర్యటనలో దేశప్రజల సంక్షేమం కోసం ప్రార్థించే అవకాశం లభించిందని అన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొంటూ ప్రసాద్ పథకం ద్వారా తీసుకుంటున్న చర్యలపై కేంద్ర పర్యాటక శాఖను రాష్ట్రపతి అభినందించారు. ప్రసాద్ పథకం ద్వారా దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కారణంగా దేశవిదేశాల నుండి యాత్రికులు తీర్థయాత్రలకు వచ్చే అవకాశాలు మెరుగుపడతాయని, దీంతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభ సంతరిల్లుతుందని ఆమె అన్నారు. ప్రసాద పథకం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. తెలంగాణ వనవాసి పరిషత్ ద్వారా గిరిజన సాంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు జరుగుతున్న కృషిని ఆమె అభినందించారు. సమ్మక్క సారలమ్మ లాంటి జాతరను సమాజ మూల విలువలను పటిష్టం చేస్తాయని, అన్ని ప్రగతి రంగాలలో మహిళల భాగస్వామ్యం ఉండాలని, గిరిజన మహిళల ఆర్థిక స్వాలంభనకు కోసం మరిన్ని చర్యలు అవసరమని పేర్కొన్నారు. ఏకలవ్య ఆదర్శ పాఠశాలను మారుమూల ప్రాంతాల గిరిజన విద్యార్థుల అవసరాలను తీరుస్తూ మెరుగైన విద్యను అందిస్తున్నాయని, నేటి తరం విద్యార్థులు భావి భారత పౌరులని విద్యార్థులతోనే దేశ భవిష్యత్తు ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమాలను ప్రత్యక్షప్రసారం చేసి ఇతర ప్రాంతాల గిరిజన విద్యార్థిని,విద్యార్థులను భాగస్వామ్యం చేయడం పట్ల రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర శిశు శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ .. గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలను చేపట్టిందని, గిరిజన విద్యకోసం, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 23 ఏకలవ్య పాఠశాలలు, 33 మహిళా గురుకుల పాఠశాలలు, 183 గురుకుల పాఠశాలలు, 332 ఆశ్రమ పాఠశాలలు రాష్ట్రంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసైసౌందరరాజన్, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రి జీ.కిషన్‌రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎం.పీలు ముద్దిరాజు రవిచంద్ర, మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు పొదెం వీరయ్య, రేగా కాంతారావు, జడ్పీచైర్మన్ కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, డీఐజీ నాగిరెడ్డి, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సెక్రటరి రోనాల్డ్‌రాస్, జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, పర్యాటక శాఖ ఎం.డీ మనోహర్, దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్, దేవాలయ కార్యనిర్వహణాధికారి బి.శివాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం 12.45 నిమిషాలకు బయలుదేరి ఐటీసీ విశ్రాంతి గృహానికి చేరుకున్నారు. ఐటీసీలో భోజనకార్యక్రమాన్ని ముగించుకుని 1.47 నిమిషాలకు బయలుదేరి బీపీఎల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ చేరుకుని 2 గంటలకు బయలుదేరి ములుగు జిల్లా రామప్ప దేవాలయంనకు బయలుదేరి వెళ్ళారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 972762
2nd Prize Rs.7000/- 58789
3rd Prize Rs.3500/-
08981 16970 31288 40806 54018
62394 71662 74179 75376 85143
4th Prize Rs.200/-
0819 1999 2714 3084 4440 5317 8263
9017 9230 9616
5th Prize Rs.100/-
0092 0323 3426 3690 4242 4339 4924
6241 8495 8965
6th Prize Rs.50/-
0006 2002 3132 4887 5928 7497 8760
0240 2099 3222 4959 5976 7549 8808
0508 2194 3401 4967 6267 7562 8857
0540 2234 3409 5054 6392 7769 9006
0610 2251 3542 5102 6534 7907 9231
0619 2316 3850 5108 6555 7931 9555
0814 2352 3870 5384 6562 7970 9599
0865 2562 3880 5534 6688 8025 9797
1467 2626 4061 5570 6692 8177 9933
1597 2729 4159 5587 6698 8192 9951
1692 2794 4319 5623 6699 8251
1717 2845 4420 5652 6778 8652
1755 2906 4709 5684 6938 8707
1838 2916 4784 5792 7169 8721
1929 3087 4864 5871 7296 8726

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 248327
2nd Prize Rs.7000/- 15231
3rd Prize Rs.3500/-
00605 23509 29642 36170 48358
71570 78562 78952 85727 91738
4th Prize Rs.200/-
0573 2436 2964 3301 3496 4957 7465
8609 8673 9849
5th Prize Rs.100/-
0176 0700 1193 1557 3650 3726 3998
4913 6532 7579
6th Prize Rs.50/-
0008 1768 3122 5113 6696 7864 8939
0227 1771 3383 5116 6779 7905 9062
0259 1860 3617 5369 6979 7950 9105
0519 2081 3738 5497 6998 8068 9204
0765 2114 3791 5735 7026 8120 9242
0852 2133 3811 5966 7124 8352 9625
0911 2230 3865 6148 7197 8386 9629
1076 2271 4064 6186 7254 8464 9670
1181 2354 4089 6232 7319 8530 9700
1296 2464 4462 6287 7357 8598 9947
1464 2517 4556 6294 7413 8640
1552 2614 4784 6352 7491 8674
1553 2952 4952 6481 7494 8695
1682 3031 4956 6558 7679 8866
1717 3091 5093 6565 7839 8884

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 885431
2nd Prize Rs.7000/- 34019
3rd Prize Rs.3500/-
03890 11540 30281 58000 66190
75073 85028 95180 96792 99867
4th Prize Rs.200/-
1147 1789 3620 4096 4652 4936 7581
8471 9415 9435
5th Prize Rs.100/-
1368 2139 2247 4299 5613 7049 7525
8613 9466 9881
6th Prize Rs.50/-
0089 1263 2354 3360 4931 6193 7982
0130 1275 2395 3601 5074 6244 8068
0188 1459 2450 3746 5337 6258 8519
0291 1596 2578 3756 5355 6303 8597
0330 1620 2584 3974 5409 6394 8645
0345 1630 2642 3993 5421 6481 8906
0488 1654 2889 4074 5501 6631 8999
0565 1692 2911 4266 5536 6660 9260
0602 1834 2933 4282 5594 6683 9301
0771 1868 2986 4321 5659 6924 9439
0870 2054 3180 4325 5665 7471
0974 2128 3192 4406 5763 7482
1040 2171 3224 4422 5797 7889
1135 2188 3285 4428 5809 7907
1225 2352 3342 4697 5930 7948

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 652679
2nd Prize Rs.7000/- 24628
3rd Prize Rs.3500/-
11087 14749 23425 31350 44747
48083 48873 52508 91546 99404
4th Prize Rs.200/-
2593 3791 4522 4738 5064 5965 6351
6644 8748 9865
5th Prize Rs.100/-
0447 1186 5175 5413 6077 6455 6542
9184 9781 9867
6th Prize Rs.50/-
0098 1295 3255 4750 5742 6926 9206
0312 1534 3284 4789 5813 7338 9232
0345 1597 3454 4801 5877 7603 9514
0466 1605 3599 4835 5941 7761 9539
0599 1678 3707 4843 5962 7911 9607
0686 1687 3803 4845 5995 7971 9630
0708 2016 3868 4928 6017 8011 9639
0751 2087 3903 5116 6066 8244 9687
0859 2246 3924 5184 6162 8657 9888
0947 2341 3974 5211 6304 8658 9992
0973 2726 4033 5276 6386 8896
1115 2858 4168 5460 6398 8964
1130 3076 4263 5465 6754 9076
1137 3170 4559 5525 6831 9106
1184 3237 4635 5591 6861 9189

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 184295
2nd Prize Rs.7000/- 71288
3rd Prize Rs.3500/-
13391 19656 28038 31797 36272
43330 71576 83552 88342 98494
4th Prize Rs.200/-
0317 1906 2175 2908 3225 6264 8671
8741 9509 9643
5th Prize Rs.100/-
1605 2873 3367 4862 5049 5617 5824
7203 9247 9729
6th Prize Rs.50/-
0029 1524 3362 4722 6605 7978 8979
0129 1586 3605 4894 6629 8076 9008
0151 1730 3648 4965 6858 8112 9225
0336 1800 3737 5053 6895 8279 9353
0481 1952 3809 5286 6916 8311 9399
0535 2055 3999 5427 6929 8420 9490
0550 2057 4035 5432 7041 8444 9557
0555 2287 4100 5447 7099 8471 9814
0765 2520 4103 5529 7120 8610 9898
0966 2683 4151 5541 7124 8673 9977
0992 2771 4184 5738 7404 8675
1015 2829 4259 5739 7421 8686
1033 2902 4450 5923 7487 8755
1148 3125 4455 6176 7571 8850
1361 3312 4488 6224 7832 8946

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 341584
2nd Prize Rs.7000/- 07724
3rd Prize Rs.3500/-
11190 13391 14727 16448 26789
42393 51199 62983 71024 95511
4th Prize Rs.200/-
0925 1162 1236 1595 1978 4098 4116
6005 6302 7564
5th Prize Rs.100/-
5114 5505 5648 6189 6697 6954 7850
8360 9682 9781
6th Prize Rs.50/-
0073 1655 2856 4659 6370 7976 9097
0386 1825 3153 4877 6717 8015 9183
0667 1968 3274 4884 6850 8034 9314
0724 1971 3483 4973 7036 8092 9325
0833 2036 3846 5318 7137 8236 9506
0941 2123 3895 5563 7376 8320 9645
0957 2218 4001 5605 7386 8512 9719
1053 2285 4079 5677 7414 8551 9810
1141 2322 4177 5814 7589 8565 9883
1281 2386 4222 5842 7620 8571 9919
1487 2416 4315 5930 7625 8578
1534 2433 4338 6022 7756 8649
1555 2539 4412 6140 7889 8872
1590 2762 4421 6154 7911 8935
1646 2801 4609 6291 7968 8950

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 469112
2nd Prize Rs.7000/- 93502
3rd Prize Rs.3500/-
32754 36340 38634 53368 59766
62217 68139 70579 71070 82685
4th Prize Rs.200/-
1283 1928 2537 2652 2811 4724 4920
5103 6423 9416
5th Prize Rs.100/-
0066 0337 1032 1313 4740 6717 6863
6892 6899 7141
6th Prize Rs.50/-
0032 2292 3944 5429 7099 8009 9073
0048 2361 4274 5469 7118 8114 9136
0064 2517 4296 5476 7128 8186 9204
0080 2580 4404 5569 7209 8399 9354
0107 2724 4470 5617 7215 8414 9552
0178 2779 4484 5747 7238 8458 9607
0216 3059 4531 5773 7377 8464 9716
0320 3234 4564 5805 7437 8544 9776
0368 3242 4571 5815 7543 8561 9902
0392 3336 4587 5904 7638 8657 9992
0812 3433 4796 5919 7645 8827
1186 3489 4863 6361 7728 8960
1905 3613 4942 6484 7764 8966
2022 3711 5192 6711 7867 8978
2273 3793 5224 6937 7998 9021

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 217128
2nd Prize Rs.7000/- 08788
3rd Prize Rs.3500/-
00999 03251 21251 25482 35274
43032 70219 77170 87731 98353
4th Prize Rs.200/-
0912 2020 2367 2693 4698 5236 5918
7427 8457 8757
5th Prize Rs.100/-
0396 0485 0895 1411 1689 3831 3876
4556 4745 6159
6th Prize Rs.50/-
0471 1974 2933 4550 5717 7295 9209
0581 1998 3019 4617 5730 7296 9217
0588 2040 3119 4708 5791 7476 9237
0620 2122 3145 4717 5801 7634 9266
0773 2174 3290 4730 6210 7722 9335
0781 2281 3297 4785 6304 7758 9364
0814 2291 3519 4790 6835 8318 9467
0859 2441 3521 4934 6858 8564 9582
0862 2481 3569 5083 7036 8599 9806
0904 2516 3879 5247 7096 8784 9879
1384 2600 4222 5365 7165 8821
1395 2630 4248 5392 7194 8834
1536 2656 4325 5417 7219 8854
1657 2790 4411 5444 7236 8979
1865 2800 4483 5478 7251 9167

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 127709
2nd Prize Rs.7000/- 47406
3rd Prize Rs.3500/-
03091 16418 21261 35925 42854
46160 46179 83753 92544 99527
4th Prize Rs.200/-
3297 5473 6015 6801 6802 7548 7950
8548 8589 9788
5th Prize Rs.100/-
2419 3546 4123 4324 4883 5723 5794
6673 6829 7518
6th Prize Rs.50/-
0122 1690 3026 4577 6412 7715 8960
0470 1743 3123 4629 6554 7915 9058
0476 1818 3192 4681 6561 7935 9251
0483 1885 3278 4687 6620 8001 9340
0520 1970 3502 4991 6641 8132 9502
0556 2008 3689 5022 6706 8217 9816
0562 2184 3704 5054 7023 8277 9856
0580 2211 3924 5190 7034 8291 9888
1029 2235 4074 5495 7122 8302 9948
1101 2247 4303 5522 7199 8448 9956
1323 2344 4330 5736 7257 8509
1343 2374 4384 5893 7466 8797
1365 2641 4449 6025 7546 8812
1592 2655 4485 6074 7593 8821
1677 2903 4529 6119 7656 8877

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 937345
2nd Prize Rs.7000/- 54135
3rd Prize Rs.3500/-
09442 16507 25078 31344 31491
33317 41143 63717 66958 86132
4th Prize Rs.200/-
0649 1916 2802 4034 5200 6700 6951
6985 7765 8112
5th Prize Rs.100/-
1345 2905 3677 4660 4781 5265 6446
6865 9191 9352
6th Prize Rs.50/-
0064 1621 3658 4586 6177 7881 9504
0320 1634 3708 4698 6583 7940 9610
0395 1845 3935 4828 6628 7981 9661
0550 1994 4154 4843 6669 8013 9678
0602 2017 4172 4915 6682 8327 9823
0676 2153 4204 4924 6721 8372 9841
0711 2262 4243 4927 6766 8507 9843
0720 2289 4274 4981 6940 8686 9861
0781 2700 4301 5002 7084 8809 9878
0931 2726 4323 5206 7210 8974 9899
0946 2728 4387 5385 7254 9063
1274 2882 4500 5484 7322 9109
1333 3046 4502 5736 7401 9214
1351 3443 4567 5938 7453 9223
1560 3509 4574 6062 7688 9481

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:28/12/22

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 468576
2nd Prize Rs.7000/- 79821
3rd Prize Rs.3500/-
13960 24137 35213 46262 57594
68406 79618 81336 81923 92635
4th Prize Rs.200/-
0059 1084 1105 2121 2193 3839 5792
8341 9286 9715
5th Prize Rs.100/-
0135 1959 2575 3245 3742 6108 7050
9073 9683 9717
6th Prize Rs.50/-
0119 1508 3737 5303 6380 7426 8702
0310 1650 3904 5370 6438 7490 8832
0314 1716 4006 5423 6459 7588 8868
0382 2243 4012 5467 6507 7593 9005
0384 2370 4100 5476 6511 7667 9117
0517 2645 4205 5608 6541 7872 9167
0736 2663 4457 5711 6726 7930 9212
0759 2741 4530 5749 6768 7957 9346
0885 2797 4542 5777 6866 8153 9628
0974 2897 4563 5867 6877 8240 9774
1008 3032 4599 5880 6934 8278
1116 3114 4885 6075 7011 8308
1137 3135 4998 6127 7132 8496
1314 3163 5139 6218 7255 8563
1315 3419 5299 6292 7379 8592

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 434411
2nd Prize Rs.7000/- 78762
3rd Prize Rs.3500/-
12905 23415 23926 34103 45384
56191 67644 78326 89743 91465
4th Prize Rs.200/-
0490 0603 1719 1738 1903 2655 5025
5218 6193 6497
5th Prize Rs.100/-
1798 3158 4223 4688 5850 5883 6838
6873 8325 8557
6th Prize Rs.50/-
0124 1587 2967 4136 5896 7310 8759
0192 1668 2977 4195 6109 7360 9089
0221 1760 3388 4591 6279 7747 9105
0250 2125 3404 4617 6384 7807 9176
0366 2144 3424 4679 6520 7901 9398
0660 2158 3455 4706 6633 7957 9501
0830 2203 3515 4747 6677 8002 9555
0951 2305 3528 4845 6774 8029 9559
1039 2345 3605 5319 6837 8181 9682
1129 2459 3637 5323 6924 8214 9781
1154 2477 3922 5457 7005 8334
1299 2480 3992 5544 7092 8366
1318 2793 4040 5662 7093 8582
1363 2919 4098 5676 7122 8736
1431 2939 4113 5798 7158 8748

# రామప్ప అద్భుతం

≫ నిర్వహించారు. రాష్ట్రపతికి వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. మేడారం సమ్మక్క సారలమ్మ పూజారులు రాష్ట్రపతికి, గవర్నర్‌లకు సమ్మక్క సారలమ్మల చీరలను అందించి పసుపు కుంకుమలు ఇచ్చారు. ఆలయ విశిష్టతను, నిర్మాణాన్ని, శిల్ప కళాసంపదను, యునెస్కో గుర్తింపు కోసం తయారు చేసిన డోసియర్ వివరాలు, వరల్డ్ హెరిటేజ్ బాడి విధించిన నిబంధనలు, తదితర అంశాలను రాష్ట్రపతికి కాకతీయ హెరిటేజ్ ట్రస్టు కన్వీనర్ పాండు రంగారావు రాష్ట్రపతికి వివరించారు. రామప్ప శిల్ప కళా సంపద ఎంతో అద్భుతంగా ఉందని ఆమె పొగిడారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద 62 కోట్ల రూపాయలతో ప్రసాద్ స్కీం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక పై రాష్ట్రపతి, గవర్నర్, మంత్రులు ఆశీనులు కాగా సాంస్కృతిక ప్రదర్శనలు ముఖ్య అతిథులను, వీక్షకులను ఆకట్టుకున్నాయి. పరమశివుని పై పరంపరా బృందం చేసిన ప్రదర్శన ఆధ్యాత్మిక భావన కలిగించింది.

మన సంస్కృతిని చాటే విధంగా కొమ్ముకోయ కళాకారుల బృందం సమ్మక్క సారలమ్మ ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం బ్రహ్మం ఒక్కటే పర బ్రహ్మం ఒక్కటే అనే అన్నమాచార్య గీతం పై కళాకారులు ప్రదర్శన చేశారు. తదనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, ఎమ్మెల్యే సీతక్క, ఆర్డీఓ కూతాటి రమాదేవి, ములుగు ఏఎస్పీ సుధీర్ ఆర్ కెకాన్, డిపిఒ వెంకయ్య లు పాల్గొన్నారు. రాష్ట్రపతి సాయంత్రం 4. 23 నిమిషాలకు కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఎస్పీ సంగ్రామ్ సింగ్ రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు.

# ఏప్రిల్ 3నుంచి టెన్త్ పరీక్షలు

## 9,10 తరగతుల పరీక్షల్లో ఆరు పేపర్లే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్28:** తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. ఏప్రిల్ 3 నుంచి 13 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పది పరీక్షల సన్నద్ధతపై అధికారులతో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. 2022-23 నుంచి ఆరు పేపర్లతో,వంద శాతం సిలబస్‌తో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే ఇంటర్నల్ ఛాయిస్ ఉంటుందని, సూక్ష్మ రూప ప్రశ్నలకు ఛాయిస్ లేదన్నారు. నమూనా ప్రశ్న పత్రాలను వెంటనే విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. సెలవు రోజుల్లో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా బోధించాలని ఆదేశించారు. ఫిబ్రవర,మార్చి నెలల్లో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉత్తీర్ణతా శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

తొమ్మిది, పదో తరగతి పరీక్షల విధానంలో రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలు తీసుకొచ్చింది. గతంలో టెన్త్‌లో 11 పేపర్లు ఉండగా... వాటి సంఖ్యను ఆరుకు కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి 9,10 వార్షిక పరీక్షలను కేవలం ఆరు పేపర్లతోనే నిర్వహించనున్నారు. 2022-23 నుంచి పదో తరగతి పరీక్షల్లో సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది. ఒక్కో సబ్జెక్ట్‌లో పరీక్షలకు 80,ఫార్మెటీవ్ అసెస్‌మెంట్‌కు 20 మార్కులు కేటాయిస్తున్నట్లు తెలిపింది. సైన్స్ పేపర్‌లో ఫిజిక్స్,బయాలజీ రెండింటికి సగం మార్కులు కేటాయించింది. ఈ మేరకు పరీక్షల విధానంలో మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సైన్స్ పరీక్షకు 3.20 నిమిషాల సమయం కేటాయించగా, మిగతా అన్ని సబ్జెక్టులకు 3 గంటల పరీక్షా సమయం ఉంటుందని పేర్కొంది. కరోనా మహమ్మారి నేపథ్యంలో ప్రభుత్వం పది వార్షిక పరీక్షల పేపర్లను 11 నుంచి ఆరుకు కుదించిన విషయం తెలిసిందే. విద్యాశాఖ ప్రతిపాదన మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో తెలుగు,ఇంగ్లీష్,గణితం,సామాన్యశాస్త్రం,సాంఘీక శాస్త్రం సబ్జెక్టులను చెరో రెండు పేపర్లుగా పరీక్షలు నిర్వహించేవారు. ఇక హిందీ సబ్జెక్ట్‌కు ఒకే పరీక్ష నిర్వహించేవారు. పదో తరగతి పరీక్షలను ఏప్రిల్ 3వ తేదీ నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పదో తరగతి బోర్డు పరీక్షలు ఆరు పేపర్లతోనే నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతీ పరీక్షకు మూడు గంటల సమయాన్ని కేటాయిస్తున్నామని చెప్పారు. టెన్త్ ఎగ్జామ్స్ సన్నద్ధతపై మంత్రి కార్యాలయంలో సమీక్షించారు. వంద శాతం సిలబస్‌తో పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల్లో వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే ఇంటర్నల్ ఛాయిస్ ఉంటుందని, సూక్ష్మ రూప ప్రశ్నలకు చాయిస్ లేదని వెల్లడించారు. ఇందుకు సంబంధించి నమూనా ప్రశ్నా పత్రాలను వెంటనే విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని,వీటికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులకు సూచించారు. సెలవు దినాల్లో కూడా ప్రత్యేక తరగతులను నిర్వహించాలని తెలిపారు. ఏదైనా సబ్జెక్టుల్లో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక బోధన చేయాలని సూచించారు. ఫిబ్రవరి,మార్చి నెలల్లో ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉత్తీర్ణత శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ,పాఠశాల విద్యా డైరెక్టర్ శ్రీదేవసేన,ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠద్వార దర్శనానికి పటిష్ట ఏర్పాట్లు

**తిరుమల, డిసెంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1, వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలతో బాటు 11వరకు పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. సామాన్యభక్తులకు సంతృప్తికరంగా దర్శనం కల్పించేందుకు పటిష్ట ఏర్పాట్లుచేస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**29-12-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తె పూర్వాషాఢ
సప్తమి రా.12-04; పూర్వాభాద్ర సా.05-46
వర్జ్యం తె.03-02 ల 04-34
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** సహోద్యోగులతో సఖ్యత ఏర్పడుతుంది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**వృషభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృథా ఖర్చులను నివారిస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచనలున్నాయి. స్త్రీలకు శుభ యోగం.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** క్రీడాకారులకు, కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ప్రయాణ సూచన.

**తుల:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**వృశ్చికం:** ఊహించని వార్తలు వింటారు. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** శుభ వార్తలు వింటారు. ఆరోగ్యం కుదుట పడుతుంది. వాహన యోగం.

**కుంభం:** విలువైన వస్తువులు కొనుగోలు. సాహస నిర్ణయాలు అమలు చేస్తారు.

**మీనం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగులకు స్థానచలనం/పదోన్నతి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



బుధవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో రూ.700 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి ప్రాజెక్ట్ ప్లాన్ పరిశీలిస్తున్న కేంద్ర రైల్వే మంత్రి దర్శన జర్దోష్ తదితరులు

# రూ.700 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి: కేంద్రమంత్రి జర్దోష్

### ప్లాట్‌ఫారాలను తనిఖీ చేసిన రైల్వే మంత్రి

**హైదరాబాద్ (అడ్డగుట్ట), డిసెంబరు 28 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో పునరాభివృద్ధికి ఎంపిక చేసినట్లు కేంద్ర రైల్వే శాఖ సహాయ, జౌళిశాఖ మంత్రి దర్శన జర్దోష్ తెలిపారు. బుధవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రైల్వే మంత్రి జర్దోష్‌తో పాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, సికింద్రాబాద్ డిఆర్ఎం. ఏ.కె.గుప్తా రైల్వే ఉన్నతాధికారులతో కలిసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నెం 10 నుంచి 1వ ప్లాట్ ఫారం వరకు తనిఖీ చేపట్టారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 10వ ప్లాట్ ఫారం సమీపంలో ఉన్న గార్డెన్‌లో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి రూ.700 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయే 40 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అప్పటి జనాభాకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. అదే విధంగా ఫ్లాట్‌ఫారాలపై నెలకొల్పిన ప్యాసింజర్ వెటింగ్ హాళ్లను సందర్శించి మౌలికవసతులు ఎలాఉన్నాయని ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 10వఫ్లాట్‌ఫారంపై ఉన్న చేనేత ఉత్పత్తుల స్టాల్‌ను ఆమె సందర్శించారు. వివిధ ఫ్లాట్‌ఫారాలకు వెళ్లేందుకు ఎక్స్‌లేటర్లు, లిఫ్ట్‌లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, స్టేషన్ బాహ్యాఆవరణ ప్రాంగణం, పార్కింగ్ ఏరియాను పరిశీలించారు. రూ.700కోట్ల వ్యయంతో చేపడుతున్న రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు, ప్రయాణికులకు అ సౌకర్యం కలుగకుండా ప్రాజెక్ట్ పనులు చేపడుతున్నందుకు రైల్వే అధికారులను అభి.నందించారు. వందే భారత్ సేవలను దేశమంతటా విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అనంతరం రైల్ నిలయం సమావేశ మందిరంలో మంత్రి దర్శన జర్దోష్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్, అడిషనల్ జిఎం అమిత్‌గోయల్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులను తక్షణమే విడుదల చేయండి

### జీతాలు ఇవ్వలేక పరిస్థితి అధ్వాన్నం
### సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగచాటున దారి మళ్లించడమే కాకుండా రాష్ట్ర ర్పబుత్వం స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి పంచాయతీలను ఆదుకోవాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. రాష్ట్రంలో 12,751 గ్రామపంచాతీలలో సర్పంచ్‌ల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. సర్పంచుల నిధులు, విధులు విషయంలో చేస్తున్న నిర్లక్ష్యం, నిధులను పక్కదారి పట్టించడం, హక్కులను కాలరాస్తుండడంతో సర్పంచుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇచ్చిన 15వ ఆర్థిక సంఘం ద్వారా ఇచ్చిన 35 వేల కోట్ల రూపాయల నిధులను దొంగచాటుగా వేరే అకౌంటర్లను బదిలీ చేసిందన్నారు. గ్రామపంచా యతీలకు ప్రతినెల స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి మౌలిక సదుపాయల కల్పనకు, జీత భత్యాలకు, అత్యవసరాల గురించి విడు దల చేయాల్సిన రూ.250 కోట్ల రూపాయలు ఐదు నెలలుగా విడుదల చేయకపోవడంతో గ్రామపంచాయతీల పరిస్థితి అద్వాన్నంగా మారిందన్నారు. గ్రామాలలో సర్పంచ్‌లు చేపట్టిన అభివృద్ధి పనులలో చాలా వరకు బిల్స్ పెండింగులో ఉన్నాయి. గ్రామాలలో సర్పంచ్‌లు ఇచ్చిన హామీలను నెరవర్చేందుకు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేసినా కూడా బిల్స్ రాకపోవడంతో వారుఅప్పుల పాలై, వడ్డీల భారం పెరిగి తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిధులను విడుదల చేయడం లేదన్నారు.

అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంగం నిదులను కూడా తరలించడంతో సర్పంచ్‌లు తీవ్ర మనోవేదనకు గురౌతున్నారన్నారు. దీంతోన గ్రామాలలో అభివృద్ధి పనులు అన్ని కుంటుపడి పోయాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లకు ఈఎం ఐలు కట్టలేని పరిస్థితి ఉందన్నారు. పంచా యతీ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేకపోతు న్నారన్నారు. వెంటనే స్పందించి కేంద్రం ఇచ్చిన నిధులను వెంటనే గ్రామపంచాయ తీలకు అందించాలన్నారు. అదేవిధంగా స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా ఇచ్చే నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. గ్రామా లలో సర్పంచుల చేసిన అభివృద్ధి పనులకు సం బందించిన బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌ల హక్కుల సాధన కోసం, గ్రామపంచాయతీలకు నిధుల విడుదల కోసం జనవరి 2న ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.


**నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్-హైదరాబాద్**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ రీ-టెండర్ నోటీసు
Rc.No.Plng II/28/2022/DSA/Rad
తేదీ:23.12.2022
వాస్క్యులర్ మరియు ఇంటర్వెన్షనల్ రేడియోలజీ కొరకు టర్న్‌కీ ప్రాతిపదికన DSA పద్ధతి యొక్క ప్రొక్యూర్‌మెంట్ కొరకు బిడ్స్ కోరబడుతున్నవి.
తదుపరి వివరాలకు వెబ్‌సైట్ https://www.eprocurement.telangana.gov.in వద్ద చూడండి.
సం/-.మెడికల్ సూపరింటెండెంట్.
DIPR.No.2873-DP/CL/Advt/1/2022-23
తేదీ: 28.12.2022

**తెలంగాణ ప్రభుత్వం**
**అటవీ శాఖ**
**ఇ-టెండరు ప్రకటన**
నిట్ నెం.3429/2022/26, తేది: 27.12.2022
పనుల సంఖ్య: 2 (1) పనిపేరు: సిద్దిపేట రేంజ్‌లో మార్పడగ వద్ద ఫారెస్ట్ రేంజ్ క్వార్టరు నిర్మాణము, ECV విలువ : రూ. 3209855.36, (2) పనిపేరు: సిద్దిపేట జిల్లా దుబ్బాక రేంజ్, దుబ్బాక వద్ద ఫారెస్ట్ రేంజ్ ఆఫీసరు భవన నిర్మాణము, ECV విలువ : రూ.39,54,954/-. టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడ్: 29.12.2022న ఉ.10.30గం.ల నుండి, బిడ్ డాక్యుమెంట్ సమర్పణ: 12.01.2023న సా.5.00గం.లు, ప్రీ బిడ్ సమావేశం : 05.01.2023న ఉ.11.00గం.లు, సాంకేతిక బిడ్ తెరచు తేదీ: 13.01.2023న ఉ.11.00గం.లు, ఆర్థిక బిడ్ తెరచు తేది: 13.01.2023న మ.3.00గం.లు. వివరములను చూసేందుకు www.tender.telangana.gov.in చూడగలరు. సంప్రదించండి. నెం. 9182977502 సాంకేతిక అధికారి.
DIPR.No.2864-DP/CL/Advt/1/2022-23 తేదీ: 28.12.2022 సం/-. జిల్లా అటవీ అధికారి, సిద్దిపేట.

**తెలంగాణ ప్రభుత్వం**
**రోడ్లు మరియు భవనముల శాఖ**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**
నిట్ సం.65/2022-23/ABD/DB/NIT/1053, తేది: 28.12.2022, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), అసెంబ్లీ భవనముల విభాగము వారు (07) పనులకుగాను టెండరును ఆహ్వానించుచున్నారు. మొత్తం ECV: రూ.(07) పనులకు: రూ.4,20,440/-, డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 29.12.2022న మ.2.00 గం.లు, డౌన్‌లోడ్ ముగింపు తేది: 05.01.2023న మ.2.00 గం.లు, బిడ్ తెరుచు తేది: 05.01.2023న మ.2.30 గం.ల తరువాయి. ఫోన్ నెం.040-29700814/సెల్ నం.9440818113. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://www.tender.telangana.gov.in/ పై చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), అసెంబ్లీ భవనముల డివిజన్, హైదరాబాద్
DIPR.No.2881-DP/CL/Advt/1/2022-23, తేది: 28.12.2022


# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన స్పోర్ట్స్ బైక్ దొంగలు



**హైదరాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ఖరీదైన స్పోర్ట్స్ బైక్‌లను దొంగిలిస్తూ జల్సా జీవితం గడుపుతున్న ఇద్దరు దొంగలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశా రు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఆరు లక్షల రూపాయల విలువచేసే నాలుగు స్పోర్ట్స్ బైక్‌లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు బుధవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని నల్లకుంటకు చెందిన ఫర్దీన్ ఖాన్ (18), నారాయణగూడకు చెందిన మహమ్మద్ షరీఫ్ (23), కింగ్ కోఠికి చెందిన ఏకేందర్ సింగ్ (20)లు కలిసి ఒక ముఠాగా ఏర్పడి ఖరీదైన స్పోర్ట్స్ బైక్‌లను దొంగిలిస్తూ జల్సాగా జీవిస్తున్నారు. ఇందులో ఫర్దీన్ ఖానఖ కొంగ్ కోఠిలో బైక్ మెకానిక్‌గా పనిచేస్తుండగా అదే ప్రాంతంలో వుంటున్న ఏకేందర్ సింగ్ ద్విచక్ర వాహనాల స్పేర్ పార్ట్స్‌ను అమ్ముతుంటాడు. ఇద్దరు కొన్నేళ్లుగా స్నేహితులుగా వుం టూ గంజాయి సేవించడం, మద్యం తాగడం, మత్తులో జోగేందుకు నైట్రావిట్ ట్యాబ్లెట్లను వాడడం వంటి చెడు సావాసాలకులోనై దారితప్పారు. ఈ క్రమంలో వారు స్పోర్ట్స్ బైక్‌లను దొంగిలించి వాటిని తక్కువ ధరకు అమ్మి ఇలా వచ్చిన సొమ్ముతో జల్సా చేయసాగారు. ఈ క్రమంలో జగదీష్ మార్కెట్‌లో సెల్‌ఫోన్ మెకానిక్‌గా వుం డే షరీఫ్ వీరికి పరిచయం కావడంతో ముగ్గురు కలిసి నేరాలు చేయసాగారు. మొదట్లో వీరు శంషాబాద్, చౌటుప్పల్‌లో బుల్లెట్ వాహనాలను దొంగిలించగా ఆ తరువాత ఇతర వాహనాలను కూడా దొంగతనం చేయడం మొదలు పెట్టారు. ఏడాది కాలంగా వీరు చోరీల బాటపట్టారు. శంషాబాద్ పోలీసులు వీరిని ఇటీవల అరెస్టు చేయగా బెయిలుపై విడుదలై మళ్లీ నేరాలు చేయసాగారు. కొన్నిసార్లు స్పోర్ట్స్ బైక్‌లకు హ్యాండిల్ లాక్ చేయబడి వుంటే వాటిని ఏకేందర్ సింగ్ కాలితో గట్టిగా తన్ని విడగొటే వాడు. అనంతరం షరీఫ్ బైక్‌లకు వున్న వైర్లను అనుసంధానం చేసి అవి స్టార్ట్ అయ్యేలా చేసేవాడు. శంషాబాద్‌లో అరెస్టయి బెయిలుపై విడుదల అయిన తరువాత ఈ త్ర యం ఆర్‌సి పురం, జవహర్‌నగర్, ఎస్ఆర్ నగర్, ఇబ్రహీం పట్నంలలో నాలుగు స్పోర్ట్స్ బైక్‌లను దొంగిలించారు. ఈ ముఠా గురించి సమాచారం అందుకున్న తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ నేతృత్వంలోని బృందం మంగళవారం దాడిచేసింది. ఈ సందర్భంగా ఏకేందర్ సింగ్ పారిపోగా మిగతా ఇద్దరు దొరి కిపోయారు. వీరి వద్ద నుంచి ఆరు లక్షల రూపాయల ఖరీదు చేసే నాలుగు స్పోర్ట్స్ బైక్‌లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఎస్ఆర్ నగర్ పోలీసులకు అప్పగించారు.


ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాలక్కాడ్
भारतीय प्रौद्योगिकी संस्थान पालक्काड
భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ క్రింద
शिक्षा मंत्रालय के अधीन, भारत सरकार
IIT PALAKKAD
ప్రకటన సం.IITPKD/R/NF/03/2022, తేదీ:21 డిసెంబర్, 2022
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాలక్కాడ్, అర్హులైన భారతీయ జాతీయుల నుండి దిగువ నాన్-టీచింగ్ స్థానాల భర్తీ కొరకు, దరఖాస్తులు కోరుతుంది:
(i) మెడికల్ ఆఫీసర్-1 (ఒకటి) (ii) స్టాఫ్ నర్స్-1 (ఒకటి) (iii) జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్-2(రెండు) (iv) జూనియర్ అసిస్టెంట్-6 (ఆరు) మరియు (v) జూనియర్ టెక్నీషియన్-4 (నాలుగు)
దరఖాస్తులకు ఆన్‌లైన్ పోర్టల్ https://joinus.iitpkd.ac.in/ 21 డిసెంబరు 2022న 1900 గం. నుండి చురుకుగా అందుబాటులో ఉండును. ఉద్యోగాలు, అర్హతా ప్రమాణాలు, మరియు అభ్యర్థులకు సూచనలు తదితర వివరాలకు మా వెబ్‌సైట్ https://iitpkd.ac.in పై ప్రచురించబడిన సవివర ప్రకటనను దయచేసి చూడండి.
ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: 10 జనవరి, 2023
రిజిస్ట్రార్
CBC 21369/12/0005/2223


# ప్రముఖ కవి భాష్యం విజయసారథి కన్నుమూత

### సంతాపం ప్రకటించిన సిఎం కెసిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్28:** కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రఖ్యాత కవి పద్మశ్రీ అవార్డు గ్రహీత భాష్యం విజయ సారథి బుధ వారం తెల్లవారు జామున మృతి చెందారు. శ్వాస సంబంధిత వ్యాధితో బాధప డుతున్న ఆయన నెల రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురై స్వగృహంలో మృతి చెందారు. ఇరుకుల్ల సమీపంలోని పద్మనాయక శ్మశాన వాటికలో అంతిమ సంస్కారాలు జరిగాయి. సంస్కృతంలో అనేక కావ్యాలు రచించిన విజయ సారథి అనేక అవార్డులు సొంతం చేసుకున్నారు. 2021లో అప్పటి రాష్ట్రపతి కోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. సంస్కృతంలో దక్షిణ భారత దేశం నుంచి ఈ అత్యున్నత అవార్డును అందుకున్న ఏకైక కవి విజయసారథి... ముఖ్యమంత్రి కెసిఆర్‌పై రచించిన చంద్రశేఖర ప్రశస్తిఃఎంతో ప్రాచుర్యాన్ని పొందింది. 1936 మార్చి 10న కరీంనగర్ మండలం చేగుర్తి గ్రామంలో గోపమాంబ, నరసింహాచార్య దంపతులకు జన్మించిన విజయసారథి సంస్కృత భాషలో కూలంకషమైన పాండిత్యంతో పాటు కవిత్వంలోనూ తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారు. ఇదిలా ఉండగా, సుప్రసిద్ధ సంస్కృత భాషా పండితుడు పద్మశ్రీ శ్రీభాష్యం విజయసారథి మృతి పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపం ప్రకటించారు. వారి మరణం దేశ సంస్కృత భాషా పాండిత్యానికి తీరని లోటని అన్నారు, ఈ సందర్భంగా శ్రీభాష్యం సాహితీ సేవను సిఎంకెసిఆర్ స్మరించుకున్నారు. కవిత్వ సృజనతో పాటు రాగయుక్తంగా కవిత్వాలాపన చేయడంలో శ్రీభాష్యం గొప్ప ప్రతిభను ప్రదర్శించేవారని, వర్తమాన కవులకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని సిఎం పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మహిళల భద్రతలో ముందడుగు

### మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) 2022 వార్షిక నివేదిక విడుదల

**హైదరాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) 2022కు సంబంధించిన వార్షిక నివేదికను డిజిపి కార్యాలయం విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మొదట్లో షీ బృందాల ఆవిర్భావం జరగగా ఆ తరువాత డబ్ల్యుఎస్‌డబ్ల్యుకు అంకుర్పాణ అయ్యింది. ఈ వి భాగానికి అదనపు డిజి హోదాలో వున్న స్వాతి లక్రా అధిపతిగా వుండగా ఆమెకు డిప్యూటీగా డిఐజి ర్యాంకులో వున్న అధికారిణి సుమతి సహా మరికొందరు అధికారులు వున్నారు. ఇది వరకటితో పోలిస్తే ఈ విభాగం మహిళల భద్రతతో పాటు వారికి ఎదురవుతున్న వేధింపులు, లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులను తీవ్రంగా పరిగణిస్తూ ఈ త రహా నేరాలకు పాల్పడుతున్న వారి భరతం పడుతూ పెద్ద సంఖ్యలో నిందితులను అరెస్టు చేస్తూ జైళ్లకు తరలించడం, శిక్షలు వేయించడంలో సఫలమవుతోంది. డబ్ల్యు ఎస్‌డబ్ల్యులో ముఖ్యంగా షీ మాడ్యూల్, భరోసా/ లైంగిక నేరాల మాడ్యూల్, డి.వి మాడ్యూల్ సైబర్ మాడ్యూల్, ఐటి అనాలసిస్ మాడ్యూల్, యాంటి హ్యూమన్ ట్రా ఫికింగ్ మాడ్యూల్ అండ్ ఫైడ్ విభాగా లు కీలకంగా పనిచేస్తున్నాయి. 2022లో డబ్ల్యుఎస్‌డబ్ల్యు సాధించిన విజయాలలో బహిరంగ ప్రదేశాలలో ఈవ్ టీజింగ్ చేసిన వారిని అరెస్టు చేయడం, పని ప్రదేశాలలో మహిళలకు ఎదురవుతున్న వేధింపులను నిరోధించడం, సోషల్ మీడియా వేధింపులను నివారించడం వంటి అంశాలలో మె రుగైన ఫలితాలను అందుకుంది. ఈ ఏడాది షీ బృందాలకు 6157 ఫిర్యాదులు అందగా ఇందులో 521 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. 1206 పెట్టి కేసులు నమోద య్యాయి. 1842 మంది నిందితులకు కౌన్సిలింగ్ ఇవ్వగా వీరిలో 1751 మంది మేజర్లు, 90 మంది మైనర్లు. మైనర్లకు ఆన్‌లైన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇక సైబర్ కాంగ్రెస్ ప్రాజెక్టులో విద్యాశాఖ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పాఠశాలలలో సైబర్ నేరాలతో పాటు బాలికల భద్రతకుకు సంబంధించి అనేక కార్యక్రమాలు నిర్వహి ంచారు. లైంగిక మాడ్యూల్ భరోసా కేంద్రాలలో ఈ ఏడాది 23 మందిని దోషులుగా తేల్చగా వారికి శిక్షలు పడ్డాయి. హైదరాబాద్, వికారాబాద్ , వరంగల్, సంగారెడ్డి, నల్లగొండ, సూర్యాపేట, సిద్దిపేట సహా మరో ఐదు చోట్ల భరోసా కేంద్రాలను ఏ ర్పాటు చేశారు. దీంతో పాటు మరో 12 చోట్ల ఈ కేంద్రాల నిర్మాణం జరుగుతున్నా యి. మైనర్ బాలికల పై జరుగుతున్న అఘాయిత్యాలపై పోస్కో చట్టం ప్రయోగించి పలువురు నిందితు లపై కేసులు నమోదు చేశారు. గృహ హింస కేసుల్ల ఈ ఏడాది 276 పిటిషన్లు కాగా వాటిని విచారించి కేసులు నమోదు చేశారు. రాష్ట్రంలోని 250 పోలీసు స్టేషన్లలో 250 హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశారు. ఇందులో 2208 మం ది శిక్షణ పొందన అధికారులు సేవలందిస్తున్నారు. గృహ హింస బాధితుల కోసం ప్రత్యేకంగా ధైర్య అనే యాప్‌ను రూపొందించారు. దీనిని డయల్ 100తో పాటు మ హిళా పోలీసు స్టేషన్ల డబ్ల్యుఎస్‌డబ్ల్యుకు అనుసంధానం చేశారు. డబ్ల్యుఎస్‌డబ్ల్యులో సైబర్ నేరాల నివారణకు అధునాతన ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. ప్రో యాక్టివ్ ఇంటెలిజెన్స్‌లో భాగంగా ఈ ఏడాది షీ బృందాలు 3011 కేసులకు సంబం ధించి 3145 మందిని, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ కేసుల్లో 291 మంది నేర గాళ్లను, సైబర్ కేసుల్లో 408 మందిని విశ్లేషించారు. ఇందులో 53 మంది నేరగాళ్లను గుర్తించి వారి సోషల్ మీడియా ప్రొఫైల్‌లను రూపొందించి వారి విషయంలో ముందు జాగ్రత్త చర్యగా నిఘా వుంచారు. కాగా ఈ ఏడాద డబ్ల్యుఎస్‌డబ్ల్యుకు పలు అవార్డులు వరించాయి. ఇదే సమయంలో డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఈ ఏడాది అనేక అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహించింది. ఇందులో ప్రభుత్వ, ప్రభుత్వేతర విభాగాల సిబ్బంది తో పాటు ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో పాటు మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ కు ప్రజల్లో అవగాహన కలిగించే కార్యక్రమాలు కూడా ఈ విభాగం చేబట్టింది. ఈ ఏడాది రాష్ట్రంలో మానవ అక్రమ రవాణా కేసులు 342 నమోదు అయ్యాయి. ఈ సందర్భంగా 645 మంది బాధితులను రక్షించగా 491 మంది నేరగాళ్లను అరెస్టు చేశారు. బాలల రక్షణకు సంబంధించిన ప్రాజెక్టులను విజయవం తంగా అమలు చేయడంతో పాటు అనేక బాల్య వివాహాలను అడ్డుకుంది.

# ప్రజ్ఞారెడ్డికి అండగా నిలిచిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### చర్యలు తీసుకోవాలని సిఎస్ సోమేశ్‌కు కీలక ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్28:** పుల్లారెడ్డి స్వీట్స్ అధినేత కోడలు వేధింపుల వ్యవహారం చివ రకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు చేరుకుంది. కాగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ద్రౌపది ముర్ముకు పుల్లారెడ్డి కోడలు ప్రజ్ఞారెడ్డి వేధింపుల విషయమై వినతి పత్రం అందజేశారు. తనకు ప్రాణహాని ఉందంటూ లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజ్ఞరెడ్డి వినతిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. ప్రజ్ఞారెడ్డిపై వేధింపుల విషయంలో చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సోమేశ్‌కు మార్‌కు, తన ప్రైవేట్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారు. దీంతో, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రజ్ఞారెడ్డి, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక, అంతకు ముందు పుల్లారెడ్డి కుమారుడు రాఘవరెడ్డి వేధిస్తున్నాడని గతంలో ఫిర్యాదు చేశారు. రాఘవరెడ్డి తనను చంపేందుకు ప్రయత్నించారని, వరకట్నం కోసం హింసించారని ప్రజ్ఞారెడ్డి వాపోయారు. తమను ఇంటినుంచి బయటకి రాకుండా చేసేందుకు రాత్రికిరాత్రి తన గది బయట గోడకట్టారని లేఖలో పేర్కొన్నారు. ఇవి తాను చేస్తున్న ఆరోపణలు కాదని, ఈ విషయం న్యాయస్థానం వరకు వెళ్లడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయమూర్తి గదిబయట గోడ కూల్చి వేయమని ఆదేశించారని ప్రజ్ఞ పేర్కొన్నారు. తమ హక్కులను కాలరాస్తూ, నన్ను బెదిరిస్తున్న అత్తింటి వారిపై ఇప్పటికే హైదరాబాద్‌లో కేసులు నమోదై ఉన్నా యని, సాటి మహిళగా తన పరిస్థితిని అర్థం చేసుకోవాలని రాష్ట్రపతిని ప్రాధేయపడ్డారు.

# నాగార్జున విశ్వవిద్యాలయంలో బిఆర్ఎస్ విద్యార్థి నేతల సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్28:** భారత్ రాష్ట్ర సమితి పార్టీని ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించే అంశంపై చర్చించేందుకు బుధవారం అచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏపీ యూత్ స్టూడెంట్స్ జేఏసి సమావేశమైంది.

దేశ చరిత్రలో అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదాన్ని ఎత్తుకొన్న మొట్టమొదటి నాయకుడు కెసిఆర్ అని, ఢిల్లీ నడిబొడ్డున బిఆర్ఎస్ జెండా ఎగరేయడం ద్వారా తెలుగు ప్రజానీకం గుండెలు ఉప్పొంగేలా కేసిఆర్ చేశారని విద్యార్థి జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీశ్ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ నుండి వనపర్తి జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి అవుట్?

### పార్టీ, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడంటూ అధిష్టానం సీరియస్
### ఒకసారి అవకాశం ఇచ్చి చూద్దామన్న మంత్రి నిరంజన్ రెడ్డి
### వద్దేవద్దంటూ ముక్తకంఠంతో వ్యతిరేకించిన జడ్పీటీసీలు, ఎంపీపీలు
### వచ్చే జూన్ తరువాత అవిశ్వాసం ఉండే అవకాశం

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 28 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ నుండి దాదాపు వనపర్తి జిల్లా పరిషత్ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డిని బహిష్కరించినట్లే తెలుస్తుంది. పార్టీ, ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాడంటూ గత 3 సంవత్సరాలుగా వివాదం కొనసాగు తుంది. పార్టీ ఇచ్చిన పదవిలో ఉంటూ పార్టీ ప్రతిష్టతకు భంగం కలిగిస్తున్నారని జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల్లో చర్చ కొనసాగుతుంది. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లాలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు దాదాపు 100మందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంలో కార్యక్రమంపై చర్చ అనంతరం జడ్పీ చైర్మెన్ వ్యవహారశైలిపై చర్చ కొనసాగింది. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరిక సందర్భంగా లోక్‌నాథ్ రెడ్డి మున్సిపల్ చైర్మెన్ లేదా, మార్కెట్ చైర్మెన్ ఆశించి పార్టీలో చేరారు. అయినప్పటికీ వనపర్తి మండల నాయకత్వం వద్దు అన్నప్పటికీ జడ్పీ చైర్మెన్ గా అవకాశం కల్పించానని మంత్రి నాయకులకు చెప్పినట్లు తెలిసింది. జడ్పీ చైర్మెన్



లోక్‌నాథ్ రెడ్డికి ఒక అవకాశం ఇచ్చి చూద్దామా..? జిల్లా పార్టీ అధ్యక్షులు, రైతు బంధు జిల్లా అధ్యక్షులతో పాటు మరో ముగ్గురు అతనితో ఒకసారి చర్చలు జరపాలని నాయకులకు మంత్రి సూచించగా అక్కడే సమావేశంలో ఉన్న ఎంపీపీ, జడ్పీటీసీ లు చర్చలు వద్దేవద్దు అంటూ పెద్దఎత్తున వ్యతిరేకించారు. దీంతో మీ నిర్ణయమే నా నిర్ణయం అంటూ మంత్రి నాయకుల నిర్ణయానికి వదిలేశారు. గతంలో 7,8 పర్యయాలు మంత్రితో జడ్పీ చైర్మెన్ విభేదించి లోపటింట్లో కాంప్రమైజ్ అయినప్పటికీ మళ్లీ కొన్ని రోజులకు అలాగే పాత పద్ధతిలోనే వ్యవహరించడంపై పలుమార్లు ఎంపీపీ, జడ్పీటీసీలు, జిల్లా నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లా ఒక దశలో చెప్పాలంటే జడ్పీ చైర్మెన్ స్వపక్షంలోనే విపక్షంలా పంటికింది రాయి లా తయారయ్యాడు. ఈ సంఘటనలు అన్నింటినీ నెమరువేసుకుంటూ మంగళవారం రాత్రి చర్చ కొనసాగడంపై నాయకులంతా జడ్పీ చైర్మెన్‌ను పార్టీ నుండి దూరం చేయాలని కోరగా పార్టీ కార్యక్రమాలకు అతన్ని పిలవకుండా ఫ్లెక్సీల్లో ఫోటో కూడా పెట్టవద్దు అంటూ జిల్లా అధిష్ఠానం అంగీకారానికి వచ్చినట్లు తెలిసింది. ఈ చర్చ, జడ్పీ చైర్మెన్ వ్యవహారశైలిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు గట్టుయాదవ్ కు సూచించనట్లు సమావేశానికి హాజరైన కొందరు నాయకులు తెలిపారు. కొత్త చట్టం ప్రకారం 4 సంవత్సరాల తరువాత జడ్పీ చైర్మెన్ పదవికి అధిష్ఠానం తీర్మానం పెట్టే నిబంధన ఉండడంతో వచ్చే 2023 జూన్‌లో 4 సంవత్సరాలు పూర్తి అయ్యే అవకాశం ఉన్నందున జూన్ తరు వాత వనపర్తి జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డిపై అధిష్టానం వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

ఆదిలాబాద్ (16-01-23): PV97GOL3428279, 3322520, 3462217, 3341362, 3429861, 3339227, 3439762, 3430700, 3341835, 3421339, 3366975, 3415320, 3420420; ఆర్మూర్ జిఎల్ (16-01-23): PB56GOL3372644, 3366967, 3491939; బాన్స్వాడ (16-01-23): P55MGOL3406414, 3464257; భోధన్ (16-01-23): P90HGOL3352531, 3366736, 3373738, 3339168, 3490807, 3319755, 3396812, 3432295, 3447218, 3439174, 3405990, 3453266, 3407091, 3367788, 3414069, 3334333; బోంగిర్ (16-01-23): P93HGOL3455372, 3397859; భూపాలపల్లి (16-01-23): PZ34GOL3321610, 3354267, 3367661; చౌటుప్పల్ (17-01-23): P56MGOL3390225, 3469326, 3461408, 3393546, 3321285, 3340558; గద్వాల్ (17-01-23): P4J7GOL3448012, 3421265; గజ్వేల్ (17-01-23): P99CGOL3319612, 3330164, 3385869; హాలియా (17-01-23): P96UGOL3358641; హుస్నాబాద్ (17-01-23): P59MGOL3453819; ఇబ్రాహింపట్నం (17-01-23): P19WGOL3438452, 3432145; జగిత్యాల (17-01-23): PU61GOL3404357, 3406416; జమ్మికుంట (17-01-23): P6V1GOL3352958, 3327083, 3365353; జనగాం (17-01-23): PZ29GOL3383317; కాగజ్‌నగర్ (17-01-23): P71MGOL3453064, 3445059, 3405861, 3404428; కామరెడ్డి జిఎల్ (17-01-23): P86QGOL3384608, 3429207, 3354016, 3330803, 3469782, 3330503, 3407697, 3348675, 3397623, 3461305, 3470504, 3382940, 3319505, 3392194, 3331308, 3383512; కరీంనగర్ (17-01-23): P565GOL3430166, 3428691; ఖమ్మం (17-01-23): P546GOL3372571, 3400094, 3326075, 3437396, 3406706, 3347738, 3348422, 3339808, 3389426, 3361314, 3483713, 3445369, 3404949, 3345915, 3384666, 3454151; ఖమ్మం జిఎల్ (18-01-23): PB54GOL3342910, 3337960, 3432392; కొత్తగూడెం (18-01-23): P7B6GOL3489191; మహబూబాబాద్ టీఎల్ (18-01-23): P89HGOL3440372, 3330502; మహబూబ్‌నగర్ (18-01-23): P551GOL3345489, 3462992, 3330190, 3446357; మంచిర్యాల (18-01-23): P544GOL3470120, 3361166, 3339347; మణుగూరు (18-01-23): P21QGOL3372940, 3341686; మెదక్ టిఎల్(18-01-23): P92HGOL3361688, 3432175, 3432011, 3480627; మిర్యాలగూడ (18-01-23): P7B7GOL3358859, 3346753, 3481148; నాగర్‌కర్నూల్ (18-01-23): P21DGOL3489170, 3325500, 3365467, 3481979, 3397338, 3411703, 3389726, 3339620, 3439065; నల్గొండ (18-01-23): P558GOL3382912, 3455869, 3407832, 3319340, 3482274, 3335243; నర్సంపేట (18-01-23): P23DGOL3490740; నిర్మల్ (18-01-23): PU60GOL3381796, 3438191, 3406933, 3412729; నిజామాబాద్ (18-01-23): P561GOL3319764, 3324906, 3429955, 3390229, 3400677, 3358740, 3463586, 3385257, 3487986, 3491610, 3383047; నిజామాబాద్ జిఎల్ (19-01-23): PB94GOL3341152, 3437564, 3448063, 3431753; పెద్దపల్లె (19-01-23): PZ33GOL3453613, 3322772; రామగుండం (19-01-23): P6W4GOL3352212, 3352661, 3462081, 3421340, 3461613, 3470899, 3454463, 3420790; సదాశివపేట (19-01-23): P91HGOL3489034, 3326497, 3366106, 3339242, 3447175, 3437183, 3413146, 3352594, 3404817, 3389620, 3437541, 3348942, 3470592, 3470717, 3432083; సహద్‌నగర్ (19-01-23): P22DGOL3367039, 3422733, 3419345, 3334251, 3453216; సంగారెడ్డి (19-01-23): P4D3GOL3412614, 3445177, 3455293, 3319888, 3367016, 3344852, 3413030, 3436944, 3436872, 3411868, 3389938; సత్తుపల్లి (19-01-23): P94HGOL3345024, 3351871, 3456379, 3463585, 3421605, 3321153; శంషాబాద్ (19-01-23): PY30GOL3353906, 3449442, 3446246, 3334823, 3333771, 3453646, 3341912, 3463292; సిద్దిపేట్ (19-01-23): PU57GOL3331155, 3418730; వనపర్తి (19-01-23): PU55GOL3438129, 3412720, 3413899, 3319786; వరంగల్ (19-01-23): P592GOL3483924, 3319446, 3482283, 3404821, 3490004, 3374157; వరంగల్ జిఎల్ (19-01-23): P04IGOL3439105, 3491080, 3439167; వరంగల్ జిఎల్ రెండు (19-01-23): PB55GOL3338904, 3333727

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మనిషి ఎదగడానికి ఇరవైయేళ్లుగాని ఇంకాఎక్కువగాని పడుతుంది. అతనిని నాశనం చేయడానికి 20 సెంకడ్ల యుద్ధం చాలు.

-కింగ్ బడోయిన్

# వణుకుతున్న అగ్రరాజ్యం!

తమలపాకుతో నువ్వుల్లంటే తలుపు చెక్కతో నేసిల్లంటా అన్నట్లుగా ఉంది ప్రకృతి వ్యవహరిస్తున్న తీరు. పర్యావరణానికి మానవుడు ఎంతగా కీడు చేస్తున్నాడో అంతకు వందరెట్లకుపైగా మానవజాతిపై ప్రకృతి విరుచుకుపడుతున్నది. నానాటికీత్యం చేస్తూ వందల, వేలాది ప్రాణాలతోపాటు కోట్లాది రూపాయల ఆస్తులకు నష్టాన్ని కలిగిస్తున్నది. అభివృద్ధి పేరుతో మానవుడు వాతావరణానికి చేస్తున్న కీడు తిరిగి మానవజాతి జీవనానికే విఘాతం కలిగిస్తున్నది.పరిస్థితి ఇంత ప్రమాదకరంగా మారుతున్నా పర్యావరణం పేరుతో శాస్త్రజ్ఞులు ఎన్నివిజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకునేవారే కరువైపోయారు. పర్యావరణ పరిరక్షణకు ఏదో నామమాత్రపు సమావేశాలు, సభలు పెట్టి తీర్మానాలు చేసి చేతులు దులుపుకుంటున్న ఫలితంగా విపత్తుల మీద విపత్తులు మానవజాతిపై దాడిచేస్తున్నాయి. అగ్రరాజ్యంగా విర్రవీగే అమెరికా ప్రస్తుతం బాంబ్‌సైక్లోన్ చేస్తున్న బీభత్సంతో చిగురుటాకులా వణికిపోతున్నది. ప్రధానంగా ఉత్తర అమెరికాలో వేగంగా వీచే చలిగాలులు, భారీగా మంచు కురియడంతో రహదారులు, భవనాలు, కాలనీలకు కాలనీలే మంచులో కూరుకుపోయాయి. జనం ఎటూ కదలలేని పరిస్థితుల్లో నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాల్లో రహదారులపైకి వెళ్లినవారు మంచులో కూరుకుపోయి మరణిస్తున్నారు. మంగళవారం వరకు అరవైకిపైగా మంది మరణించినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. కెనడాలోనూ తుఫాన్ పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. రహదారులపై వాహనాలు కూడా కన్పించనంతగా మంచుపడుతున్నది. ఈ మంచుపొరల కింద మరెంత మంది సమాధి అయ్యారో తెలియని అయోమయపరిస్థితి. అమెరికాలోని అధిక ప్రాంతాల్లో మైనస్ డిగ్రీలు నమోదవుతున్నాయి. మైనస్ నలభై డిగ్రీల కన్నా తక్కువ ఉష్ణోగ్రత నమోదు కావడంతో ఐదు నిమిషాలు కూడా బయట ఉండలేని పరిస్థితి. కొన్ని మియామిలో, నష్వెల్ తదితర ప్రాంతాల్లో మైనస్ యాభైరెండు డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. మరోపక్క గంటకు డెబ్బైఒక్కమైళ్ల వేగంతో వీచే గాలులు వీయడంతో వాతావరణం బీభత్సంగా తయారైంది. న్యూయార్క్‌లోని స్ప్రైడర్‌లో యాభైఆరు అంగుళాలు, వాటర్‌టౌన్‌లో ముప్ఫైనాలుగు అంగుళాలు మంచుకురిసినట్లు నమోదు అయింది. పశ్చిమ న్యూయార్క్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఎనిమిది అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అమెరికాలోని పది రాష్ట్రాలకు తుఫాన్ హెచ్చరికలు జారీ చేశారు. దాదాపు ఇరవై కోట్ల మందిపై సైక్లోన్ ప్రభావం ఉండగ అధికార వర్గాలే చెబుతున్నాయి. అధికశాతం విమాన సర్వీసులు రద్దు చేశారు. ఏయిర్ పోర్టులు మూసి వేశారు. కొన్ని ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. విద్యుత్ సబ్‌స్టేషన్లు దెబ్బతినడంతో అడుగులు మంచుతో కూరుకుపోవడంతో కరెంట్ సరఫరా నిలిపివేశారు. విద్యుత్ సరఫరా లేక లక్షలాది మంది చీకట్లో మగ్గుతున్నారు. బాంబ్‌సైక్లోన్ అమెరికాపై విరుచుకుపడడం ఇది మొదటిసారి కాదు. ఇదివరకు కూడా కకావికలం చేసింది. ఎప్పటి నుంచో ఈ మంచు తుఫాన్‌లు దాడికి అమెరికా గురవుతున్నా 1980లో అంచనాలకు మించి విపరీతంగా మంచు కురవడం, గాలులు వీయడంతో బాంబ్‌సైక్లోన్ పేరు పెట్టారు. 1988, 1993, 1996, 2016 ఇలా ఎన్నోసార్లు ఈ బాంబ్‌సైక్లోన్ విరుచుకు పడుతూనే ఉంది. ఇవేకాదు ఎన్నో తుఫాన్లు హరికేన్లు సృష్టించిన బీభత్సం అంతా ఇంతాకాదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరిన్ని బాంబ్‌సైక్లోన్లు విరుచుకుపడే అవకాశం ఉందని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. వాతావరణంలో వస్తున్నమార్పుల కారణంగా మొత్తం ప్రపంచం రాబోయే రోజుల్లో విపత్కర పరిస్థితులు ఎదుర్కోబోతుందని వారు అంచనా వేస్తున్నారు. ఈ యేడాది కూడా గత వేసవిలో భారత్‌లో కూడా తీవ్రమైన ఎండలతో అతలాకుతలమైన విషయం గుర్తు చేస్తున్నారు. రాబోయే వేసవి మరింత తీవ్రంగా ఉండవచ్చునని హెచ్చరిస్తున్నారు. వీటన్నింటికీ కారణం మానవుడు పర్యావరణం పట్ల వ్యవహరిస్తున్న తీరేననే విషయం కాదనలేని వాస్తవం. పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రపంచ నేతలు అంతర్జాతీయ సదస్సుల్లో చర్చోపచర్చలు చేయడం, ప్రకటనలతో కాలం గడుపుతున్నారే తప్ప ఆచరణకు వచ్చేసరికి ఎవరి దారి వారిదే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీనివల్ల అటు వాతావరణంలోనూ, భూమి అంతర్భాగంలోనూ ఎన్నోమార్పులు వేగంగా చోటు చేసుకుంటున్నాయి. ప్రధానంగా భూతాపం పెరగడం కారణంగా యేడాదియేడాదికి వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దానిఫలితంగా రుతువులు గతులు తప్పుతున్నాయి. ఎప్పుడు వర్షాలు వస్తాయో? ఎక్కడ భారీ వర్షాలు కురుస్తాయో? ఎక్కడ కుంభవృష్టి చెప్పలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. సాధారణ వర్షపాతం ఇరవై నుండి ముప్పై మిల్లీమీటర్లు ఉంటే ఇప్పుడు గడిచిన కొన్ని ప్రాంతాల్లో గంటలగడు నుండి పదిహేను నుండి ముప్పై సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయ్యేలా వాతావరణం విజృంభిస్తోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా పట్టణాలు, ఎన్నో నగరాలు వరదముంపునకు గురవుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు మాటలతో కాకుండా త్రికరణ శుద్ధిగా పటిష్టమైన కార్యాచరణతో అడుగులు వేయాల్సిన తరుణమిది. ఈ బాధ్యతను పాలకులపైనే వదలకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రపంచదేశాలు అందరూ కలిసి కట్టుగా నడుం కట్టకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది.

ప్రపంచంలోని అన్ని మతాల వారూ తమ ఉమ్మడి లక్ష్యమైన శాంతికోసం ఏకమైతే, మనం కోల్పోయేది పక్షపాత వైఖరే తప్ప మరేదీకాదు.



ఎల్.ఎం.సింఘ్వి

కవులూ, రచయితలూ బతికినంత కాలం చచ్చినట్టు పడుండి, చనిపోయిన తర్వాత బతకడం ప్రారంభిస్తారు.



ముని మాణిక్యం

## ప్రజావాక్కు



### విద్యార్థులకు నాసిరకం బియ్యం సరఫరా

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నెలకుసరిపడా బియ్యాన్ని ప్రభుత్వం పౌర సరఫరాశాఖ ద్వారా సరఫరా చేస్తుంది. జయశంకర్ జిల్లాలో మాత్రండిసెంబర్‌నెలలో ప్రభుత్వపాఠశాలలకు వచ్చిన బియ్యం నాసిరకంగా ఉండి ఎరుపురంగులో ముక్కవాసన వస్తున్నాయి. కొన్ని బియ్యం బస్తాలలో తెల్లపురుగులు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. పేద, బడుగు, బలహీన విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్నిఅందించాలని లక్ష్యంతో మధ్యాహ్నభోజనాన్ని ప్రవేశపెట్టారు.పౌరసరఫరాశాఖ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం నాసిరకంగాఉండడంతో విద్యార్థులు అన్నాన్నితినకుండాకడుపు మార్చుకుంటున్నారు. ఇకనైనా పౌరసరఫరాలశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన, రుచికరమైన తెలుపు రంగులో ఉండే బియ్యాన్ని సరఫరా చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### కేంద్ర పథకాలకు గ్రహణం!

రాష్ట్రప్రభుత్వం తన వాటాగా సమకూర్చవలసిన నిధులు విడుదల చేయకపోవడంతో పలు కేంద్ర అభివృద్ధి పథకాలు రాష్ట్రంలో అమలు కాని దుస్థితి నెలకొంది. తాజాగా కేంద్రం 70 శాతం నిధులు సమకూర్చే సాగునీటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 30 శాతం నిధులు ఇవ్వకపోవడంతో కేంద్రం అప్రతిపాదిత సాగునీటి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వడం లేదన్న వార్త చాలా బాధ కలిగిస్తున్నది. రాష్ట్ర జనాభాలో 70 శాతం మంది ప్రత్యక్షంగానో పరోక్షంగానో వ్యవసాయరంగం మీద ఆధారపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వఆర్థిక పరిస్థితికి వ్యవసాయ రంగమే కీలకం. అలాంటి కీలక రంగంపై నిధులు వెచ్చించకుండాఉదాసీనంగా ఉండటంపాలకుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతున్నది. రానున్న కాలంలో ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్ర భవిష్యత్తు మరింత అంధకారమే.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకు విజయవాడ,విశాఖపట్నంలో లోకాయుక్తజోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిసంవత్సర కాలం గడచిపోయింది. అయినా ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి స్పందన లేదు. మూడు రాజధానులు,పాలనవికేంద్రీకరణతోనే అభివృద్ధిసాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనే విజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయాలి.

-జి.రామకృష్ణ,ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిశ్రమల్లో భద్రతా లోపాలు

పరిశ్రమలలో భద్రతా లోపాలు కార్మికుల పాలిట శాపంగా మారుతున్నాయి. భద్రతాప్రమాణాలను గాలికొదిలేసి పరిశ్రమల నునడుపుతున్న యాజమాన్యంపై ప్రభుత్వాలుఎలాంటి నిఘా, నియంత్రణ వ్యవస్థ నెలకొల్పకపోగా,వారిపై ఎలాంటి క్రమ శిక్షణాచర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం. యాజమాన్యాల నిర్లక్ష్యంతో చోటు చేసుకుంటున్న అగ్నిప్రమాదాలు, పేళ్లల్లో ఉద్యోగులతోపాటు పరిసర ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.ప్రమాదాలు జరిగినప్పుడల్లా తత్సంబంధిత అధికారులు హంగామా చేయడం, హడావిడిగా కమిటీలు వేయడం, మొక్కుబడి ఎంక్వయిరీలు చేయడం, తర్వాత ఆ నివేదికలను బుట్టదాఖలుచేయడం నిత్యకృత్యమైపోయింది.ఇప్పటికైనా కర్మాగారాల,అగ్నిమాపకఅధికారులు స్పందించిపరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి. పరిశ్రమల భద్రతా చట్టం మరింత పకడ్బందీగా అమలు చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వైద్యం అందుబాటులో ఉండాలి

ప్రసవం కోసం నరకయాతన అనుభవించి తల్లీబిడ్డ మృతి చెందిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకోవడం బాధాకరం.డాక్టర్లు, వైద్యసదుపాయాలు లేక 180 కిలోమీటర్లు అంబులెన్స్‌లోనేప్రయాణించి మృత్యువాతపడటం విషాదకరం. స్థానిక ఆస్పత్రుల్లో మెరుగైన సదుపాయాలు లేక మూడు దవాఖానాలకు తిప్పినఘటన ప్రభుత్వఆస్పత్రుల నిర్వహణపై సర్వత్ర విమర్శలకు దారితీస్తుంది. దాదాపు మూడు నుంచి నాలుగు గంటలు ప్రయాణించి నరకయాతనతో ప్రసవించి బిడ్డకు జన్మనిచ్చి ఆమె ఆ తర్వాత పసిగుడ్డు మరణించడం వారి కుటుంబంలోతీవ్రశోకం మిగిల్చింది.ఇలాంటిసంఘటనలు మారుమూల ప్రాంతాల్లో ఎక్కడా జరగకుండా ప్రభుత్వం24గంటల వైద్యం, డాక్టర్లు, నర్సులను తప్పకుండా అందుబాటులో ఉంచాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### వసతులు కల్పించాలి

పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులు ఉన్నా అవి అందుబాటులోకి రాకనిరుపయోగంగా ఉంటున్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అన్ని వసతులతో నిర్మించినప్రయాణికులు వేచిఉండే గది,మరుగుదొడ్లు 24 గంటలు తాళాల వేసి ఉండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.రైలు ఆలస్యమైతే గంటల కొద్దీఎదురుచూసేందుకు వృద్ధులు,మహిళలు,పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.

-ఎం.రాఘవేంద్ర, కర్నూలు

# న్యాయ విచారణే సరైన పరిష్కారం..

**అత్యంత దురదృష్టకర సంఘటనను సిట్టింగ్ లేదా రిటైర్డ్ న్యాయమూర్తి చేత దర్యాప్తు చేయించడం సరైందనే నిర్ణయానికి రెండుప్రభుత్వాలు రాకపోవడానికి కారణమే మిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరంఉంది.లేనిపక్షంలో రెండు ప్రభుత్వాలు అధికార దుర్వినియోగంతో ఈ ఎమ్మెల్యేల ఎరకేసులో ఎదుటివారిని దోషులుగా మార్చి తామునిర్దోషులంటూ ప్రజలకు చెప్పుకోవడానికిచేసేఎత్తుగడగా భావించకతప్పదు.ఈ అతిసంవేదనా శీలవాతావరణంలో దేశ సర్వోన్నత న్యాయస్థానమే సుమోటోగా ఈ కేసుపై న్యాయవిచారణ జరిపి దోషులనుకఠినంగా శిక్షించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థ నాలుగో మూలస్తంభమైన మీడియా తగిన చొరవతో ఈ ప్రజాభిష్టాన్ని ఈదేశ సర్వోన్నత న్యాయస్థానానికి చేరవేసి ఎమ్మెల్యేల ఎరకేసు పరిష్కారానికి కృషి చేయాలి.**



నీలం సంపత్

యూనిటరీ, ఫెడరల్ లక్షణాలు కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధమైన తమ అధికార పరిధులకు లోబడి భారత యూనియన్‌లో ఏ రాష్ట్రంలో జరిగిన నేరాలపైనైనా రాష్ట్ర లేదా కేంద్ర నేర విచారణ సంస్థల చేత విచారణ జరిపే వెసులుబాటు ఉంటుంది. ఈనేపథ్యంలో మనదేశంలో గత 75సంవత్సరాల కాలంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన అనేక ఆర్థికనేరాలు, కుంభకోణాలపై ఆయా రాష్ట్రాల పోలీసుశాఖలు సమగ్ర విచారణ జరిపి నేరస్తులకు శిక్ష పడేలా దర్యాప్తు చేసిన సంఘటనలు కోకొల్లలు. అదే విధంగా కొన్ని ప్రత్యేకమైన కేసులను కేంద్రప్రభుత్వ ఆధ్వర్యాన పనిచేస్తున్న సి.బి.ఐకి అప్పగించినప్పుడు నిష్పాక్షిక విచారణతో నేరాల మూలాలలోకి వెళ్లి నేర విచారణను పూర్తి చేయడం ద్వారా ప్రభుత్వాధినేతలను సైతం నేరస్తులుగా రుజువు చేసి వారికి శిక్షపడేలా చేసిన సంఘటనలూ ఉన్నాయని చరిత్ర చెబుతోంది. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయపార్టీ నేతృత్వంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు జరిగినంతకాలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలకాస్కారమే లేకుండేదేనన సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఎప్పుడైతే జాతీయ రాజకీయపార్టీలకు ప్రత్యామ్నాయంగా వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాల ఏర్పాటు మొదలై కేంద్రంలోనూ సంకీర్ణాల యుగం ప్రారంభమైందో అప్పటి నుండి కేంద్రం ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా రాష్ట్రాల అధికారాలను హరిస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నదీ జలాల పంపిణీ వివాదాలు, సరిహద్దుల వివాదాలు, రాష్ట్రాల జిఎస్టీ వాటాను రాష్ట్రాలకు కేటాయించడం లేదనే వాదనలతోపాటు ఇంకా జాతీయస్థాయి ప్రాజెక్టులతోపాటు వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను కేటాయించడం లేదనే ఆరోపణలూ షరామామూలుగా వినపడుతున్నాయి. 2014 కన్నా ముందు ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ, ఆ తర్వాత కేంద్రంలో ఏర్పాటైన ప్రభుత్వం తమ పార్టీ అధికారంలో లేని రాష్ట్రాల అభివృద్ధికి ఏమాత్రం సహకరించకుండా పూర్తిస్థాయి వివక్షతో కక్షపూరితంగా వ్యవహరిస్తుందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వైనం బహిరంగ రహస్యమే. మరోవైపు రాష్ట్రాలు కూడా కేంద్ర నిధులను దారిమళ్లిస్తూ క్రిమినల్ చర్యలకు పూనుకుంటున్నాయనే అభియోగాలలోనూ తోసిరాజనలేం. యూనిటరీ, ఫెడరల్ స్ఫూర్తే ఆరో ప్రాణంగా కొనసాగాల్సిన పాలనకు దిక్సూచిగా రాజ్యాంగమే స్వయంగా కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలను తయారు చేయడం గమనార్హం. వాటిని త్రికరణ శుద్ధిగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాటించాల్సిందేనని ఆదేశించినా రాజ్యాంగ మౌలిక సూత్రాలకు తిలోదకాలిస్తూ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఆరోపణలూ, ప్రత్యారోపణలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలం వెల్లబుచ్చుతూ ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని బుద్ధిజీవులనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ క్రీడలో నష్టపోతున్నది మాత్రం ఖచ్చితంగా ప్రజలేనని చెప్పకతప్పదు. రాజ్యాంగవ్యవస్థల్లో భాగంగా పూర్తి స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన సంస్థగా నేర పరిశోధన, నేర విచారణ బాధ్యతను నిర్వర్తించాల్సిన సి.బి.ఐతోపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఐ.టి విభాగాలు కేంద్రప్రభుత్వ కనుసన్నల్లో వ్యవహరిస్తాయనే విమర్శలను ఆది నుండీ ఎదుర్కొంటున్నప్పటికీ 2014 తర్వాత సదరు దర్యాప్తు ఏజెన్సీలు కేంద్రప్రభుత్వ కనుసన్నల్లో వారి ఆదేశాలతో వారి





రాజకీయ శత్రువులపై వేల సంఖ్యలో కేసులను నమోదు చేసి వేధిస్తున్నాయనే ఆరోపణలూ వెల్లువెత్తుతున్నాయి. 95 శాతం ఈడి కేసులు దేశంలోని ప్రతిపక్ష పార్టీల నేతలపైనే నమోదు కావడం దిగ్భ్రాంతి గొలుపుతోంది. అయితే వేల సంఖ్యలో కేసులు నమోదు చేసినా పదుల సంఖ్యలో కూడా నేర నిర్ధారణ జరిపి శిక్షలు వేయించలేకపోవడాన్ని బట్టి సదరు నేరారోపణలన్నీ కుట్ర పూరితాలేననే ప్రతిపక్ష పార్టీల భావనకు బలం చేకూరుతుంది. దీనికి బలాన్ని చేకూర్చే విధంగా పై చట్టాల ఉల్లంఘనకు సంబంధించి ఎన్ని కేసులున్నా అధికారపార్టీలో చేరిన మరుక్షణమే అన్ని కేసులపై విచారణ ఆటోమెటిక్‌గా సద్దుమణగడం విస్మయాన్ని కలిగిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో దుబ్బాక, హుజురాబాద్, శాసన సభ ఉప ఎన్నికల తర్వాత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్యసంబంధాలు ఉప్పూనిప్పుగా మారడం గమనార్హం. ఈ నేపథ్యంలో మునుగోడు ఉప ఎన్నికకు ముందు మొయినాబాద్ ఫాంహౌస్‌లో నలుగురు తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల కొనుగోలుకు ఎర వేసి తెలంగాణ ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్ర చేసినారనే అభియోగంపై ముగ్గురువ్యక్తుల అరెస్టు బహిరంగ రహస్యమే. ఈ పరిణామాన్ని ఎంతో సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అత్యంత సమర్థులైన పోలీసు అధికారులచే సిట్‌ని ఏర్పాటు చేసి దర్యాప్తుని ప్రారంభించింది. ఈ సిట్ దర్యాప్తులో సాక్షాత్తూ రాష్ట్ర ప్రభుత్వాధినేత జోక్యం చేసుకుంటూ విచారణ తాలూకు ఆడియోలు, వీడియోలను దేశవ్యాప్తంగా లీకులు చేయడం దర్యాప్తు తాలూకు ప్రాథమిక నియమాల ఉల్లంఘనగా భావించి తమకు న్యాయం జరగాలంటే ఎమ్మెల్యేల ఎర కేసుని సి.బి.ఐ చేత విచారణకు ఆదేశించాలని ముద్దాయిలు చేసిన విజ్ఞప్తితోపాటు, సదరు కేసులో ఏ సంబంధం లేకున్నా తమ పార్టీపెద్దలను అందులో ఇరికించి తమపై తమ పార్టీపై బురద జల్లుతున్నారనే సాకుతో బిజెపి నాయకులు సైతం సిట్‌ని రద్దు చేసి సిబిఐ చేత విచారణ జరిపించాలని హైకోర్టుని ఆశ్రయించగా వారి అభ్యర్థనను అంగీకరిస్తూ సిట్‌ని రద్దు చేసి కేసుని సి.బి.ఐకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ తీర్పుని రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టుగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభివర్ణిండంగమనార్హం. కేంద్ర ప్రభుత్వ జేబుసంస్థ అయిన సి.బి.ఐచే దర్యాప్తు ఉత్తర్వులపై కేంద్ర మంత్రి చంకలుగుద్దుకోవడంపై మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా చేసిన వ్యాఖ్యలను బట్టి ఈ తీర్పుని హైకోర్టు డివిజన్ బెంచ్ ద్వారా గాని లేదా సుప్రీంకోర్టులో గాని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో సిట్ సవాల్ చేసే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో ప్రపంచంలో రెండో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా వెలుగొందుతున్న మనదేశ నేరవిచారణ సంస్థల ప్రతిష్టపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో కొలువుతీరిన రాజకీయ పార్టీల నేతలే బురద జల్లుతున్న వైనంతో సదరు నేర విచారణ ఏజెన్సీలతోపాటు ప్రజాస్వామ్య వ్యవస్థ పట్లనే ప్రజలకు విశ్వాసం సన్నగిల్లే ప్రమాదముందని చెప్పకతప్పదు. సాక్షాత్తూ శాసనసభ్యులనే 100 కోట్ల రూపాయల ధరతో అంగట్లో సరుకులలాగా ఓ ముగ్గురు సభ్యుల ముఠా కొనుగోలు చేయడానికి ప్రయత్నించిందనే రాజకీయ అవినీతి ఆరోపణకు సంబంధించిన ఓ అత్యంత హేయమైన, దురదృష్టకరమైన ఈ సంఘటన సిట్ ద్వారా వద్దని ఒకరు, సిబిఐ ద్వారా వద్దని మరొకరు న్యాయపోరాటం చేస్తున్న వైనాన్ని గమనిస్తున్న ప్రజల్లో ఈ రెండు నేర విచారణ సంస్థలు అధికార పార్టీల అడుగులకు మడుగులొత్తుతూ అంతిమ తీర్పుని వారికి అనుకూలంగా ఇచ్చేవే అనే అభిప్రాయాన్ని కలిగించినట్లేననే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఈ నేపథ్యంలో సదరు అత్యంత దురదృష్టకర సంఘటనను సిట్టింగ్ లేదా రిటైర్డ్ న్యాయమూర్తి చేత దర్యాప్తు చేయించడం సరైందనే నిర్ణయానికి రెండుప్రభుత్వాలు రాకపోవడానికి కారణమేమిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో రెండు ప్రభుత్వాలు అధికార దుర్వినియోగంతో ఈ ఎమ్మెల్యేల ఎరకేసులో ఎదుటివారిని దోషులుగా మార్చి తాము నిర్దోషులంటూ ప్రజలకు చెప్పుకోవడానికి చేసే ఎత్తుగడగా భావించక తప్పదు. ఈ అతిసంవేదనా శీలవాతావరణంలో దేశ సర్వోన్నత న్యాయస్థానమే సుమోటోగా ఈ కేసుపై న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థ నాలుగో మూలస్తంభమైన మీడియా తగిన చొరవతో ఈ ప్రజాభిష్టాన్ని ఈదేశ సర్వోన్నత న్యాయస్థానానికి చేరవేసి ఎమ్మెల్యేల ఎరకేసు పరిష్కారానికి కృషి చేయాలి. ●

# ముడుపుల అవినీతికి చరమగీతం పాడేదెలా?

ఎస్. జైనుల్లా అబెద్దీన్ బాషా

రాష్ట్రంలోని ఖజానా కార్యాలయాల్లో అవినీతి జడలు విప్పింది. కమిషన్లు ఇచ్చుకోనిదే బిల్లులు పుచ్చుకోలేక పోతున్నామని పలువురు వాపోతున్న విషయం అందరికీ తెలిసిందే.వివిధ శాఖల ఖర్చులకు సంబంధించిన బిల్లులపై ఆంక్షలు అమలులో ఉండడం ముడుపులకు ఊతమిస్తున్నది. ఆర్థికశాఖ ఏ బిల్లుల చెల్లింపులపై ఎప్పుడు ఆంక్షలు విధిస్తుందో తెలియని పరిస్థితుల్లో సాధ్యమైనంత త్వరగా తమ బిల్లులను మంజూరు చేయించుకొని బయటపడాలని చేతులు తడిపేందుకు సిద్ధమవుతున్నారు. ఆంక్షల నుంచి మినహాయింపు పొందిన శాఖల సమాచారాన్ని అధికారులు దాచి పెడుతూ ఆయా బిల్లులకు సంబంధించిన ముడుపులు చెల్లిస్తే వెంటనే మంజూరు చేయిస్తున్నారు. దీంతో ముడుపుల కోసమే బిల్లులు తొక్కిపెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి.రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి. ఉమ్మడి రాష్ట్రంలోని ఖజానా శాఖకు 23 జిల్లాస్థాయి కార్యాలయాలతోపాటు 297 ఉప ఖజానా కార్యాలయాలున్నప్పటి పరిస్థితినే ఉమ్మడి రాష్ట్రం నుండి విడిపోయిన తర్వాత కూడా నవ్యాంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడి 26 జిల్లాల్లోని 211 సబ్ ట్రజరీలు అవినీతి అడ్డగా మారాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉద్యోగులు, జీతభత్యాలు, పెన్షన్లు మొదలుకొని కార్యాలయాల ఖర్చులు, విద్యార్థుల ఉపకారవేతనాలు, మధ్యాహ్నభోజన ఖర్చుల బిల్లులన్నింటికీ ఇక్కడే ఆమోదముద్ర పడాలి. ఖజానా కార్యాలయాల నుంచి సమాచారం అందితేనే బ్యాంకులు డబ్బు చెల్లిస్తాయి. రోడ్డు భవనాలు వంటి శాఖలు తమ గుత్తేదారులకు చెక్కులు ఇచ్చినా బ్యాంకులో అవిచెల్లుబాటు లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను ఇక్కడే ఇవ్వాలి. ఇటీవల పంచాయతీరాజ్ మున్సిపాలిటీ విభాగాలకు చెందిన ఉద్యోగులు దాదాపు లక్షల మంది ఖజానాశాఖ పరిధిలోకి రావడంతో వారి జీతభత్యాలను ఈ శాఖ చెల్లిస్తున్నది. దీంతో సిబ్బందిపై పరిహారం పెరిగింది. ప్రభుత్వ శాఖల



అధికారులకు ప్రైవేట్ వాహనాలు సమకూర్చే వ్యక్తులు నెలవారి అద్దె బిల్లులు అందుకోవాలంటే సిబ్బంది చేతులు తడపక తప్పడం లేదు.కనీసం ఐదు శాతం కమిషన్ ఇవ్వాల్సిందేనని వాహన యజమానులు అక్కడక్కడ వాపోతున్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఖర్చులకు సంబంధించి బిల్లులు నిత్యం అనేకం వస్తుంటాయి. వీటన్నింటికి గుత్తేదారులు ముడుపులు ఇవ్వాల్సిందే. లేకుంటే బిల్లుల్లో ఏదో ఒకలోపం ఉందంటూ దాన్ని తిరస్కరిస్తారు. పంచాయతీరజ్ సంస్థల నిధులపై ఆర్థికశాఖ ఆంక్షలు సడలించగానే గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్యం తదితర ఖర్చులు బిల్లులను ఒక్కసారి మంజూరు చేయాల్సివచ్చింది. ఆ సమయంలోనూ పలుచోట్ల ముడుపులు చేతులు మారాయి. తాము దాచుకున్న జిపిఎఫ్ మొత్తాలను చెల్లించడానికి చేతులు తడపాల్సి వస్తుందని కొందరు ఉద్యోగులు ఆవేదన పడుతున్నారు. ఆ మధ్య కాలంలో బోధన రుసుముల బకాయిలు విడుదలైనప్పుడు కళాశాలల యాజమాన్యాలకు ఇదే పరిస్థితి ఎదురైంది. నిబంధనలు గాలికి వదిలి బిల్లుల రిజిస్టర్ ఆయా శాఖల అధికారులు ఇచ్చే ధ్రువీకరణ పత్రాలను ఖజానా అధికారులు సరిచూసుకోవాలనే నిబంధన సరిగ్గా అమలు కావడంలేదని చెప్పవచ్చు. దీంతో నకిలీ బిల్లులు వస్తున్నాయేమో తెలియని పరిస్థితి ఏర్పడుతున్నది. పైస్థాయి అధికారులు తనిఖీలు తూతూ మంత్రమయ్యాయి. బిల్లుబిల్లుకు మామూలు నిర్బంధ వసూళ్లకు పాల్పడుతున్న సిబ్బందిపై, ఆపై అధికారులు చర్యలు తీసుకొని అవినీతిని అరికట్టాలి. ఇప్పటికే రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం కార్యాలయాలలో పౌర సేవలు అవినీతి నిరోధించేందుకు ఎసిబి టోల్‌ఫ్రీ నెంబర్‌తోపాటు వాట్సాప్ ఏర్పాటు చేసినా వాటి ద్వారా ఎవరైనా ఫిర్యాదు చేస్తారేమో అన్న భయం లంచగొండి అధికారులలో కాస్తయినా భయం లేకపోవడం కుక్కతోక వంకరలాగే తమ పనితీరు మాత్రం మారలేదనే చెప్పాలి. ఆయా శాఖలపై సంబంధిత అధికారులతోపాటు ఎసిపి అధికారులు వరుస దాడులు నిర్వహించి అవినీతి అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణతోనే దేశ ఐక్యత

సంగనభట్ల రామకిష్టయ్య

స్వతంత్ర భారతంలో రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ ఒక ప్రధాన ఘట్టం. ముఖ్యమైన అంశం. దీనికోసం కేంద్ర ప్రభుత్వం వివిధ కమిటీలను నియమించగా, అవి పలు సిఫార్సులు చేశాయి. డిసెంబరు 29 ఫజల్ అలీ కమిషన్ ఏర్పాటు దినం సందర్భంగా రాష్ట్రాల పునర్ విభజన కమిటీల గురించి తెలిపే ప్రయత్నం.ఖాన్ బహదూర్ సయ్యద్ సర్ ఫజల్ అలీ (19 సెప్టెంబర్ 1886- 22 ఆగస్టు 1959) 15 అక్టోబర్ 1951 నుంచి 30 మే 1952 సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, 1952 నుండి 1956 వరకు ఒడిశా గవర్నర్‌గా, 1956 నుండి 1959 వరకు అసొం గవర్నర్‌గా ఉన్నారు.భారతదేశ రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ గురించి సిఫార్సులు చేసిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్‌కు ఫజల్ అలీ నాయకత్వం వహించారు. బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి 1947లో స్వాతంత్ర్యం పొందాకా భారతదేశం వేర్వేరు కేటగిరీలుగా విభజించి ఉంది. పార్ట్-ఎలో అసొం, బీహార్, బొంబాయి, తూర్పు పంజాబ్, మధ్యప్రదేశ్, మద్రాస్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు ఉన్నాయి. పార్ట్ -బిలో హైదరాబాద్, జమ్మూఅండ్ కాశ్మీర్, మధ్యభారత్, మైసూర్, పాటియాలా, తూర్పు పంజాబ్, రాష్ట్రాల యూనియన్ (పిఈపిఎస్‌యు), రాజస్థాన్, సౌరాష్ట్ర ట్రావెన్కోర్-కొచ్చిన్, వింధ్యప్రదేశ్, పార్ట్-సిలో రాష్ట్రాలు పది ఉన్నాయి. అవి అజ్మీర్, కూర్గ్,- కూచ్-బీహార్, భోపాల్, బిలాస్‌పూర్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, కచ్, మణిపూర్, త్రిపుర ఉన్నాయి. పార్ట్ డిలో అండమాన్ అండ్ నికోబార్ దీవులు న్నాయి. ఇవన్నీ బ్రిటిష్ వారి రాజకీయ, సైనిక వ్యూహాత్మక ప్రణాళికకు అనుకూలంగా ఏర్పడుతూ వచ్చాయి. స్వతంత్ర్య భారతంలో రాష్ట్రాల సరిహద్దులు పునర్విభజనకు ఒక ప్రాతిపదిక కావాల్సి వచ్చింది. భాషల ప్రాతిపదికన పునర్విభజన జరగాలన్నది ప్రతిపాదనల్లో ఒకటి. 1920నుంచి భారత జాతీయ కాంగ్రెస్ ప్రావిన్సులను భాష ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి కట్టుబడి ఉంది. స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్రాలను భాషా ప్రాతిపదికన పునర్విభజిస్తామన్నది కాంగ్రెస్ లక్ష్యాల్లో ఒకటి. ఇది 1945-46 ఎన్నికల మేనిఫెస్టోలోని హామీల్లో కూడా చేరింది. విభజన సమయంలో మత వైషమ్యాలతో విపరీతమైన రక్తపాతం, హింస చోటు చేసుకోవడం వంటివి భారతదేశపు తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ, తొలి ఉపప్రధాని గృహమంత్రి వల్లభాయి పటేల్ మొదలైన వారిలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుపై వైఖరిలో మార్పు తీసుకువచ్చింది. 1948లో రాజ్యాంగ అసెంబ్లీఅధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఎస్.కె.దార్ (అలహాబాద్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి) జె.ఎల్.లాల్ (న్యాయవాది) పన్నాలాల్ (విశ్రాంత భారత సివిల్ సర్వీసెస్ అధికారి)లతో దార్ కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ తన నివేదికను సమర్పిస్తూ పూర్తిగా కానీ, ప్రధానంగా కానీ భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేయడం దేశ విస్తృత ప్రయోజనాలకు అనుగుణమైనది కాదన్నారు. దార్ కమిషన్ సూచనలను అధ్యయనం చేయడానికి జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయిపటేల్, పట్టాభి సీతారామయ్యలతో జెవిపి కమిటీ వేశారు. కొత్త ప్రావిన్సుల ఏర్పాటుకు ప్రస్తుతం సరైన సమయం కాదనీ ఆ కమిటీ తేల్చి చెప్పింది. రాష్ట్రాల పునర్విభజన కమిషన్ (ఎస్సార్సీ) లేదా ఫజల్ అలీ కమిషన్ డిసెంబరు 29, 1953 భారత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల సరిహద్దులను పునఃసమీక్షించడంలో సలహా ఇచ్చేందుకు ఏర్పరిచింది. కమిషన్‌లో ఫజల్ అలీ కె.ఎం.ఫణిక్కర్, హెచ్.ఎం.కుంజ్రూలు ఉన్నారు. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణలో దేశ ఐక్యతను,రక్షణను బలోపేతం చేసేలా చర్యలు ఉండాలి. భాష, సాంస్కృతికపరమైన సజాతీయత ఉండాలి. ఆర్థిక పరిపాలనాపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. జాతీయాభివృద్ధితోపాటు రాష్ట్రాల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. కమిషన్ చేసిన సలహాల్లో కొన్నింటిని కేంద్ర ప్రభుత్వం 1956నాటి రాష్ట్రాల పునర్విభజన చట్టం,1956లో పరిగణనలోకి తీసుకుంది. దీనికి అనుగుణంగా 1956లో పార్లమెంట్ రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం, ఏడో రాజ్యాంగ సవరణ చేసింది. ఈ సవరణ ద్వారా పార్ట్-ఎ, పార్ట్-బి, పార్ట్-సి అనే వ్యత్యాసాలను రద్దు చేసి రాష్ట్రాలను పునర్ వ్యవస్థీకరించింది. ఫలితంగా 14రాష్ట్రాలు, ఆరు కేంద్ర పాలిత ప్రాంతాలతో నూతన వ్యవస్థ అమల్లోకి వచ్చింది. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా తెలంగాణ ప్రాంతాన్ని కలుపుకొని ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించారు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణతో కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరించింది. బొంబాయి రాష్ట్రాన్ని విడగొట్టి గుజరాత్‌ను 15వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. అసొం రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించి నాగాలాండ్‌ను ఏర్పాటు చేశారు. ఇది 16వ రాష్ట్రంగా ఏర్పాటైంది. పంజాబ్‌ను పునర్వ్యవస్థీకరించి హిందీ మాట్లాడే ప్రాంతాన్ని హర్యానా రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. షా కమిషన్ సూచన మేరకు చండీగఢ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా గుర్తించారు. పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలతో కలిపి కేంద్రపాలిత ప్రాంతమైన హిమాచల్‌ప్రదేశ్‌కు రాష్ట్ర హోదా కల్పించారు. ఇది 18వరాష్ట్రం. ఈశాన్య రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం ద్వారా మూడు కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రపాలిత ప్రాంతమైన మణిపూర్‌ను 19వ రాష్ట్రంగా మార్చారు. కేంద్రపాలిత ప్రాంతమైన త్రిపురను 20వ రాష్ట్రంగా మార్చారు. అసొంలోని ఉపరాష్ట్రంగా ఉన్న మేఘాలయను పూర్తి రాష్ట్రంగా మార్చారు. 36వ రాజ్యాంగ సవరణ ద్వారా సిక్కింకు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారు. సిక్కిం 22వ రాష్ట్రంగా ఏర్పాటైంది.కేంద్రపాలిత ప్రాంతమైన మిజోరాంకు 53వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్ర హోదా కల్పించారు. ఇది 23వరాష్ట్రంగా ఏర్పాటైంది.అరుణాచల్‌ప్రదేశ్‌కు 55వ రాజ్యాంగ సవరణ ద్వారా సంపూర్ణ రాష్ట్ర హోదాను కల్పించారు. 56వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రపాలిత ప్రాంతమైన గోవాకు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారు. గోవా,దయ్యూడామన్‌లను కలిపి కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు. ఇందుకోసం 1962లో 12వ రాజ్యాంగ సవరణ చేశారు.మధ్యప్రదేశ్‌రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించి చత్తీస్‌గఢ్‌ను 26వ రాష్ట్రంగా ఏర్పాటుచేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించారు.ఉత్తరాఖండ్ 27వ రాష్ట్రంగా ఏర్పాటైంది. బీహార్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించి 28వ రాష్ట్రంగా జార్ఖండ్‌ను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ వ్యవ స్థీకరించి 10 జిల్లాలతో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ●

# కరోనా ఆంక్షలు ఎత్తివేతతో ప్రపంచ యాత్రపై చైనీయుల ఆసక్తి!



**చైనా, డిసెంబరు 28:** దాదాపు మూడేళ్లపాటు జీరోకొవిడ్ పాలసీ కారణంగా దేశానికే పరిమితమైన చైనీయులు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పర్యటనలకు సిద్ధమవుతున్నారు. జనవరి 8వ తేదీ నుంచి చైనాలో కొవిడ్ క్వారంటైన్ నిబంధనలు పూర్తిగా సడలించనున్నట్లు మంగళవారం ప్రకటించిన విషయం విదితమే. దీంతో అక్కడి ప్రజలు ప్రపంచ పర్యాటక స్థలాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సోమవారం దీనికి సంబంధించిన వార్తలు వెలువడినప్పటి నుంచి ట్రావెల్ వెబ్‌సైట్‌లకు రద్దీ విపరీతంగా పెరిగింది. చైనా మీడియా లెక్కల ప్రకారం, నిబంధనల సడలింపుపై ప్రచారం మొదలైన అరగంటలోనే ట్రావెల్ సైట్ల కోసం వెతికిన వారి సంఖ్య ఒక్కసారిగా 10 రెట్లు పెరిగింది. చైనా ట్రావెల్ ఏజెన్సీ క్యూనరా వద్ద విమానాలపై ఆరా తీసిన వారి సంఖ్య ఏడు రెట్లు ఎక్కువగా ఉంది. మరోవైపు రోజువారీ విమానాల సంఖ్యపై పరిమితిని కూడా చైనా ఎత్తివేసింది. దీంతో పాటు జనవరి 8వ తేదీన కొవిడ్ స్థాయి తగ్గించి బి-గ్రేడ్ ఇన్ఫెక్షన్‌గా ప్రకటించనుంది. మరోవైపు భారీ సంఖ్యలో ప్రజలు విదేశాలకు వెళ్లకుండా చూసేందుకు చైనా గ్రూప్, ప్యాకేజీ ట్రావెల్స్‌ను నిషేధించిందని డ్రాగన్ ట్రెయిల్ ఇంటర్నేషనల్ అనే మార్కెటింగ్ కంపెనీ పేర్కొంది. చైనీయులు ఎక్కువగా మకావ్, హాంకాంగ్, జపాన్, థాయ్‌లాండ్, దక్షిణ కొరియాకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొవిడ్‌కు ముందు 2019లో చైనా నుంచి యేడాదిలో 15.5 కోట్ల మంది ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. కొవిడ్ మొదలైన 2020లో ఈ సంఖ్య రెండుకోట్లకు పడిపోయింది. దీంతో ఈ సారి జనవరి 22తో మొదలయ్యే లూనార్ న్యూఇయర్‌లో వివిధ ప్రాంతాల్లోని తమ బంధువులను కలుసుకొనేందుకు ఏర్పాట్లు చేసుకొంటున్నారు. మరో పక్క చైనా కొవిడ్ వేవ్‌ను చూసిన చాలా దేశాలు అక్కడి నుంచి వచ్చేవారిపై కఠిన ఆంక్షలను విధించాయి. ముఖ్యంగా చైనా పర్యాటకులు జపాన్ వెళ్లడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. కానీ జపాన్ మాత్రం చైనా నుంచి వచ్చే పర్యాటకులపై ఆంక్షలు విధించింది. జపాన్ చేసుకొన్నాక కొవిడ్ పరీక్షల్లో నెగెటివ్ రావాలని, లేని పక్షంలో కనీసం వారం రోజులు క్వారంటైన్ ఉండాలని పేర్కొంది. ఇక భారత్‌లో కూడా చైనా కొన్ని ఇతర దేశాల నుంచి వచ్చే వారికి కూడా కొవిడ్ టెస్ట్‌లో నెగెటివ్ వస్తేనే దేశంలోకి ప్రవేశం ఉంటుంది.

## మంచు తుఫాన్.. ఆయా దేశాల్లో

# మిగిల్చిన విషాదాలు

**వాషింగ్టన్, డిసెంబరు 28:** హిమ విస్ఫోటం అమెరికాను వణికిస్తోంది. మంచు తుఫాన్ కారణంగా అమెరికా జనజీవనం స్తంభించిపోయింది. సరస్సులో పడి గుంటూరు జిల్లాకు చెందిన దంపతులు చనిపోవడం విషాదాన్ని నింపింది. గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పాలపర్రుకు చెందిన ముద్దన నారాయణ, హరిత జారిపడి సరస్సులో గల్లంతయ్యారు. అమెరికా ఆరిజోనాలో టూర్‌కు వెళ్లాయి మూడు కుటుంబాలు. 11 మంది టూర్‌కు వెళ్లగా నారాయణ రావు ఫ్యామిలీ ఫొటో కోసం యత్నించింది. ఈ క్రమంలో నారాయణ రావు కింద ఉన్న మంచు కరిగి లోపలికి వెళ్లిపోయాడు. అతన్ని రక్షించేందుకు భారన, ఆమెను కాపాడేందుకు మరో తెలుగు వ్యక్తి గోకుల్ మేడీ శెట్టి వెళ్లారు. అక్కడున్న వారు రక్షించేందుకు యత్నించినా, ప్రయత్నం సఫలీకృతం కాలేదు. ప్రమాదంలో నారాయణ రావు, ఆయన భార్య హరిత, విశాఖ జిల్లాకు చెందిన గోకుల్ ప్రాణాలు కోల్పోయారు. అమెరికాలో ఉన్న తమ వారు ఎలా ఉన్నారో అని మన దేశంలో చాలా మంది టెన్షన్ పడుతున్నారు. అమెరికాలో చోటుచేసుకున్న మంచు తుఫాన్ ఘటనలు గతంలోనూ కొన్ని దేశాల్లో చోటు చేసుకుని తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఇరాన్‌లో 1972లో మంచు తుఫాన్ బీభత్సం సృష్టించింది. మంచు తుఫాన్ దాటికి ఏకంగా 4వేల మంది ప్రాణాలు కోల్పోయారు. తుఫాన్ కారణంగా 26 పీట్ల మంచు కురిసింది. 200 గ్రామాలను పూర్తిగా మంచు కప్పేసింది. వారం రోజుల పాటు కురిసిన మంచు కారణంగా వీస్ కాన్ సిన్ అనే ప్రాంతం పూర్తిగా మంచులో కూరుకుపోయింది. అఫ్ఘనిస్థాన్‌లో 2008లో మంచు తుఫాన్ జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. 2008 జనవరి 10న ప్రారంభమైన మంచు తుఫాన్ కారణంగా ఉష్ణోగ్రతలు -30 డిగ్రీలకు పడిపోయింది. 180 సెంటిమీటర్ల మంచు కురిసింది. ఈ మంచు తుఫాన్ కారణంగా మొత్తం 926 మంది కన్నుమూశారు. చరిత్రలో మూడో అతిపెద్ద మంచు తుఫాన్‌గా ఈ విషాదం నిలిచింది. మంచు తుఫాన్ కారణంగా లక్ష గొర్రెలు, మేకలు చనిపోయాయి. 3,15,000 పశువులు మృత్యువాత పడ్డాయి. బాంబ్ సైక్లోన్ మాదిరే 1888లో అమెరికాలో తీవ్ర మంచు తుఫాన్ సంభవించింది. ఆ ఘటనలో 400 మంది ప్రాణాలు కోల్పోయారు. 1900లో గాల్వెస్టన్ హరికేన్ అమెరికా చరిత్రలోనే అతిపెద్ద విపత్తుగా నిలిచింది. తుఫాన్ కారణంగా సుమారు 8వేల మంది మరణించారు. 1950, 1993లో అమెరికాలో సంభవించిన తుఫాన్‌ల్లో 300 మంది మృతి చెందారు. 1996లో ఏర్పడ్డ మంచు తుఫాన్‌లో 154 మంది మృతి చెందారు. ప్రస్తుతం అమెరికాను బాంబు సైక్లోన్ కలవరపెడుతోంది. కెనడాలోను దీని ప్రభావం కొన సాగు తోంది. ఇప్పటికే అమెరికాలో ఈ హిమోత్పాతానికి మృతుల సంఖ్య 66కు చేరింది. అతి శీతల ప్రభావంతో ఇళ్లు, రోడ్లు, హోటళ్లు అన్ని మంచులో కూరుకుపోయాయి. మంచు ప్రభా వం 20కోట్ల మందిపై ఉంటుందని అధికారులు తెలిపారు. మంచు తుఫాన్ పరిణామాలపై ఎప్పటికప్పుడు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చాలా నగరాల్లో -40 డిగ్రీల కంటే తీవ్రమైన చలి నమోదవుతోంది. నప్లెస్‌లో -52 డిగ్రీల చలి నమోదైంది. మియామీలో కూడా -50 డిగ్రీల చలి రికార్డు అయింది. గతంలకు 71 మైళ్ల వేగంతో చలిగాలులు వీస్తు న్నాయి. 15 లక్షల మంది విద్యుత్ సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 41 యేళ్ల క్రితం అమెరికాలో సర్కస్ తుఫాన్ వల్ల 14 ఇంచుల మేర మంచు కురిసింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 188

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,77,647

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 188 కేసులు నమోదయ్యాయి. మృతి లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,77,647కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,43,483 మంది కోలుకోగా 3421మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,696కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,552కి చేరగా,79,87,972మంది వరకు కోలుకున్నారు.1,48,415మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,146కి చేరింది.అందులో 67,55,237మంది కోలుకున్నారు.71,551మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,854కి చేరింది.అందులో 40,30,299మంది కోలుకున్నారు.40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,377కి చేరింది.అందులో 35,56.273 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# జోడో యాత్రలో రాహుల్ భద్రతపై కాంగ్రెస్ ఆందోళన

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సరైన భద్రత కల్పించాలని ఆ పార్టీ కేంద్ర ప్రభు త్వాన్ని కోరింది. రాహుల్ నిర్వహిస్తున్న 'భారత్ జోడో యాత్ర' భద్రతలో పలు ఉల్లంఘనలు జరిగాయని, రాహుల్‌కు సరైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాసింది. ఈ శనివారం ఢిల్లీలోకి ప్రవేశించిన తర్వాత యాత్ర భద్రతపై పలుమార్లు రాజీ పడ్డారని హోంమంత్రికి రాసిన లేఖలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణిగోపాల్ పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోకి వచ్చే ఢిల్లీ పోలీసులు భారీగా వస్తున్న జనాన్ని నియంత్రించడంలో విఫలం అయ్యారని చెప్పారు. అలాగే రాహుల్‌కు కేటాయించిన జడ్ ప్లస్ భద్రతను నిర్వహించడంలోనూ పూర్తిగా విఫలమయ్యారని లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, రాహుల్‌తో కలిసి నడిచే వారే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చిందన్నారు. భద్రత ఉల్లంఘన జరిగినా ఢిల్లీ పోలీసులు మౌన ప్రేక్షకులుగా మిగిలి పోయారని విమర్శించారు. మరో వైపు యాత్రలో పాల్గొన్న వ్యక్తులను ఇంటె లిజెన్స్ బ్యూరో విచారిస్తు న్నదని ప్రతిపక్ష పార్టీ ఆరోపించింది. హర్యా నాలోని గుర్గావ్‌లో పార్టీ దాఖలు చేసిన పోలీసు ఫిర్యాదును కూడా వేణుగోపాల్ ఉదహరించారు. హర్యానా రాష్ట్ర ఇంటెలిజెన్స్‌కు చెందిన గుర్తు తెలియని వ్యక్తులు భారత్ జోడో యాత్ర కంటైనర్‌లలోకి అక్రమంగా ప్రవేశించారని చెప్పారు. కాగా హర్యానాలో సంకీర్ణ ప్రభుత్వానికి బిజెపి నాయకత్వం వహిస్తోంది. భారత భూభాగం అంతటా తిరిగేందుకు ప్రతి పౌరుడికి రాజ్యాంగ హక్కు ఉందని లేఖలో వేణుగోపాల్ పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర దేశంలో శాంతి, సామరస్యాన్ని తీసుకురావడానికి చేపట్టిన పాదయాత్ర.

ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు పాల్పడ కూడదు, కాంగ్రెస్ నాయకుల భద్రతపై రాజీపడకూడదు అని పేర్కొన్నారు.

# ఇది ఇస్రో నామ సంవత్సరం

- ఎన్నో ప్రయోగాలు.. ఎన్నెన్నో పరిశోధనలు.. ఎక్కడెక్కడో ప్రదర్శనలు
- సౌండింగ్ రాకెట్ల నుంచి ప్రైవేటు రాకెట్ల దాకా - బుల్లి రాకెట్..
బాహుబలి రాకెట్ - పిఎస్ఎల్‌వీలతో హ్యాట్రిక్.. షార్‌కు అసలైన కిక్
- ఒక్కటే పరాజయం.. మిగతా అన్నీ గఘన విజయాలే

**( పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట-తడ)**

అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు 2022 మరిచిపోలేని సంవత్సరం. ఇది ఇస్రో నామ సంవత్సరంగా చెప్పుకోవచ్చు. ఒకటి కాదు.. రెండు కాదు. ఎన్నో ప్రయోగాలు, పరిశోధనలతో ఈ ఏడాది గుర్తుండిపోయింది. అంతరిక్ష పరిశోధనలో ప్రపంచానికి మన సత్తా ఎప్పుడో చాటిచెప్పినప్పటికీ అది ఆషామాషీగా వచ్చింది కాదని చరిత్ర తిరగరాసే సామర్థ్యం తమకే ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు నిరూపించారు. ఇస్రో నూతన సారధి ఎస్.సోమనాథ్ ఈ ఏడాది బాధ్యతలు స్వీకరించిన తర్వాత చకచకా అంతరిక్ష ప్రయోగ కార్యక్రమాలు ముందుకు దూసుకెళ్లాయి. జనవరి 14న ఇస్రో నూతన సారధిగా ఎస్.సోమనాథ్ నియమితులయ్యారు. సరిగ్గా నెలరోజులకు ఫిబ్రవరి 14న శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్వి సి-52 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. భూపరిశీలన కోసం ఇఓఎస్-4 ఉపగ్రహంతో పాటు మొత్తం మూడు ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి చేర్చింది. ఏడాది కాలం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తల్లో విజయ దరహాసం కనిపించింది. ఇది 2022కు తొలి గఘన విజయం. 2020లో రెండు ప్రయోగాలు మాత్రమే షార్ నుంచి చేపట్టారు. 2021లోనూ రెండు ప్రయోగాలే జరగ్గా, అందులో ఒక జిఎస్ఎల్వి ప్రయోగం విఫలమైంది. కరోనా అడ్డంకులు అన్ని రంగాలలాగే అంతరిక్ష రంగం మీద కూడా తీవ్ర ప్రభావం చూపించాయి. అయితే అడ్డంకులు తొలగిపోవడంతో 2022 ఇస్రోకు నూతన ఉత్సాహాన్ని తీసుకొచ్చినట్లయింది. జూన్ 23 ఫ్రెంచి గయానా నుంచి మన భారతీయ కమ్యూనికేషన్ డిటిహెచ్ ఉపగ్రహం జిశాట్ 24ను శాస్త్రవేత్తలు విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి చేర్చారు. సరిగ్గా వారంరోజుల వ్యవధిలో జూన్ 30న పిఎస్ఎల్వి సి-53 రాకెట్‌ను శ్రీహరికోట నుంచి సక్సెస్‌ఫుల్‌గా లాంచ్ చేశారు. పక్కా కమర్షియల్ ప్రయోగంగా మూడు సింగపూర్ దేశ ఉపగ్రహాలను ఈ రాకెట్ రోదశిలో ప్రవేశపెట్టింది. ఇది తిరుపతి జిల్లాలో శ్రీహరికోట చేరిన తర్వాత జరిగిన తొలి రాకెట్ ప్రయోగం.



**ప్రయోగాత్మక రాకెట్ ఎస్ఎస్ఎల్వి డి-1:** భారత శాస్త్రవేత్తలు తక్కువ దూరం ఎత్తులో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి కొత్త తరహాగా స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వి) సిరీస్‌కు ఈ ఏడాది శ్రీకారంచుట్టారు. ఆగస్టు 7న శ్రీహరికోట నుంచి ఈ బుల్లి రాకెట్‌ను ప్రయోగించారు. అయితే ఆజాది శాట్, ఇఓఎస్-2 ఉపగ్రహాలతో అంతరిక్షంలోకి దూసుకెళ్లిన రాకెట్ దిశ మారింది. ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు, అటు ఆజాది శాట్ ఉపగ్రహాన్ని రూపొందించిన బుల్లి శాస్త్రవేత్తలు కూడా నిరాశ చెందారు.

## 'షార్' 2022 సింహావలోకనం

**వన్‌వెబ్ ఉపగ్రహాల ప్రయోగంతో మహార్దశ:** యూకేకి చెందిన వన్‌వెబ్ కంపెనీ వారి 36 ఉపగ్రహాల శ్రేణిని మన జిఎస్ఎల్వి మార్క్3 రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించడంతో ఇస్రో శాస్త్రవేత్తలు సత్తా చాటారు. ప్రపంచ వ్యాప్తంగా మనపేరు మార్మోగిపోయింది. ఎల్వీఎం-3 పేరుతో ఈ అతిపెద్ద బాహుబలి రాకెట్ వెయ్యి కోట్ల ఆదాయాన్ని ఇస్రోకు ఆర్జించిపెట్టింది. అంతరిక్ష పరిశోధనలలో ప్రపంచ అగ్రదేశాలన్నీ మన వైపు చూసేలా ఈ రాకెట్ ప్రయోగం గఘన విజయం సాధించింది.

**తొలి ప్రైవేటు రాకెట్:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆరు దశాబ్దాల చరిత్రలో నవంబర్ 18న మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ ప్రయోగంతో సరికొత్త దారులు తెరిచింది. ఒక ప్రైవేటు రాకెట్‌ను మన శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించారు. హైదరాబాద్‌లోని స్కైరూట్ సంస్థ విక్రమ్-ఎస్ పేరుతో ఈ రాకెట్‌ను తయారు చేసి ఇక్కడి నుంచి ప్రయోగించింది. ఈ ప్రారంభోత్సవం తర్వాత ఎన్నో అంకుర సంస్థలు తమ రాకెట్లను ఇక్కడి నుంచే ప్రయోగించడానికి ముందుకొస్తున్నాయి. దేశంలోనే ఇది ఒక సరికొత్త విప్లవంగా భావిస్తున్నారు. అగ్నికుల్ అనే మరో సంస్థ ఏకంగా షార్‌లో ఒక చిన్న లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించుకొని ప్రయోగానికి సిద్ధమవుతోంది. నవంబర్ 26న పిఎస్ఎల్వి సి-54 రాకెట్‌తో సముద్రాలపై అధ్యయనం కోసం ఇఓఎస్-6 ఉపగ్రహాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్షంలో ప్రవేశపెట్టారు. మొత్తం తొమ్మిది ఉపగ్రహాలను రెండు వేర్వేరు కక్ష్యలలో ప్రవేశపెట్టడం ద్వారా ఎక్కడైనా తమ పరిశోధనా సామర్థ్యాన్ని విజయవంతంగా ప్రదర్శిస్తామని చాటిచెప్పారు.

**దేశ వ్యాప్తంగా ఇస్రోకు విస్తృత ప్రచారం:** శ్రీహరికోట నుంచి ప్రయోగించే రాకెట్ల ప్రయోగాల, ఉపగ్రహాల ఉపయోగాల గురించి 2022లో దేశ వ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించారు. విజ్ఞాన మహోత్సవాలతో పాటు యువికా కార్యక్రమంతో యువ వైజ్ఞానిక సదస్సులు ఏర్పాటు చేశారు. ఇస్రో దేశ వ్యాప్తంగా ఆజాద్‌కి అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తోంది. కేవలం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో సరిపెట్టుకోకుండా ఈసారి ఇస్రో కార్యక్రమాలు దేశ వ్యాప్తమయ్యాయి. తిరుపతి ఎస్వి యూనివర్శిటీ, చెన్నై, గుంటూరు ఎస్ఆర్ఎం యూనివర్శిటీ వంటి ప్రముఖ విద్యాలయాల్లోనూ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా దేశంలోని వివిధ కేంద్రాల్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. గవర్నర్లు, ముఖ్యమంత్రులు వంటివారు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఇస్రోకు విస్తృత ప్రచారం కల్పించారు.




**ఎన్నెన్నో పరిశోధనలు:** ఒకవైపు రాకెట్ ప్రయోగాలతో పాటు మరోవైపు పరిశోధనలలోనూ ఇస్రో శాస్త్రవేత్తలు 2022లో యమాబిజీగా గడిపారు. ముఖ్యంగా గగన్‌యాన్ ప్రయోగంపై ముందస్తు పరిశోధనలు, పరీక్షలు జరుగుతూనే ఉన్నాయి. భవిష్యత్‌లో వివిధ గ్రహాల పరిశోధనలకు ఉపగ్రహాలను రూపొందిస్తున్నారు. రన్‌వే ల్యాండింగ్‌కు సిద్ధమవుతున్నారు. పునర్వినియోగ ప్రయోగాలకు శ్రీకారంచుడుతున్నారు.

మొత్తంమీద భారత్ తొలి సౌండింగ్ రాకెట్ ప్రయోగాన్ని జరిపి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సమయాన 2022లో రెట్టించిన ఉత్సాహంతో ఇస్రో దూసుకెళ్లింది. జయహో ఇస్రో.

## మహిళల విద్యపై తాలిబన్ నిబంధనలు..

# లైవ్‌లో డిగ్రీ పట్టాలను చింపిన ప్రొఫెసర్

**కాబూల్, డిసెంబరు 28:** అఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ల ప్రభుత్వం మహిళల హక్కులకు అడుగడుగునా అడ్డుతగులుతోంది. ఇప్పటికే ఉద్యోగినులు, పాఠశాలలకు వెళ్లే బాలికలపై ఆంక్షలు పెట్టిన తాలిబన్లు, కొద్దిరోజుల క్రితం విశ్వవిద్యాలయాల్లో మహిళల ప్రవేశంపై నిషేధం విధించారు. దీనిపై అంతర్జాతీయ స్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై కాబుల్ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక ప్రొఫెసర్ బహిరంగంగా తన నిరసన వ్యక్తంచేశారు. టివి లైవ్‌లో తన డిగ్రీ పట్టాలను చింపేశారు.' ఈ రోజు నుంచి నాకు ఈ డిగ్రీలు అవసరం లేదు. ఎందుకంటే ఈ దేశంలో విద్యకు స్థానం లేదు. నా తల్లులు, సోదరీమణులు చదవలేకపోతే, ఈ విద్యను నేను అంగీకరించను' అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో అక్కడి ప్రభుత్వంలో విధాన సలహాదారుగా పనిచేసిన షబ్నమ్ నాసిమి దీనికి సంబంధించిన దృశ్యాలను ట్వీట్ చేశారు. లైవ్‌లో ఆయన తన పట్టాలను చింపడం ఆశ్చర్యపర్చిందన్నారు. గత యేడాది ఆగస్టులో అఫ్ఘానిస్థాన్‌లో పౌరప్రభుత్వాన్ని కూల్చి తాలిబన్లు అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. తమ విధానాల్లో కఠిన ఆంక్షలు ఉండవని హామీ ఇచ్చిన వారు, తర్వాత ఆ మాట నిలబెట్టుకోవడం లేదు. ఆంక్షలతో మహిళల అభ్యున్నతికి అడ్డుతగులుతున్నారు. వారం క్రితం వారిని విశ్వవిద్యాలయ స్థాయి విద్యకు దూరం చేస్తూ అక్కడి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీనిపై స్థానికంగా, అంతర్జాతీయంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



# టిక్‌టాక్ యాప్‌పై అమెరికా నిషేధం!

**వాషింగ్టన్, డిసెంబరు 28:** భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందంటూ అమెరికా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో టిక్‌టాక్‌ను బ్యాన్ చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే నిషేధం దేశం మొత్తం కాకుండా కేవలం అమెరికా ప్రభుత్వ డివైజ్‌లలో వినియోగించకూడదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అందుకు సంబంధించి మార్గదర్శకాల్ని విడుదల చేసింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు టిక్‌టాక్ వినియోగించే అవకాశం కోల్పోనున్నారు. చైనా దేశం బైట్ డ్యాన్స్ సంస్థకు చెందిన టిక్‌టాక్ వినియోగించడంతో సెక్యూరిటీ సమస్యలు ఉత్పన్నమవుతాయని అమెరికా ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేసింది. ముందస్తు చర్యల్లో భాగంగా అమెరికా కాంగ్రెస్‌లో హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్ టిక్ టాక్‌ను వినియోగించకుండా నిషేధం విధిస్తూ హౌస్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చట్టసభ సభ్యులు, ఇతర సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే వారు టిక్ టాక్‌ను వినియోగించేందుకు అనువుగా ఉండే అన్నీ డివైజ్‌లలో యాప్‌ను డిలీట్ చేయాలని కోరారు. ఇప్పటికే గత వారం టిక్ టాక్ యాప్ సాయంతో అమెరికన్లు, ఇతర అంతర్గత సమాచారాన్ని ట్రాక్ చేస్తుందని 19 రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నమెంట్‌కు చెందిన డివైజ్‌లలో మాత్రమే యాప్‌ను వినియోగించకుండా తాత్కాలికంగా బ్లాక్ చేశాయి.

కొద్ది రోజుల క్రితం అమెరికా ప్రభుత్వం సెప్టెంబరు 30, 2023 వరకు ఫెడరల్ గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్ విభాగాల నిర్వహణ కోసం 1.66 లక్షల కోట్ల డాలర్ల నిధులు విడుదల చేసేందుకు ఆమోదించింది. దీంతో పాటు టిక్ టాక్‌పై నిషేధం విధించాలని నిర్ణయం తీసుకుంది. సంబంధిత ఫైల్స్ మీద దేశాధ్యక్షుడు జోబైడెన్ సంతకం చేస్తే నిషేధం వెంటనే అమల్లోకి రానుంది.

# జమ్మూకాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ ముగ్గురు ఉగ్రవాదులు మృతి

**శ్రీనగర్, డిసెంబరు 28:** జమ్మూకశ్మీర్‌లోని సిద్రాలో బుధవారం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భారత జవాన్లు మట్టుబెట్టారు. సంజ్‌తీర్థి-సిద్రా రహదారిపై వెళ్తున్న ట్రక్కులో ఉగ్రవాదులు దాక్కున్నారని జమ్మూకశ్మీర్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు భద్రతా బలగాలను రంగంలోకి దింపాయి. ట్రక్కును అడ్డుకొని తనిఖీలు చేస్తుండగా, డ్రైవర్ పారిపోగా, అందులో దాక్కున్న ఉగ్రవాదులు సిబ్బందిపై కాల్పులు జరిపారు. వెంటనే సైనిక బలగాలు టెర్రరిస్టులపై ఎదురుకాల్పులు జరిపాయి. ఉదయం 7.30 గంటలకు కాల్పులు జరిగాయని, ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారని అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ముఖేష్ సింగ్ తెలిపారు. ఎన్‌కౌంటర్ స్థలంలో నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకి చెందిన ఒక కోడెడ్ షీట్, ఒక లెటర్ ప్యాడ్ పేజీ కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా జమ్మూకశ్మీర్‌లోని ఉదంపూర్ జిల్లాలో 15 కిలోల ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌ను బలగాలు పసిగట్టి నిర్వీర్యం చేసిన తర్వాత ఎన్‌కౌంటర్ జరిగింది.



# యుపిలో ఐదుగురి సజీవదహనం

**మవు, డిసెంబర్ 28:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని మవు జిల్లాలో విషాద సంఘటన జరిగింది. ఇంట్లో మంటలు చెలరేగడంతో ఓ కుటుంబానికి చెందిన ఐదుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో ఓ మహిళ, పురుషుడు, ముగ్గురు చిన్నారులున్నారు. మవు జిల్లా షాపూర్ గ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లోని స్టవ్ నుంచి మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టు మార్టం కోసం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌కుమార్ మృతులకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

# చైనాలో పొగమంచు 200కుపైగా వాహనాలు ఢీ

**బీజింగ్, డిసెంబర్ 28:** చైనాలోని జెంగ్‌జువా నగరంలో పొగమంచు కారణంగా భారీ ప్రమాదం జరిగింది. నగరంలోని ఓ వంతెనపై బుధవారం ఉదయం 200కుపైగా కార్లు, ఇతర వాహనాలు ఒకదానికికొకటి ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో పలువురు గాయపడగా,వారిలో ఒకరు మృతి చెందారు. మిగతావారిని స్థానిక ఆస్పత్రులకు తరలించినట్లు చైనా అధికారిక మీడియా తెలిపింది. ఘటనా స్థలానికి పదుల సంఖ్యలో అగ్నిమాపక యంత్రాలు, రెస్క్యూ సిబ్బంది చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపింది. హెనాన్ ప్రావిన్స్ కొన్ని రోజులుగా మంచు గుప్పిట్లో మునిగిపోయింది. ఉదయంవేళ పొగమంచుతో దారి కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం జెంగ్‌జువా నగరంలో జెంగ్‌జిన్ హువాంగే వంతెన ప్రాంతాన్ని పొగమంచు తీవ్రంగా కప్పేసింది. దాంతో ముందున్న వాహనాలు కనిపించక వందల సంఖ్యలో వాహనాలు ఒకదానికొకటి ఢీకొట్టుకున్నట్లు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. ఈ ఘటనతో రోడ్డుపై 400 వరకూ వాహనాలు ఇరుక్కుపోయాయని తెలిపింది. కార్లు, ట్రక్కులు ఒకదానిపై ఒకటి పేరుకుపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. మంచు ప్రభావంతో వంతెనపై భయానక పరిస్థితి ఏర్పడిందని కొందరు వాహనదారులు వాపోయారు.

# వ్యక్తిగత అంశాలు కాదు..ప్రజా సమస్యలపై పోరాడాలి

**హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి**

**రాష్ట్రంలో, దేశంలో విపత్కర పరిస్థితులు**

**దేశ భద్రతను పట్టించుకోని బిజెపి..**

**దోచుకోవడానికే బిఆర్ఎస్ పార్టీ**

**జోడో యాత్ర అడ్డుకొనేందుకు కొవిడ్ పేరుతో కుట్ర**

**టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

**గాంధీభవన్‌లో ఘనంగా 138వ కాంగ్రెస్ ఆవిర్భావ వినోత్సవం**



బుధవారం గాంధీభవన్‌లో 138వ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంలో పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేస్తున్న నేతలు

**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** వ్యక్తిగత అంశాలపై చర్చ పెట్టకుండా ప్రజల సమస్యలపై పోరాడేందుకు ముందుకు రావాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. మనకున్న చిన్న చిన్న సమస్యల కంటే ప్రజల సమస్యలు పెద్దదని రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్, మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, బలరాం నాయక్, సంబాని చంద్రశేఖర్, పొన్నం ప్రభాకర్, మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్, సంగిశెట్టి జగదీష్, రోహిన్‌రెడ్డి, సమీర్ ఉల్లా, మెట్టు సాయికుమార్, నూతి శ్రీకాంత్, సునీతరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన తరువాత పార్టీ శ్రేణులను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంల విపత్కర పరిస్థితులు నెలకొన్నాయన్నారు. తెలంగాణ కెసిఆర్ చేతిలో బందీ అయిందన్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడం అయిందన్నారు. కుటుంబ సభ్యు లు పెరిగారన్నారు. వారి ఆశలు, ఆకలి పెరిగాయన్నారు. అందుకే బిఆర్ఎస్ పేరుతో జాతీయస్థాయిలో దోచుకోవడానికి కెసిఆర్ సిద్ధమయ్యారు. పార్టీ ఆఫీసుకోసం మూడురోజులు ఢిల్లీలో ఉన్న కెసిఆర్ ఏపి విభజన చట్టం ద్వారా మనకు హక్కుగా దక్కాల్సి ప్రాజెక్టుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదన్నారు. ఇటువంటి పరిస్థితులు నుంచి రాష్ట్రాన్ని రక్షించేందుకు జనవరి 26 నుంచి నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పాల్గొనాలని, ప్రతి గుండెను, ప్రతి తండాను తట్టి బిజెపి,కెసిఆర్‌ల ప్రజా వ్యతిరేక విధానాలను వివరించాలను వివరించాలని రేవంత్‌రెడ్డి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. స్వతంత్ర ఉద్యమం నుంచి నేటి వరకు వ్యక్తుల ప్రయోజనం కంటే దేశ ప్రయోజనమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు.దేశంలో కోసం చాలా మంది కాంగ్రెస్‌నేతలు ప్రాణాలు వదిలారన్నారు. అనాటినుంచి దేశసమగ్రతను కాంగ్రెస్ కాపాడుతూ వచ్చిందన్నారు. దేశ సమగ్రతను ప్రజల కోసం, దేశం అభ్యున్నతికి రాజీవ్‌గాంధీ ఎంతో కృషి చేశారన్నారు. ప్రపంచ దేశాల ముందు శక్తి వంతమైన దేశంగా భారత్‌ను నిలబెట్టారన్నారు. భర్తను కోల్పోయి పుటెట్టడు దు:ఖంలో ఉన్న కూడా తన బాధ్యతను మరవకుండా సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహించారు సోనియాగాంధీ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వాలు ఉపాధిహామి, విద్యాహక్కు, సమాచార హక్కు చట్టాల వంటి విప్లవత్మాకమైన చట్టాలను తీసుకువచ్చాయన్నారు. మహిళా సాధికారితకోసం కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు అడ్డుపడింది బిజెపి అని ఆరోపించారు. జానారెడ్డి పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్న 2011లో స్థానిక సంస్థల్లో మహిళల రిజర్వేషన్‌ను 50శాతానికి పెంచిందన్నారు. తెలంగాణ చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం ఉందంటే అది కాంగ్రెస్ హయాంలో తీసుకున్న నిర్ణయం అన్నారు.

దేశ భద్రతను పట్టించుకోకుండా బిజెపి ప్రభుత్వాలు కూల్చడం పనిగా పెట్టుకుందని మండి పడ్డారు. దేశానికి పొంచి ఉన్న ముప్పు నుంచి కాపాడేందుకు రాహుల్ గాంధీ పాదయాత్రయాత్ర చేపట్టారన్నారు. తెలంగాణ 375కిలోమీటర్ల రాహుల్ పాదయాత్ర చేశారన్నారు చార్మినార్‌లో జెండా ఎగరేసి తెలంగాణ ప్రజలకు సంపూర్ణం నమ్మకాన్ని కలిగించారు. మహాత్ముడి స్ఫూర్తితో ఆయన పాదయాత్ర కొనసాగిస్తున్నారు. కోవిడ్ పేరుతో రాహుల్‌గాంధీ జోడో యాత్రను ఆపాలని కుట్రచేస్తున్నారు. ఈ అంశంలో నేను అప్పుడే స్పందించానని అన్నారు. ప్రధాని, హోం మంత్రి కార్యక్రమంలో కోవిడ్ నిబంధనలు పాటించడం లేదని ప్రశ్నిస్తే సమాధానం లేదన్నారు.

## రైతు బంధులో రూ.607.32 కోట్లు జమ

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుత యాసంగి సీజనుకు సంబంధించి 10వ విడత రైతు బంధు నిధులు విడదలయ్యాయి. ఈ పథకం కింద తొలి రోజు బుధవారం రాష్ట్రంలోని 21,02,822 మంది రైతులకు 607.32 కోట్ల రూపాయలు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది. తొలి రోజు ఒక ఎకరం భూమి ఉన్న రైతులకు వీటిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపింది. మొత్తంగా ఈ యాసంగి సీజనులో 70.54 లక్షల మంది రైతులకు ఎకరానికి 5 వేల రూపాయల చొప్పున మొత్తం 7,676.61 కోట్ల రూపాయలను పంపిణీ చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. కాగా గత తొమ్మిది విడతల్లో 57,882 కోట్ల రూపాయలు రైతు బంధు కిం జమ చేయగా, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న 10వ విడతతో కలిపితే మొత్తం 65,559.28 కోట్ల రూపాయలకు చేరనుంది.

## టిఎస్ అధికారుల సీనియార్టీని ఎపి ఎలా నిర్ణయిస్తుంది?

**తెలంగాణ హైకోర్టు వ్యాఖ్య**

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అధికారుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాత్కలిక సీనియార్టీ జాబితాను ఎలా రూపొందించగలదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఎపి పునర్విభజన చట్టం 2014లో పేర్కొన్న తెలంగాణలోని ఉమ్మడి సంస్థకు చెందిన అసిస్టెంట్ డైరక్టర్ పోస్టుల క్యాడర్‌లో సీనియారిటీ జాబితాను సిద్ధం చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మెమో జారీచేసింది. ఈ మెమోపై మహబూబ్‌నగర్ జిల్లా ఇన్సూరెన్స్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ డైరక్టర్ పిసునీతాబాయి సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటీషన్‌దాఖలుచేశారు. దీనిపై చీఫ్‌జస్టిస్‌ఉజ్వల్ భూయాన్, జస్టిస్ భాస్కర్‌రెడ్డిలతో కూడినడివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా బుధవారం విచారణ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర అధికారుల కోసం ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వంతాత్కాలిక సీనియార్టీ జాబితాను ఏవిధంగా రూపొందించ గల దని ఆ రాష్ట్ర న్యాయవాదిని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. పిటీషనర్ లేవనెత్తిన సమస్యను నిశతంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో పనిచేస్తున్న అసిస్టెంట్ డైరక్టర్ క్యాడర్‌లో అంతర్ రాష్ట్ర సీనియారిటీని నిర్ణయించే విషయంలో ధర్మాసనానికి సహకరించాలని తెలంగాణ అడ్వకేట్ జనరల్‌ను ఆదేశించింది. మెటీరియల్ పేపర్‌తోపాటు, రిట్‌పిటీషన్ కాపీని తెలంగాణ అడ్వకేట్ జనరల్‌కు అంద చేయాలని రిజిస్ట్రీని ఆదేశిస్తూ ధర్మాసనం ఈ కేసును జనవరి 19వ తేదీకి వాయిదా వేసింది.

## హాస్టల్ వార్డెన్ పోస్టులకు మారిన విద్యార్హతలు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ హాస్టళ్ల వార్డెన్ పోస్టులకు సంబంధించి నిరుద్యోగుల ఆశలపై ఆ శాఖ అధికారులు నీళ్లు చల్లారు. అధికారులు అర్థంతరంగా తీసుకున్న అసంబద్ధ నిర్ణయంతో పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కోల్పోవాల్సి వచ్చింది. వార్డెన్ పోస్టుల భర్తీ విషయంలో ఇప్పటి వరకూ ఉన్న అర్హతలను అధికారులు మార్చి మరిన్ని నిబంధనలు విధించారు. దీంతో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం అవుతున్నాయి. నాలుగేళ్ల క్రితం జారీ చేసిన ఉద్యోగ ప్రకటనలో పేర్కొన్న అర్హతలకు తాజాగా ఇచ్చిన ప్రకటనలో వెల్లడించిన వాటికి సంబంధం లేకుండా పోయింది. విద్యార్హతల్లో మార్పుల విషయాన్ని గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ముందస్తుగా ప్రకటించకపోవడంతో పాటు, అసలు ఎందుకు మార్చాల్సి వచ్చిందనేది విమర్శలకు తావిస్తోంది. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో 581 గ్రేడ్-2 వార్డెన్ పోస్టులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ మూడు రోజుల క్రితం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఉద్యోగాలు దరఖాస్తు చేసుకునేందుకు డిగ్రీతో పాటుగా బిఇడి తప్పనిసరని విద్యార్హతల్లో స్పష్టం చేసింది. అయితే గిరిజన సంక్షేమ శాఖలో గ్రేడ్-2 పోస్టుల విద్యార్హత విషయంలో అధికారులు మార్పు తీసుకొచ్చారు. 2018లో గరిజన సంక్షేమ శాఖ జివో 45 నెంబరు ప్రకారం గ్రేడ్-2 వార్డెన్ పోస్టులకు విద్యార్హతకు సంబంధించి డిగ్రీతో పాటుగా, డీఈడి లేదా బీఈడి అర్హత కలిగిన అభ్యర్థులు అర్హులు. అయితే తాజాగా ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో డిగ్రీతో పాటు, బీఈడి తప్పనిసరి ఉండాలని నిబంధన తీసుకొచ్చింది. దీంతో డీఈడి చేసిన అభ్యర్థులు ఈ వార్డెన్ పోస్టులకు అనర్హులు అవుతున్నట్లు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న మాదిరిగా జివో నంబరు 45 ప్రకారం సంక్షేమ హాస్టళ్ల గ్రేడ్ -2 వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్సీ గురుకులాల్లో మహిళా ఫ్యాకల్టీకై దరఖాస్తులు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల లా మరియు పిజి సెంటర్‌లో మహిళా గెస్ట్ ఫ్యాకల్టీ, పూర్తి సమయం నిమిత్తం దరఖాస్తులను అహ్వానిస్తోంది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో లెక్చరర్ కోసం అర్హత, అనుభవం కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నాయని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ వెల్లడించింది. పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, ఎన్విరాన్‌మెంట్ లా/లీగల్ లాంగ్వేజ్ రైటింగ్‌లోను, అలాగే హిస్టరీ, హిస్టరీ ఆఫ్ కోర్టులు, బిఎ (ఎల్ఎల్‌బి) 5 సంవత్సరాల విద్యార్థులకు బోధన, పిజిలో ఫిజికల్ క్రెమిస్ట్రీ సబ్జెక్టును గెస్ట్ ఫ్యాకల్టీగా బోధించేందుకు ఫిజికల్ కెమిస్ట్రీ లెక్చరర్, పూర్తి సమయం లెక్చరర్ కోసందరఖాస్తులు చేసుకోవాలని తెలిపింది. పూర్తి సమయం లెక్చరర్లకు 32,500రూపాయలు, లైబ్రేరియన్ పోస్టుకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వబడుతుందని వెల్లడించింది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ రెజ్యూమ్‌ను ప్రిన్సిపాల్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల లా కాలేజీకి పంపాలని, అలాగే హైదరాబాద్, చైతన్యపురిలోని పిజి సెంటర్ లేదా ఈ మెయిల్‌లో పంపవచ్చని పేర్కొంది. మరిన్ని వివరాలకు 9603617134 నెంబరులో సంప్రదించవచ్చని గురుకుల విద్యాలయాల సంస్థ తెలియచేసింది.

## గీత కార్మికులందరికి ప్రమాద నివారణకు రక్షణ చర్యలు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గీత కార్మికులందరికి ప్రమాద నివారణకు రక్షణ చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంకోరింది. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘంరాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.రమణ అధ్యక్షతన జరిగింది. సమావేశం అనంతరం కార్యవర్గ సభ్యులంతా రాష్ట్ర ఎక్సైజ్, యువజన సర్వీసుల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహం పెట్టడానికి తీసుకున్న నిర్ణయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. జీవో 560 ప్రకారం సొసైటీలకు 5ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని, కోటివ రాల పథకంలో ఇచ్చిన భూములకు నీటి వసతి కల్పించి తాటి, ఈత ఖర్జూర జీనుగు మొక్కలను ఇవ్వాలని కోరింది. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర సభ్యులు ఎ.గోవింద్, వి.వెంకట నర్సయ్య బూడిద గోపి, ఎస్.రమేశ్‌గౌడ్, గౌని వెంకన్న, బాల్నే వెంకట మల్లయ్య,బోలగాని జయరాములు,బండకింద అరుణ్, అంజయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన 12 మంది ఎమ్మెల్యేలపైనే విచారణ జరిపించాలని సిబిఐని కోరుతాం: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కొనుగోలు వ్యవహారంలో ఉన్న నలుగురు ఎమ్మెల్యేల్లో ముగ్గురు పార్టీ మారిన వారేనని, పార్టీ మారిన వారిలో బిఆర్ఎస్‌లో మంచి పదవులు ఇచ్చారని, ఇదీ అవినీతి కిందకే వస్తుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఎమ్మెల్యేల ఎర ఇన్ కంప్లీట్ కేసు అందకే 2018లో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన 12 మంది ఎమ్మెల్యేలను విచారించాలని సిబిఐని కోరతామన్నారు. రాజకీయ అవసరాల దర్యాప్తు సంస్థలను బిఆర్ఎస్, బిజెపిలు వాడుకుంటున్నాయన్నారు. ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిట్ విచారణ అనగానే బిఆర్ఎస్, సిబిఐ విచారణ అనగానే బిజెపి నేతలు సంబర పడిపోతున్నారన్నారు. కానీ అసలు విచారణ పద్దతి కాదని రేవంత్ వ్యాఖ్యానించారు.

ఎమ్మెల్యేలకు ఎర కేసు విచారణను సిబిఐకి అప్పగించిన నేప థ్యంలో కాంగ్రెస్ తరుపున కూడా వినతి పత్రం అందజే స్తామన్నారు. ఎమ్మెల్యేలకు ఎర కేసులో రెండు కోణాల్లో చూడాలి. బిఆర్ఎస్, బిజెపి రెండింటిని బాధితులుగా చూపిస్తున్నారు. అలాంటప్పుడు దోషి ఎవరు? నేరం జరిగిందన్నారు కానీ విచారణ మేమే చెప్తామని బిఆర్ఎస్ చెప్పడం ద్వారా ఆ పార్టీలోపం బయటపడిందన్నారు. నేరం జరగలేదంటూనే సిబిఐ విచారణ కోరడంతో బిజెపి లోపం వెల్లడైందన్నారు.

రాజకీయ అవసరాలకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారన్నారు. ఈ కేసులో కాంగ్రెస్ ఇంప్లీడ్ పిటిషన్ వేయాలా? వద్దా అనే దానిపై చర్చిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన 12 మంది ఎమ్మెల్యేలనూ విచారించాలని సిబిఐని కోరతామన్నారు.

## నవజాత శిశువులు తారుమారు

**ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యంతో బాధితుల ఆందోళన, డిఎన్ఎ పరీక్షల అనంతరం కుటుంబాలకు అప్పగింత!**





నవజాత శిశువు, మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రివద్ద ఆందోళన నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

**ప్రభాతవార్త : ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** బాలింతకు తన బిడ్డను కాకుండా మరో శిశువును ఇవ్వడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడిన ఘటన మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మంగళవారం రాత్రి జరిగింది. చెన్నూరు మండలానికి చెందిన ఓ గర్భిణీ ప్రసవం కోసం ఇటీవల ఆసుపత్రికి రాగా విధుల్లో ఉన్న వైద్యురాలు మంగళవారం రాత్రి శస్త్ర చికిత్స చేసింది. కొద్ది నిమిషాల తేడాతో మరో గర్భిణీకి సైతం చేయగా ఒకరికి ఆడ, మరొకరికి మగ బిడ్డ జన్మించారు. ఆడ శిశువును ఇవ్వాల్సిన చెన్నూరు మండల బాధిత బంధువులకు మగ శిశువును ఇవ్వడంతో ఆందోళన మొదలైంది. బాదిత కుటుం బసభ్యులను సముదాయించినా వినకపోవడం, వారు మగశిశువును ఇవ్వకపోవడంతో ఆసుపత్రిలో ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. చివరకు బాధిత తల్లి తనకు ఆడ శిశువే జన్మించిందని చెప్పినా నిర్లక్ష్యంగా ఎలా వ్యవహరిస్తారంటూ ప్రశ్నించారు. వైద్యురాలిని వివరణ కోరగా సిబ్బందికి వివరాలు తెలిపి సరిగ్గానే శిశువును ఇచ్చి పంపించామని, వారి తొందరపాటుతో ఇలా జరిగిందంటూ చెప్పారు. తల్లికి ముందే శిశువును చూపించినట్లు తెలిపారు. ఆమె సానుకూలంగా ఉన్నా కుటుంబసభ్యులు ఇబ్బంది పెడుతున్నారంటూ వివరించారు. కాగా ఆసుపత్రి పర్యవేక్షణాధికారి హరిశ్చంద్రారెడ్డిని వివరణ కోరగా పోలీసులకు సమాచారం ఇచ్చామని, బాధిత బాలింతలు చెబుతున్నా వినడంలేదని, పూర్తి నిర్ధారణ అయ్యే వరకు ఇద్దరిని శిశుసంక్షేమశాఖకు అప్పగిస్తామని చెప్పారు. డిఎన్ఎ పరీక్షతోనే నిర్ధారణ కానుండగా ఫలితం వచ్చేందుకు మాత్రం పక్షం రోజుల సమయం పట్టే అవకాశం ఉందన్నారు.

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లను వెంటనే తొలగించాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి**

ఆసుపత్రిలో శిశువులను వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన డాక్టర్లను విధుల నుంచి తొలగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి బాధితులతో మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బాధితులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటపల్లి మండలంలోని రొయ్యలపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ ప్రసవం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారని, ఆపరేషన్ ద్వారా పండంటి మగ బిడ్డకి జన్మనిచ్చిందన్నారు. టిటి ఇంజక్షన్ వేయించుకుని వచ్చిన తర్వాత మీకు బాబు కాదు ఆడపాప పుట్టిందని చెప్పి,ఆ మగ బాబును తిరిగి ఇవ్వండి అని బెదిరించారని పేర్కొన్నారు. తల్లి బిడ్డలను వేరుచేసే నిర్లక్ష్యపు డాక్టర్లపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోమాస ప్రకాష్, దుంపల రంజిత్ కుమార్, జిల్లాకమిటి సభ్యులు ఎర్మ పున్నం, తెలంగాణ ఆదివాసి గిరిజన సం ఘం జిల్లా కార్యదర్శి, బంధువులు పాల్గొన్నారు. ఏది ఏమైనప్పటికిని బాలింతలకు పిల్లలు వేరవడం వారిని శిశుసంక్షేమ శాఖకు అప్పగించడం అక్కడ కనిపించే హృదయ విదారక సన్నివేశం, డిఎన్ఏ పరీక్షలు అయ్యేవరకు వేచిచూడడం తప్ప వేరే పరిష్కారం కనిపించడం లేదు.

## ఎస్‌బిఐ న్యూ ఇయర్ ఆఫర్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరం సందర్భంగా ఎస్‌బిఐ తన ఖాతా దారులకు సరికొత్త ఆఫర్లను ప్రకటించింది. వివిధ రుణాలు తీసుకునే వారి కోసం పలు చార్జీలను మాఫీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్, కారు లోన్ వంటి వాటిపై బ్యాంకు ప్రాసెసింగ్ ఫీజును రద్దు చేసింది. ఇక నుండి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండానే రుణం తీసుకోవచ్చని తాజాగా ప్రకటించింది. ఎస్‌బిఐకు చెందిన యానో యాప్ ద్వారా ఖాతాదారులు రుణం కోసం దరఖాస్తు చేసుకుంటే ప్రాసెసింగ్ ఫీజు ఉండదని తెలిపింది. అలాగే పర్సనల్ లోన్ తీసుకునే వారికి లక్ష రూపాయలకు 1,889 రూపాయలు, గోల్డ్ లోన్ తీసుకుంటే 3,161 రూపాయలు చొప్పున ప్రారంభంలో ఇఎంఐ కట్టాల్సి వస్తుంది. ఇక కారు లోన్ అయితే లక్ష రూపాయలకు 1.586 రూపాయల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. హోమ్ లోన్ తీసుకోవాలనుకునే వారికి కూడా జనవరి 31వ తేదీ వరకూ ప్రాసెసింగ్ ఫీజును మాఫీ చేసింది.

## సర్పంచ్‌లను ఉరికంబం ఎక్కిస్తున్న సిఎం దొర

**కేంద్ర నిధులను దొంగచాటుగా కాజేయడం సిగ్గుచేటు**

**వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** అమ్మపెట్టదు, అడుక్కు తిననివ్వదు అన్నట్లుగా ఉంది మన కల్వకుంట్ల కమిషన్‌రావు తీరు అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పంచాయతీలకు ఎలాగు నిధులు ఇవ్వడం లేదు, అటు కేంద్ర నుంచి వచ్చిన పదోపరకో సైతం దక్కినివ్వరన్నారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలంటారు కానీ మన రాష్ట్రంలో ఆ కొమ్మలకే సర్పంచులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో సర్పంచ్‌లు అప్పులు తెచ్చి, పనులు చేపిస్తే, గ్రామ పంచాయతీలకు అవార్డులు వస్తున్నాయన్నారు. రివార్డులు తీసుకుంటున్న కెసిఆర్ దొర బిల్లులు మాత్రం చెల్లించడం లేదన్నారు. ఒక్కో సర్పంచ్‌కి రూ.5లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఎగనామం పెట్టారన్నారు. కార్మికుల జీతాలు చెల్లించలేక, పంచాయతీ ఆఫీసుల కరెంటు బిల్లులు కట్టలేక, ట్రాక్టర్ల ఈఎంఐలు, డీజిల్ ఖర్చులు భరించలేక మహిళా సర్పంచులు మెడలో తాళి బొట్టు అమ్మి అప్పులు కడుతున్నారన్నారు. మరి అప్పులు పట్టక, అవమానం, భరించలేక ఇప్పటికే 11 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అయినా కెసిఆర్ స్పందించడం లేదన్నారు. బిల్లులు చెల్లించరు, పంచాయతీలు మాత్రమే ఖాళీ మందు బాటిళ్ల అమ్ముకుని ఆదాయం తెచ్చుకోవాలంటడు. ఇదేనా బంగారు తెలంగాణ అంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చే నిధులు దొంగచాటున దోచేస్తున్న కెసిఆర్‌కు ఆసిఫాబాద్ జిల్లాలో 18 మంది సర్పంచ్‌లు మూకుమ్మడిగా రాజీనామా చేసి కెసిఆర్ చెంప చెళ్లుమనిపించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే చైతన్యం రావాలన్నారు. సర్పంచ్‌లకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అండగా ఉంటుందన్నారు.

## సర్పంచ్‌లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్**



**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** సర్పంచ్‌లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌కి సంబందించిన సర్పంచ్‌లు నిధులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. స్థానికసంస్థలకు ప్రతినెల రూ.250 కోట్ల రూపాయలు విడుదల చేయాల్సి ఉండగా అలాచేయడం లేదన్నారు. ప్రభుత్వం స్థానికసంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. సర్పంచ్‌లకు తెలియకుండా రూ.35వేలకోట్ల రూపాయలను డిజిటల్‌కీ ద్వారా ప్రభుత్వ ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. సర్పంచ్‌లు లేకుండా ప్రభుత్వ పాలన నడుస్తుందా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ తీరు వల్ల సర్పంచ్‌లు రోడ్డు ఎక్కారన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-12

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్28:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి.బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 12 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,324పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతి చెందినవారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5580 మందికి కరోనాపరీక్షలునిర్వహించారు.ఇప్పటివరకురాష్ట్రంలో 3,82,51,187 మందికి కరోనాపరీక్షలు నిర్వహించారు.ఇప్పటివరకు కరోనానుంచి 8,37,142మంది కోలుకోగా (99.50శాతం)బుధవారం ఆరుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 71కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 8 మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# తెలంగాణలో బిజెపి ఆటలు సాగవు

**కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్**





బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో మొట్టమొదటి బిఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్, హాజరైన కార్యకర్తలు

**హుస్నాబాద్,డిసెంబరు28,ప్రభాతవార్త:** ప్రతీ మనిషికి తిండిపెట్టే రైతన్నకు సాగుకోసం సమృద్ధిగా నీళ్ళు అందించాం, సాగుకోసం పైసలిచ్చి తోడ్పాటునిచ్చాం ఇక భారతీయ జనతాపార్టీ ఆడుతున్న ఆటలు ఏమాత్రం సాగబోవని హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మొదటిసారిగా నియోజకవర్గస్థాయిలో నిర్వహిం చారు.రైతాంగంతో పాటు తెలంగాణ ప్రజలకు సంక్షేమం కోసం పాటుపడుతున్న క్రమంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, వితంతు,వికలాంగ,వృద్ధాప్యపించన్లు,ఆసరా తదితర సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని సతీష్‌కుమార్ వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్,పార్టీ జిల్లా అధ్యక్షుడు ,ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలు హాజరై మాట్లాడుతూ వెనుకబడ్డ హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కే దగ్గుతుందని,రైతుబంధు ద్వార నియోజకవర్గంలోని రైతులకు 520కోట్లు జమచేయడం జరుగుతుందన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా రైతు భీమా ద్వార 63 మంది రైతు కుటుంబాలకు రైతు బీమాను అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 48వేల మందికి ఆసరా ఫించన్లు అందిస్తున్నామని,కరెంటు సమస్యలు ఉన్న ప్రాంతాలలో 13 సబ్‌స్టేషన్లు మంజూరు చేసుకున్నామన్నారు.విద్యకు దూరంగా ఉన్న హుస్నాబాద్ ప్రాంతం నేడు ఎడ్యుకేషన్‌హబ్‌గా మారిందన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వ విషాయానికి వస్తే ప్రధాన మంత్రి మోడీ అధికారంలోకి వస్తే నల్లాధనాన్ని వెనక్కి తీసుకువచ్చి ప్రతీ ఒక్కరి అకౌంట్‌లో 15లక్షలు వేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణరావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసులక్ష్మన్‌రావు,పాతూరి సుధాకర్‌రెడ్డి,జడ్పి చైర్మెన్ సుధీర్‌కుమార్,సిద్దిపేట జిల్లా వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి,హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మెన్ అయిలని అనితశ్రీనివాస్‌రెడ్డి,వివిధమండలాల ఎంపిపిలు మాలోతు లక్ష్మిభీలునాయక్,కొక్కుల కీర్తిసురేష్, జడ్పిటిసిలు భూక్య మంగశ్రీనివాస్,శ్యామలతో పాటు కౌన్సిలర్లు పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**క్షీర లక్ష పుష్పార్చనలో పాల్గొన్న ఎమ్మెల్యే**

హుస్నాబాద్ పట్టణంలోని మరగత శివాలయంలో బుదవారం రోజున క్షీరా లక్ష పుష్పార్చన కార్యక్రమం తోగుట ఆశ్రమ పీఠాధి పతి మాదవానంద స్వామి చేతుల మీదుగా వైభవంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్,టిటిడి బోర్డు మెంబర్ మురంశెట్టి రాములు,జిల్లా వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సి పల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్నలు హాజరై ప్రత్యేక పసూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్త పల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీలు, సర్పంచ్‌ల సమస్యలపై**

## జనవరి 2న ఇందిరా పార్కువద్ద ధర్నా

**రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ సిద్దేశ్వర్**

**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్థానిక సంస్థలు, గ్రామంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుంది రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ సిద్దేశ్వర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇచ్చిన రూ.35వేల కోట్ల రూపాయల నిధులను దొంగచాటున వేరే అకౌంట్‌లకు బదిలీ చేసిందన్నారు. గ్రామంచాయతీలకు ప్రతినెల స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి మౌలిక సదుపాయాల కల్పనకు జీత భత్యాలకు, అత్యవసరాల గురించి విడుదల చేయాల్సిన రూ.250కోట్ల రూపాయలను ఏడు నెలలుగా నిలిపివేయడంతో గ్రామపంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఈ పరిస్థితులలో గ్రామపంచాయతీల సమస్యల పరిష్కారానికి సర్పంచ్‌ల హక్కుల సాధన కోసం టిపిసిసి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జనవరి 2వ తేదిన ఇందిరాపార్కు వద్ద భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలనిపార్టీ నిర్ణ యించింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జెఎన్‌టియులో విద్యార్థిని ఆత్మహత్య..



**హైదరా బాద్ (మూసాపేట), డిసెంబర్ 28, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి జెఎన్‌టి యూహెచ్ విశ్వవిద్యాలయంలో ఓ విద్యార్థిని భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లాకు చెందిన మేఘనారెడ్డి (21) జెఎన్‌టియూ కళాశాలలో బీటెక్ 4వ సంవత్సరం చదువుతుంది. మానసిక స్థితి కోల్పోయి తాను ఉంటున్న హాస్టల్ మూడో భవనంపై నుంచి దూకి కిందపడిపోయింది. దీంతో తీవ్ర గాయాలు కావడంతో స్థానికుల సాయంతో పోలీసులు సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెం దినట్లు పోలీసులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## చలపతిరావుకు కన్నీటి వీడ్కోలు

**హైదరాబాద్, డిసెంబర్ 28:** సీనియర్ నటుడు చలపతిరావు అంత్యక్రియలు ముగిశాయి. బుధవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానం విద్యుత్ దహనవాటిక వద్ద ఆయన కమారుడు రవిబాబు, కుటుంబసభ్యుల సమక్షంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అంత్యక్రియలకు మంచు మనోజ్, దగ్గుబాటి సురేశ్‌బాబు, బండ్ల గణేశ్, బోయపాటి శ్రీను, శ్రీవాస్, బి,గోపాల్, రఘుబాబు, కాశీవిశ్వనాథ్, తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కాలనీలోని తననివాసంలో శనివారం రాత్రి చలపతిరావు గుండెపోటుతో మరణించారు. అమెరికాలోస్థిరపడిన ఆయన కుమార్తెలు శ్రీదేవి, మాలిని హైదరాబాద్ చేరుకున్న అనంతరం అంత్యక్రియలు పూర్తి చేశారు.

## బాబు సభలో తొక్కిసలాట

≫ 7మంది మృతిచెందగా పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరికొందరికి ఊపిరి ఆడకపోవడం నడ్డిరోడ్డుపై అపస్మారక స్థితిలో పడిపోవడంతో పక్కనే ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్ళి చికిత్స చేయిస్తున్నారు. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే పెద్దఎత్తున జనాలు తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ప్రసంగాన్ని వీక్షించే నేపధ్యంలో ఒకరినొకరు తోపులాటలో ఈ దుర్ఘటన జరిగింది. రాత్రి సమయం కావడంతో ఒక్కసారి చోటుచేసుకున్న



ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న చంద్రబాబు నాయుడు

తోపులాటలో కొంతమంది మురిగికాలువలో పడిపోవడం, మరొకొందరు తొక్కిసలాటలో పడిపోవడంతో అగస్మాత్తుగా జరిగిన జరిగిన ఈ సంఘటనతో ఎక్కడ ఏమిజరుగుతుందోనని ప్రజలు బీతిల్లిపోయారు. చంద్రబాబు తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపివేసి జరిగిన సంఘటనపై ఆరాతీసేలోపే ఎఘరప్రమాదం చోటుచేసుకుంది. రోడ్‌షోలో ప్రజలు కిక్కిరిసిపోవడంతో జరిగిన ఈ ఘటన ప్రజలను భయబ్రాంతులకు గురిచేసింది. ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున తరలివచ్చిన టిడిపి శ్రేణులలో జోష్ నింపే చంద్రబాబు పర్యటనలో చోటుచేసుకున్న అపస్మతితతో పలు కుటుంబాల్లో విషాదం నింపింది. ఊహించని విధంగా ప్రజలు తరలిరావడం రోడ్డుషోకు ఇరువైపుల ఇరుకైన ప్రాంతం కావడం ఏర్పాటు అవసమేర చేయకపోవడం వంటి కారణాలతోనే జరిగిన ఈ దుర్ఘటనలో ఇంతమంది ప్రాణాలు కోల్పోయారు. రాత్రి సమయం అయినప్పటికి చంద్రబాబును చూసేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలిరావడం జరిగింది. ఒక్కసారిగా జరిగిన ఈ ఘోరప్రమాదంతో రోడ్డు షోలో ఆర్తనాధాలు మిన్నంటాయి. అర్ధగంటసేపు ఎవరు చనిపోయారో, ఎవరు గాయపడ్డారో తెలుసుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేయాల్సి వచ్చింది. కుటుంబసభ్యులను కోల్పోయిన వారు కన్నీరుమున్నీరుగా విలపించారు. తీవ్రంగా గాయపడిన వారిని వైద్యులు బతికించడానికి డాక్టర్లు ప్రయత్నం చేసినప్పటికి ఆకుటుంబాల్లో విషాదం మిగిలింది. ఆ కుటుంబాల్లో పెద్దదిక్కును కోల్పోవడమే కాకుండా, ఇరువురు మహిళలుకూడా ప్రాణాలుకోల్పోయారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్నవారు కూడా అప్పస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన సేవలు అందించడంలో అధికార యంత్రాంగం శ్రమిస్తుంది. ఈ ఘోరప్రమాదాన్ని కన్నులార చూసిన చంద్రబాబుసైతం విషాదవదనంతో బాధితకుటుంబాలను ఆదుకోవడానికి నడుం బిగించారు. ప్రతి కుటుంబానికి తాను అండగా నిలిచి ఆదుకుంటానని బాధిత కుటుంబాలకు భరోసాఇచ్చారు. బాధిత కటుంబాలకు ఆర్థిక సహాయం అందించడమేకుండా, అండగా నిలుస్తానన్న చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మృతులకు అంత్యక్రియలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించి ప్రాణాలు నిలబెట్టాలని ఆదేశించారు. చంద్రబాబు పర్యటనలో చోటుచేసుకున్న ఈ అపశృతి పలు గ్రాయాల్లో విషాదచాయలు అలుముకున్నాయి.

**ఎనిమిదికి చేరిన మృతులసంఖ్య:** ఒక్కసారిగా జరిగిన ఈ దుర్ఘటనతో సభాప్రాంగణంలో అందరూ భీతిల్లిపోయ్యారు. పరిస్థితి గందరగోళంగా మారింది. ర్యాలీలో తోపులాట జరగడంతో ఈ పరిస్థితి జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. ఈ ఘటనలో గుడ్లూరు మండలం అమ్మవారిపాలెంకు చెందిన చిన్నకొండయ్య, కందుకూరు పట్టణం గుర్రంవారిపాలెంకు చెందిన కాకుమాను రాజా, ఆత్మకూరుకు చెందిన దేవినేని రవీంద్ర, కొండములుసుపాలెం కు చెందిన కలవకూరి యానాది, కందుకూరు మండలం ఓగూరుగ్రామానికి చెందిన గడ్డం మధుబాబు, కందుకూరు పట్టణానికి చెందిన పురుషోత్తమ్, ఉలవపాడుకు చెందిన విజయ్‌తో పాటు మరో మహిళ మృతిచెందారు. ఈ సంఘటన జరగడంతో చంద్రబాబు తన ప్రసంగాన్ని నిలిపివేసి వైద్యశాలకు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. మృతిచెందిన కార్యకర్తలకు సంతాపం ప్రకటించారు.

**మృతులకు ఒక్కొక్కరికి రూ.10లక్షల పరిహారం:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన ఒక్కొక్క మృతుల కుటుంబాలకు ఒక్కొరికిక రూ.10లక్షలు చొప్పున చంద్రబాబు పరిహారం ప్రకటించారు. మృతులకు సభలోనే రెండు నిమిషాలు సంతాపం ప్రకటించిన చంద్రబాబు మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటానని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే మృతులకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

# కేంద్రం ఏమిస్తోంది?

≫ బడ్జెట్‌లోనే భారీగా నిధులు కేటాయించి నేతన్నలు, టెక్స్‌టైల్ రంగం పట్ల తమ చిత్తశుద్ధిని మోడి సర్కార్ నిరూపించుకోవాలని సూచించారు. రానున్న బడ్జెట్‌లోనైనా టెక్స్‌టైల్ రంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్రప్రభుత్వ కార్యక్రమాలను మద్దతు అందివ్వాలని కెటిఆర్ కోరారు. ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి ఈ మేరకు విజ్ఞప్తి చేశామన్నారు. ప్రతి సారి ఆర్థిక శాఖ మంత్రులు మారుతున్నారు, కానీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర బడ్జెట్‌లో టెక్స్‌టైల్ రంగానికి దక్కుతుందని శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

భారతదేశ టెక్స్‌టైల్ రంగం వేగంగా అభివృద్ధి చెందాలంటే భారీ ఎత్తున మౌలిక వసతుల కల్పన చేయడం అత్యంత కీలకమైన అంశమని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆ మేరకు దేశంలోని అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కును కాకతీయ మెగాటైక్స్‌టైల్ పార్కు పేరుతో ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ మెగా టెక్స్‌టైల్ పార్కులో జాతీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు సైతం పెట్టుబడి పెడుతున్నాయన్నారు. దేశీయ టెక్స్‌టైల్ రంగంలో ఈ పార్కుకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. ఈ మెగా టెక్స్‌టైల్ పార్కు మౌలిక వసతుల కల్పన కోసం కేంద్రం నుంచి సహాయం కోసం అనేక సార్లు అభ్యర్థించిన ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా కేటాయించాలేదన్నారు. సుమారు రూ.1600 కోట్ల రూపాయల ఖర్చు చేపట్టిన ఈ భారీ టెక్స్‌టైల్ పార్కు ఖర్చులో కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. ఈ సారి బడ్జెట్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు మౌళిక వసతులు కల్పన, ఇతర కార్యక్రమాల కోసం కనీసం రూ.900కోట్ల నిధుల కేటాయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం భారీ ఎత్తున మౌలిక వసతులు కల్పన చేయకపోవడం వల్ల పాలసీ ప్రోత్సాహకాలు లేకపోవడం వల్ల పక్కనున్న బంగ్లాదేశ్, శ్రీలంక వంటి చిన్న దేశాలకంటే టెక్స్‌టైల్ రంగంలో ఇండియా వెనుకబడిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ సందర్భంగా గుర్తుంచుకోవాలన్నారు. మేకిన్ ఇండియా ఒక నినాదంలో మాత్రమే మిగిలిపోతుందన్నారు.

బడ్జెట్‌లో భారీగా నిధుల కేటాయించడంతో పాటు గత ఏడు సంవత్సరాలుగా మోడి ప్రభుత్వం అమలుచేస్తున్న చేనేత, టెక్స్‌టైల్ వ్యతిరేక విధానాలను పునః సమీక్షించుకోవాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నేత కార్మికులను రద్దు చేసిన పొదుపు పథకాన్ని తిరిగి ప్రారంభించాలన్నారు. దీంతో పాటు అధికారంలోకి వచ్చాక మోడి ప్రభుత్వం రద్దు చేసిన ఆల్ ఇండియా హాండ్‌లూమ్, పవర్ లూం, హాండీ క్రాఫ్ట్ బోర్డులను తిరిగి ఏర్పాటు చేయాలన్నారు. ఒక వర్క్‌కం ఓనర్ షెడ్ పథకానికి తిరిగి పునరుద్ధరించి నేతన్నలు తమ కాళ్లపై తాము నిలబడే విధంగా కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలన్నారు. చేనేత ఉత్పత్తులపై ప్రతిపాదించిన జిఎస్‌టి పన్ను పెంపు విషయంలో కేంద్రానికి మంత్రి కెటిఆర్ ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. చేనేతలపై పన్నును పూర్తిగా రద్దు చేయాలని, ఈ మేరకు ఈ బడ్జెట్‌లో పన్ను మినహాయింపును ప్రకటించాలన్నారు. గ్రామీణ ఆధారిత ఉపాధి అవకాశాలు కల్పించే చేనేత రంగాన్ని, దేశ వారసత్వ చరిత్రనుప్రపంచ పటంపైన ఘనంగా ఆవిష్కరించే చేనేతను కేవలం ఒక పరిశ్రమ కాకుండా దేశ సంస్కృతి సాంప్రదాయకంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలోన గాంధీ మహాత్ముని ఆలోచనలు మేరకు చేనేత రంగానికి పూర్తిపన్ను మినహాయింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో పాటుదేశంలోనే వ్యవసాయం తరువాత అత్యధిక మందికి ఉపాధిని కల్పించే టెక్స్‌టైల్, చేనేత రంగానికి ప్రస్తుం ఉన్న పరిస్థితుల్లో అదనపు ప్రయోజనాలు, ప్రోత్సాహకాలు కల్పించి ఆదుకోవాలని, ఈ దిశగా పరిశ్రమ వర్గాలు, నేతలన్నలతో వెంటనే సంప్రదింపులు జరపాలని కేంద్రానికి మంత్రి కెటిఆర్ సూచించారు. దేశంలో ఉన్న హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ పరిశ్రమ సుమారు 80శాతం వరకు సూక్ష్మ, మద్యతరహా యూనిట్లుగానే ఉందన్నారు. ఇప్పటికే ఎంఎస్ఎఈపై ఉన్న పన్నుల భారత వలన వాటి మనుగడ చాలా కష్టంగా మారిందని, ఈ విషయంలో కేంద్రం ఈ బడ్జెట్‌లో ఉదారంగా వ్యవహరించాలని, పరిశ్రమ ప్రోత్సాహక చర్యలు ప్రకటించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న 20 లక్షల జిఎస్‌టి స్లాబ్‌ను చేనేత, పవర్‌లూం కార్మికులకు 50లక్షల వరకు పెంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన కార్పోరేట్ టాక్స్ తగ్గింపు మారిది మరిన్ని సంస్కరణలు ఈ పరిశ్రమలో తీసుకువస్తే విదేశాల నుంచి పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని కేంద్ర కెటిఆర్ సూచించారు. ఈదిశగా కేంద్రం ఆలోచించాలని కోరారు.

# సిబిఐ విచారణ షురూ

≫ తేదీన హైకోర్టు సంచల న తీర్పు ఇవ్వడం తెలిసిందే. ఈ కేసు విచారణకు సర్కారు నియమించిన సిట్‌ను రద్దు చేయడంతో పాటు దీనికి సంబంధించిన పూర్తి దర్యాప్తును సిబిఐకి ఇస్తూ ఆదేశాలి వ్వడం విదితమే. కాగా 98 పేజీలతో కూడిన ఈ తీర్పు కాపీని హైకోర్టు నుంచి సిబిఐ అధికారికంగా అందుకోగా ఇందులో అనేక సంచలన విషయాలను న్యాయస్థానం ప్రస్తావించింది. ఈ కేసు విచారణలో సిట్ పూర్తిగా విఫలమయ్యిందని, దర్యాప్తు వివరాలను పబ్లిక్ చేశారని, ఆఖరుకు సిఎం కెసిఆర్‌కు అందిన వివరాలు ఎలా వెళ్లాయ నే విషయంలో కూడా సిట్ అధికారులు స్పష్టత ఇవ్వలేక పోయారని హైకోర్టు పేర్కొంది. కాగా హైకోర్టు నుంచి ఫాం హౌస్ కుట్ర తాలూకు తీర్పు కాపీ అందిన తరువా త కోఠిలోని సిబిఐ ప్రాంతీయ కార్యాలయంలో ఫాం హౌస్ కుట్ర కేసుపై కొత్తగా మళ్లీ ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు. దీంతో ఫాం హౌస్ కుట్ర కేసు సర్కారు ఏర్పాటు చేసిన సిట్ నుంచి సిబిఐ పరిధిలోకి వెళ్లినట్లయ్యింది.

రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసు విచారణ ఇక సిబిఐ నిర్వహించనుంది. గత అక్టోబర్ నెల 26వ తేదీన మొయినాబాద్‌లోని తాండూ రు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్‌లో వెలుగు చూసిన ఈ కుట్ర కేసులో రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్ అనే వ్యక్తులను మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. అటు తరువాత అనేక మలుపులు తిరిగిన ఈ కేసు విచారణను స్థానిక పోలీసుల నుంచి తప్పించి సర్కారు సిట్‌ను ఏర్పాటు చేయ డం విదితమే. సిట్ అధిపతిగా సిటీ కొత్వాల్ ఆనంద్‌ను నియమించి ఆయనకు డిప్యూటీలుగా మరికొందరు ఎస్‌పిలను, ఇతరులను నియమించారు. సిట్ విచారణ మొదలు కాగానే ఈ కేసులో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లతో పాటు మరికొందరు కేసు విచారణను సిబిఐకి లేదా స్వతంత్ర సంస్థకు అప్ప గించాలని కోరారు. ఇందుకు సర్కారు తరపు న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు. ఈ విషయంలో నెలన్నరకు పైగా సాగిన వాదనల తరువాత హైకోర్టు సంచలన తీ ర్పును వెలువరిస్తూ ఫాం హౌస్ కుట్ర కేసును సిట్ నుంచి సిబిఐకి అప్పగించింది. హైకోర్టు తీర్పు సంచలనం రేపగా సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దీనిపై డివి జన్ బెంచ్‌కు వెళ్లాలని సర్కారు నిర్ణయించినా ఆ విషయంలో ముందడుగు పడలేదు. హైకోర్టు తీర్పుకు సంబంధించి తుది కాపీ వెలువడే వరకు సిబిఐ విచారణ చేయకు ండా చూడాలని సర్కారు కోరగా అందుకు న్యాయస్థానం అంగీకరించింది. సోమవారం నాడు హైకోర్టు దీనిపై తీర్పు వెలువరించగా బుధవానం నాడు తుది కాపీని ఏకం గా సిబిఐకి అందజేసింది. కాగా సిబిఐకి అందిన తుది తీర్పు కాపీలో అనేక సంచలన అంశాలు వున్నాయి. ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ విచారణను హైకోర్టు తీవ్రంగా తప్పు పట్టింది. ఎంఎల్ఎల కొనుగోలు ముమ్మాటికి తప్పేనని, ఇదే సమయ ంలో సిట్ విచారణ పరిధిదాటి వెళ్లిందని, దర్యాప్తు అంతా కంగాళిగా సాగి తలాతోక లేకుం డా పోయిందని కేసు విచారణలో వుండగానే సమాచారం అంతా బహిరంగ పరచడం ఎంతవరకు సమంజసమని, ఇది సిట్ ఉనికిని ప్రశ్నించే విధంగా వుందని హైకోర్టు పేర్కొంది. సిఎం కెసిఆర్ ఇదే విషయమై నిర్వహించిన మీడియా సమావేశం గురించి కూడా హైకోర్టు తన తీర్పులో ప్రస్తావించింది. కేసు వి చారణలో వుండగానే సమా చారం అంతా సిఎంకు చేరవేయడం తీవ్రమైన అభ్యంతరకరం అని హైకోర్టు పేర్కొంది. విచారణ అధికారుల వద్ద వుండాల్సిన ఆధారాలు మీడియా వద్దకు, ప్రజల వద్దకు ఎలా వెళ్లాయనే దానిపై సిట్ అధికారులు మౌనంగా వుండడం సరైంది కాదని హైకోర్టు తప్పు పట్టింది. మొత్తం 98 పేజీలతో కూడిన తీ ర్పు కాపీలో 96వ పేజీ 43 వ పేరాలో సిఎం కెసిఆర్ మీడియా సమావేశం గురించి హైకోర్టు ప్రస్తావించింది. ఓవైపు ఫాం హౌస్ కుట్ర కేసు విచారణలో వుండగానే మ రోవైపు సిఎం కెసిఆర్ ఇదే అంశమై మీడియా సమావేశం నిర్వహించి వీడియోలు, ఆడియోలు విడుదల చేయడం సరైంది కాదని హైకోర్టు అభిప్రాయపడింది. కేసు విచా రణలో వుండగానే తమకు ముగ్గురు నిందితులు పట్టుబడ్డారని, నేరగాళ్ల దొరికిపోయారని చెప్పడం కూడా సరైన పద్దతి కాదని హైకోర్టు పేర్కొంది. ఒక కేసు విచారణ లో వుండగా దానికి సంబ ంధించిన వివరాలు, ఆధారాలు కోర్టుకు అందాలి తప్పించి, బహిరంగ పరచడం సరైన విధానం కాదని హైకోర్టు అభిప్రాయపడింది. ఇక ఈ కేసు విచారణలో సర్కారు ఏర్పాటు చేసిన సిట్ పూర్తిగా విఫలయ్యిందని, సిట్ దర్యాప్తు తలాతోక లేకుండా సాగిందని హైకోర్టు పేర్కొంది. ఆఖరుకు సిఎం కెసిఆర్ మీ డియా సమావేశంలో వి డుదల చేసిన ఆడియోలు, వీడియోలు ఆయన చేతికి ఎలా అందాయనే విషయంలో కూడా సిట్ చెప్పలేక పోయిందని హైకోర్టు మండి పడింది. సీనియర్ ఐపిఎస్ అధి కారి నేతృత్వంలో వున్న సిట్ ఇలా వ్యవహరించడం అభ్యంతరకరంగా వుందని హైకోర్టు వెల్లడించింది. దర్యాప్తు ద్వారా వెల్లడైన వివరాలు బహిరంగ పరచడం సరైంది కాదని ఆర్టికల్ 20, 21 ప్ర కారం న్యాయమైన విచారణతో పాటు దర్యాప్తు కైడా సరైనరీతిలో జరగాలని నిందితులుగా చెబుతున్న వారు కోరవచ్చని హైకోర్టు అభిప్రా యపడింది. ఈ విషయంలో బిజెపి దాఖలు చేసిన పిటిషన్ మెయింటైన బుల్ కాకపోవడంతో దీనిని డిస్మిస్ చేశామని, అయిత నిందితులుగా వున్న వారు దాఖలు చే సిన రిట్ పిటిషన్లను పరిగణలోకి తీసుకున్నామని న్యాయమూర్తి తన ఆర్డర్ కాపీలో తెలిపారు. ఈ కేసు విచారణను సిట్ నుంచి సిబిఐకి ఎందుకు బదలాయిస్తున్నామనే విషయంలో హైకోర్టు 26 కేసులకు సంబంధించిన తీర్పులను ఉటంకించింది. ఇదే సమయంలో ఈ కేసు విచారణను సిబిఐకి ఎందుకు ఇస్తున్నామనే విషయంలోనూ 45 అంశాలను ప్రస్తావించింది. ఇందులో అనేకం సిట్ వైఫల్యాల గురించి, కేసు విచారణలో వున్న సమయంలో వివరాలు బయటకు రా కుండా చూడడంలో అధికారులు విఫలమైన విషయాలు ఎక్కువగా వున్నాయి. జిఓ 63 ద్వారా సర్కారు ఏర్పాటు చేసిన సిట్‌ను రద్దు చేస్తూ ఎఫ్ఐఆర్ 444/2022 ను సిబిఐకి బదిలీ చేస్తున్నట్లు, దీం తో పాటు సిట్ విచారణను రద్దు చేస్తూ హైకోర్టు న్యాయమూర్తి విజయ్ సేన్ రెడ్డి తన కాపీలో స్పష్టంగా పేర్కొన్నారు. కాగా హైకోర్టు తీర్పు కాపీ సిబిఐకి చేరడంతో దీ నిపై సిబిఐ ప్రాంతీయ అధికారులు కొత్తగా మరో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన కసరత్తులను వారు ఇప్పటికే ప్రారంభించారు. ఈ కేసు పై ఎఫ్ఐఆర్ నమోదు కాగానే సిబిఐ విచారణ రెండు మూడు రోజుల్లో మొదలయ్యే వీలుంది. దీని తరువాత నిందితులు, అనుమానితులతో పాటు ఫిర్యాదిదారుడుగా వున్న ఎంఎల్ఎ రోహిత రెడ్డిని విచారించే వీలుంది.

## రోహిత్ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు కీలక ఆదేశాలు

### స్టే ఇచ్చేందుకు నిరాకరణ

### తదుపరి విచారణ జనవరి ఐదవ తేదీకి వాయిదా

**హైదరాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణపై తాండూరు ఎంఎల్ఎ, ఫాం హౌస్ కుట్ర కేసులో ఫిర్యాదిదారుడైన పైలట్ రోహిత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ చేబట్టిన హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. అయితే రోహిత్ రెడ్డి కోరినట్లుగా స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. విచారణ సందర్భంగా రోహిత్ రెడ్డి తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ తన క్లయింట్‌ను పార్టీ మారితే వంద కోట్ల రూపాయలు ఇస్తామ ని ఫాం హౌస్ కుట్రలో భాగంగా అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు చెప్పారని, అయితే ఈ ఘటన వెలుగు చూసిన ఫాం హౌస్ వద్దకు వారు డబ్బులు తీసుకురాలేదని తెలిపారు. తన క్లయింట్‌తో మాట్లాడేందుకు వచ్చిన ముగ్గురు నిందితులు డబ్బులు తీసుకుని రాలేదని, అయితే ఈడీ అధికారులు మాత్రం రోహిత్ రెడ్డిని వంద కోట్ల రూపాయల విషయంలో పదే పదే ప్రశ్నలు వేస్తూ ఇబ్బందులకు గురిచేయడంతో పాటు వేధింపులకు గురిచేస్తున్నారని న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలోనే ఈడీ అధికారులు ఈసిఐఆర్ నమోదు చేశారని, ఇది పూర్తిగా చట్ట వ్యతిరేకమని, మనీలాండరింగ్ చట్టంలో కూడా ఇలాంటిది లేదని ఆయన తెలిపారు. రోహిత్ రెడ్డిని మనీలాండరింగ్ చట్టం కింద విచారణకు పిలిచి వ్యక్తిగత సమాచారం అడిగారని, ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని ఆయన వాదించారు. ఈ సమయంలో ఈడీ తరపు న్యాయవాది జోక్యం చేసుకుని రోహిత్ రెడ్డిపై ఈసిఐఆర్ నమోదు చట్ట ప్రకారమే జరిగిందని, ఇందులో ఎవరికీ అభ్యంతరం వుండాల్సిన అవసరం లేదని ఆయన వెల్లడించారు. నిబంధనల మేరకు రోహిత్ రెడ్డిని రెండుసార్లు విచారించామని, ఈ నెల 27వ తేదీన మరోసారి విచారణకు రావాలని కోరగా ఆ యన రాలేదని, దీంతో 30వ తేదీన విచారణకు హాజరు కావాలని కోరినట్లు ఈడీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇదే అంశంపై హైకోర్టు న్యాయమూర్తి జోక్యం చేసుకుని రోహిత్ రెడ్డిపై ఈడీ అధికారులు ఈసిఐఆర్ నమోదుచేయడం వల్ల ఆయనకు వచ్చిన నష్టం ఏమిటని ప్రశ్నించారు. అయితే రోహిత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై కేంద్రంతో పాటు ఈడీ అధికారులు కౌంటరు దాఖలు చేయాలని న్యాయ మూర్తి ఆదేశించారు. అయితే రోహిత్ రెడ్డి కోరిన విధంగా ఈడీ విచారణపై స్టే ఇచ్చేందుకు ఆయన నిరాకరించారు. దీనిపై తదుపరి విచారణ జనవరి ఐదవ తేదీకి వాయిదా పడింది.




## ప్రారంభమైన బిజెపి విస్తారక్‌ల సమావేశం

### నేడు బిఎల్ సంతోష్ హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్28:** దక్షిణాది రాష్ట్రాలపై బిజెపి సీరియస్‌గా దృష్టి సారించింది. తెలంగాణలో అధకారమే లక్ష్యంగా ముందుకెళ్తున్న నేతలు పార్టీ బలోపేతంపై దృష్టి సారించారు. ఈ క్రమంలోనే మెజారిటీ ఎంపీ స్థానాలు గెలవడం,రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా శామీర్‌పేటలో విస్తారక్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరగనున్న సమావేశాలకు 16 రాష్ట్రాలు,రెండు కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 92 మంది విస్తారక్‌లు హాజరయ్యారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం,పార్లమెంట్ నియోజకవర్గాల్లోని బూత్ కమిటీలు,శక్తి కేంద్రాల పనితీరు, విస్తారక్ బాధ్యతలు,విధులు,సమన్వయంపై నాయకులు వారికి దిశా నిర్దేశం చేయనున్నారు. జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి సతీష్‌తో పాటు సీనియర్ నేతలు సునీల్ బన్సల్,తరుణ్‌చుగ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,ఎంపీ లక్ష్మణ్,డికె అరుణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు.110 పార్లమెంట్ ఫుల్ టైమర్స్ హాజరయ్యారు. గురువారం నాటి ముగింపు సమావేశానికి పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ హాజరు కానున్నారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన బిజెపి కన్వీనర్లు,ఇన్‌చార్జీలు,విస్తారక్‌లు,పాలక్‌లతో ఆయన సమావేశం కాకనున్నారు.

## తాత్కాలికం కాదు... ఇకపై శాశ్వతమే!

**తిరుమల, డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం ఏడుకొండలకు వస్తున్న లక్షలాది మంది భక్తులకు వసతి కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుచానూరు సమీపంలో నిర్మించిన పద్మావతి నిలయం భవనాలు (ప్రస్తుతం తిరుపతి జిల్లా తాత్కాలిక కలెక్టరేట్) రానున్న రోజుల్లో పూర్తిగా జిల్లా కలెక్ట రేట్‌కు అప్పగించనున్నారని సమాచారం. ఇందుకు ఈ భవనాలను సుమారు 100 కోట్ల రూపాయలకు ప్రభుత్వానికి విక్రయించే యోచనలో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ భవనాలను రానున్న రోజుల్లో పక్కాగా ప్రభుత్వానికి టిటిడి అప్పగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. గత ఏడాదిలో రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన తరువాత చిత్తూరు జిల్లాను విభజించి కొన్ని మండలాలతో బాటు నెల్లూరుజిల్లాలోని కొన్ని మండలా లను తిరుపతి జిల్లాలో విలీనంచేశారు.

## ఖజానాకు రూ.1,23,154 కోట్ల రాబడి

### పన్నుల ద్వారా రూ.80,853 కోట్లు

### వార్షిక అంచనాల్లో 64 శాతం నమోదు

### కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌కు ఆర్థిక శాఖ నివేదిక

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇంత వరకూ ఆదాయం 1,23,154 కోట్ల రూపాయలు రాగా, వ్యయం కూడా అంతే మొత్తంలో నమోదైంది. పన్నుల ద్వారా తెలంగాణ సర్కార్‌కు 80,853 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో పేర్కొన్న పన్నుల ఆదాయంలో ఈ ఎనిమిది నెలల కాలానికి గాను నవంబరు నెలాఖరు వరకూ 64 శాతం మేర సమ కూరింది. ఈ మేరకు గత నెలాఖరు వరకూ రాష్ట్ర ఖజానాకు చేరిన ఆదాయం, వ్యయానికి సంబంధించిన వివరాలను క్రంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌కు రాష్ట్ర ఆర్థిక శాఖ నివేదికను సమర్పించింది. వాటి వివరాల ప్రకారం ప్రభుత్వానికి మొత్తం రాబడి అంచనాల్లో 50 శాతం ఆదాయం రాగా, వ్యయం విషయంలోనూ 50 శాతం మేర నమోదైంది. జీఎస్టీ కింద 27,287 కోట్ల రూపాయలు, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ నుండి 9,407 కోట్ల రూపాయలు, అమ్మకం పన్నుల కింద 19,550 కోట్ల రూపాయలు, ఎక్సైజ్ ద్వారా 11,525 కోట్ల రూపాయలు, కేంద్ర నుండి పన్నుల వాటా కింద 7,558 కోట్ల రూపాయలు, ఇతర పన్నులు, డ్యూటీల నిమిత్తం 5,524 కోట్ల రూపాయలు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ 6,623 కోట్ల రూపాయలు, రుణాల ద్వారా 25,924 కోట్ల రూపాయలు, పన్నేతర రాబడి మరో 9,138 కోట్ల రూపాయలు, ఇతరాల కింద 618 కోట్ల రూపాయలు మొత్తంగా 1,23,154 కోట్ల రూపాయల మేర రాష్ట్ర ఖజానాకు చేరింది. ఇక వ్యయానికి సంబంధించి రెవెన్యూ వ్యయం 43,265 కోట్ల రూపాయలు కాగా ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల నిమిత్తం 24,271 కోట్ల రూపాయలు, పింఛన్లుకు 10,732 కోట్ల రూపాయలు, రుణాలు, అడ్వాన్స్‌ల చెల్లింపునకు 13,525 కోట్ల రూపాయలు, తీసుకున్న అప్పులకు వడ్డీ కింద 13,257 కోట్ల రూపాయలు, సబ్సిడీల నిమిత్తం 6,330 కోట్ల రూపాయలు, పెట్టుబడి వ్యయం 11,774 కోట్ల రూపాయలు మొత్తం 1,23,154 కోట్ల రూపాయలు వ్యయం చేసింది. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ద్వారా జీఎస్టీ, అమ్మకం పన్ను కింద 46,857 కోట్ల రూపాయలు సమకూరాయి. అలాగే కేంద్ర ప్రభుత్వం నుండి పన్నుల వాటా అంచనాల్లో 61 శాతం మేర ఖజానాకు చేరాయి.

గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద 41 వేల కోట్ల రూపాయలు వస్తుందని అంచనా వేసినా ఇంత వరకూ 16 శాతం మేర 6,623 కోట్ల రూపాయలు మాత్రమే సమకూరింది. వేతనాలు, వడ్డీ చెల్లింపుల విషయంలో బడ్జెట్‌లో పేర్కొన్న అంచనాల్లో 70 శాతం దాటగా, పెన్షన్ల కింద చెల్లించాల్సిన మొత్తంలో 94 శాతం పూర్తయింది. ఇక పన్నేత ఆదాయానికి సంబం ధించి 36 శాతం చొప్పున 9,138 కోట్ల రూపాయలు జమ అయింది. అదేవిధంగా రాష్ట్ర రుణాల లక్ష్యంలో 50 శాతం అప్పులు సేకరించడం ద్వారా సమకూరింది.

## దేశ మూల సిద్ధాంతాలపై దాడి జరుగుతోంది



### విద్వేషంతో సమాజం విభజితమవుతోంది

### కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మండిపాటు

### కాంగ్రెస్ 138వ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రసంగించిన ఖర్గే

**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** దేశ మూల సిద్ధాంతాలపై ఎడతెరిపి లేకుండా దాడి జరుగుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. విద్వేషంతో సమాజం విభజనకు గురవుతోందన్నారు. బుధవారం కాంగ్రెస్ 138వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలనుద్దేశిస్తూ ఖర్గే ప్రసంగించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలతో దేశ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, ప్రభుత్వానికి ఏమాత్రం బాధ లేనది ఆయన మండిపడ్డారు. అందరినీ కలుపుకొని పోయేలా కాంగ్రెస్ అనుసరించిన సమ్మిళిత విధానాల వల్లే దేశం ప్రగతిబాటన నడిచిందని ఆయన అన్నారు. దేశం కొన్ని దశాబ్దాల్లోనే దృఢమైన ప్రజాస్వామ్యంగా అవతరించడమే కాకుండా ఆర్థికంగానూ, వ్యూహాత్మక అణుశక్తిలోనూ సూపర్ పవర్‌గా ఎదిగిందని ఖర్గే అన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, ఐటి, సేవల రంగాల్లో ప్రపంచంలోని అగ్రగామి దేశాల్లో ఒకటిగా భారత్ నిలబడిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగంపై ఉన్న పూర్తి విశ్వాసంతో అందరినీ కలుపుకొని వెళ్లే సమ్మిళిత విధానాలతో ఇవన్నీ సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలనలో అందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందని ఖర్గే అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ కూడా హాజరయ్యారు.

## హామీలు నేరవేర్చకుండా ఓట్లు ఎలా అడగాలి?

**రాపూరు(నెల్లూరు), డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా మరలా ప్రజలను ఓట్లు ఎలా అడగా లని నెల్లూరుజిల్లా వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాపూరులోని మద్దెలమడుగు సెంటర్‌లోని తెలుగు గంగ అతిథిగృహంలో నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయం కన్వినర్‌లు, గ్రామ వాలంటీర్ల సమావేశంలో ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి మాట్లా డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగమైన సోమశిల..స్వర్ణముఖి కెనాల్ పనులు తిరిగి ప్రారంబించి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసిన కాలువ పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిం దన్నారు. మళ్లీ తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రులు, పార్టీ ముఖ్య నాయకులు త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ పనులు ప్రారంభించడం జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ఇది నమ్మిన ఈప్రాంత ప్రజలు పెద్దఎత్తున ఓట్లువేసి అధిక మెజారిటీ ఇచ్చారన్నారు.




# అంచనాలకు మించి ఉంటుంది



## 'వాల్తేరు వీరయ్య' టీం ప్రెస్‌మీట్‌లో మెగాస్టార్ చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్నచిత్రం వాల్తేరు వీరయ్య... అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించేందుకు సిద్ధంగాఉంది.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గానటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని. వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఈచిత్రం నూతన సంవత్సరంలో జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..ఈ నేపథ్యంలో యూనిట్ తాజాగా మీడియాతో మాట్లాడింది.. హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన భారీసెంట్‌లో గ్రాండగ్ ఈ ఈవెంట్‌జరిగింది. మెగాస్టార్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని అందరూ ప్రేమతో చేశారన్నారు. ఆ ప్రేమ వాల్తేరు వీరయ్య ప్రతి ఫ్రేమ్‌లో ప్రతిభింబిస్తుందన్నారు. దర్శకుడు బాబీ కథ చెప్పినపుడు వినగానే నచ్చిందన్నారు. ఇందులోకంటెంట్ బావుందన్నారు. కథపై వర్క్‌చేసుకుని రమ్మన్నానని, బాబీ కథపై వర్క్‌చేసుకుని వచ్చారన్నారు. మొత్తం వినగానే ఆరోజే ఇది పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందని చెప్పానన్నారు.. అదే నమ్మకంతో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలుఇంత భారీ బడ్జెట్‌తో సినిమాను నిర్మించటం ఆనందంగా ఉందన్నారు.. బాబీ ఈ కథతో వచ్చినపుడు తప్పకుండా గొప్పగా తెరపై ఆవిష్కరిస్తాడనే నమ్మకం ఆ నమ్మకం ఈ రోజు నిజమైందన్నారు. ఇపుడే ఈ సినిమాను చూసివస్తున్నానని,చాలా గొప్పగా అందంగా చూపించాడు బాబీ అని అన్నారు.. బాబీకి అడ్వాన్స్ కంగ్రాట్స్ అన్నారు. దేవిశ్రీ అద్భుతమైన సంగీతం అందించాడని అన్నారు. మాస్, క్లాస్ హృదయాన్ని కట్టిపడేసే వర్క్‌ఏశారన్నారు. అదేవిధంగా చంద్రబోస్ చక్కని సాహిత్యం అందించారన్నారు. ఊర్వశి అద్భుతంగా పెర్ఫార్మ్ చేసిందన్నారు. బాస్ పార్టీ పాట కూడ జనాల్లోకి వెళ్లి పోయిందన్నారు.. శ్రుతిహాసన్ సినిమాకోసం చాలా హార్డ్‌వర్క్‌చేసిందని తెలిపారు. రవితేజ మాట్లాడుతూ, చిరంజీవిగారికి నేను పెద్ద ఫ్యాన్ అని, అన్నయ్యతో సినిమాచేసినపుడు ఆ ఎక్సయిట్‌మెంట్ వేరుగా ఉంటుందన్నారు. బాబీ చెప్పినకథ అద్భుతంగా ఉందన్నారు. వాల్తేరు వీరయ్య ఓపండగలా ఉంటుందన్నారు. దర్శకుడు బాబీ మాట్లాడుతూ, మెగాస్టార్‌తో సినిమా చేసేటపుడు మన అభిమానం, ప్యాషన్ ఇవన్నీ పక్కన పెట్టేసి, మనం ఆరాధించే దేవుడు, శక్తి, వ్యక్తిమన కళ్లముందు ఉన్నపుడు సినిమాలో ఏం పెట్టారో అన్నీ ఇందులో పెట్టేశామన్నారు.. అన్నయ్య నన్ను ఓ తమ్ముడిలా చేయిపట్టి నడిపించారన్నారు.ఆ కారణంగానే అద్భుతమైన కథ రెడీ అయ్యిందన్నారు.. ఫ్యాన్స్ అందరూ చాలా ఎంజాయ్ చేస్తారన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ, జీవితంలో ఇదో గొప్ప అవకాశం అన్నారు. మెగాస్టార్‌గారు వేదికపై ఉండగా, మాట్లాడే అవకాశం రావటం వ్యక్తిగతంగా నాకు పెద్ద విజయం అన్నారు. ఈచిత్రం కంటెంట్ ఎక్స్‌టార్డీనరీగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్, ఊర్వశి రౌతేలా తదితరులు మాట్లాడారు.

# 2గంటలు వినోదం గ్యారెంటీ



## హీరో సాయిరోనక్

సాయి రోనక్, అంకిత సాహో, బిస్మిన వాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా రాజయోగం... ఈచిత్రాన్ని శ్రీ నవబాలా క్రియేషన్స్, వైష్ణవి నటరాజ్ ప్రొడక్షన్స పతాకాలపై మణిలక్ష్మణ్‌రావు నిర్మిస్తున్నారు. ఒక వైవిధ్యమైన కథతో దర్శకుడు రామ్ గణపతి రూపొందిస్తున్నారు. ఈ సినిమాఈనెల30న విడుదల కానుం ది..

ఈనందర్భంగా సాయిరోనక్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. రాజయోగం ఒక రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. ఇందులో నేను డ్రైవర్ పాత్రలో నటిస్తున్నారు. క్లాస్ సొసైటీలోకలిసేలా ఉంటానని నన్ను డ్రైవర్‌గా పెట్టుకుం టారు.. మా ఓనర్ స్థానంలో నేను ఒక అమ్మాయిని కలిసేందుకు పెద్ద హోటల్‌కు వెళ్తాను నేను కోటీశ్వ రుడిని అని ఆ అమ్మా యి , ఆ అమ్మాయికి డబ్బుందని నేను ఇలా ఇద్దరం ఒకరి మీద మరొకరం బాగా ఎక్స్ పెక్టేషన్స్ పెట్టుకుంటాం.. ఈ డ్రామా చివరకు ఎలా ముగిసింది అనేదే సినిమా., చాలా ఆసక్తికరంగా ఉంటుంది.. పదివేల కోట్ల విలువైన డైమండ్స్ పాయింట్ కూడ చాలా ఆసక్తికరంగా ఉంటుంది.. ఫైట్స్, డాన్స వంటి కమర్షియల్ అంశాలతో పాటు రొమాన్స్ కూడ ఉంటుంది. అయితే ఇది రొమాంటిక్ ఫిల్మ్ అనేది బాగా బయటకు వచ్చింది అన్ని అంశాలుం టాయి..ప్రస్తుతం నీలకంఠ దర్శకత్వంలోథ్రిల్లర్ సినిమాతో పాటు అవికాగోర్‌తో పాప్‌కార్న్ అనే మూవీ, ఉషాకిరణ్ సంస్థలోఓచిత్రంలో నటిస్తున్నా.. ఇవన్నీ నాకు వెర్సటైల్ ఆర్టిస్టుగా పేరు తెస్తాయని ఆశిస్తున్నా.

# సందీప్ కిషన్ 'మైఖేల్' ఫస్ట్‌సింగిల్

ప్రామిసింగ్ స్టార్ సందీప్ కిషన్ తన మొదటి పాన్‌ఇండియాచిత్రం 'మైఖేల్' టీజర్‌తో ఆడియెన్స్‌కు మంచి థ్రిల్ అందించారు. ఇపుడు మైఖేల్ నిర్మాతలు బ్లాక్‌బస్టర్ నోట్‌లో



మ్యూజిక్ ప్రమోషన్స్‌ను ప్రారంభిస్తూ ఫస్ట్‌సింగిల్‌ను విడుదల చేశారు.. నువ్వుం టే చాలు.. పాట మ్యూజిక్ చార్ట్‌ల్లో అగ్రస్థానంలో నిలిచే అన్ని బాలలని కలిగి ఉంది.. హంటింగ్ థీమ్‌ను కలిగిఉన్న ఈ పాటను సామ్ సిఎస్ చాలా వండర్ ఫుల్‌గా కంపోజ్ చేశారు.. సిద్‌శ్రీరామ్ ఆలపిం చారు.. దివ్యాంశ కౌశిక్ తన ఇంటి గేటు తెరచి సందీప్‌కి రొమాంటిక్ సిగ్నల్స్ ఇవ్వటంతో పాట ప్రారంభమవు తుం ది.. రంజిత్ జయకోడి దర్శ కత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పితో కలిసి భారీ స్థాయిలో నిర్మిస్తోంది.. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహన్‌రావుల జాయిం ట్ ప్రొడక్షన్ వెంచర్. .నారాయణ్‌దాస్ కె.నారంగ్ సమర్పకులుగా ఉన్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది. త్వరలోనే విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

# 'టాప్‌గేర్'తో ఆది సాగిపోవాలి

## ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో సందీప్ కిషన్

యంగ్ అండ్ లవ్లీ హీరో ఆదిసాయికుమార్ వరుస సినిమాలతో ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. ఇపుడు టాప్‌గేర్‌వేసి మరో యాక్షన్ థ్రిల్లర్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు.. కె.శశికాంత్ దర్శకత్వంలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాణ సారధ్యంలో ఈ టాప్‌గేర్ తెరకెక్కింది. ఆదిత్య మూవీస్ , ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో శ్రీధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సర్వ హంగులతో ఈసినిమాను రూపొందించారు.. ఈచిత్రం డిసెంబర్30న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. ప్రముఖహీరో సందీప్ కిషన్, సాయికుమార్, బెక్కం వేణుగోపాల్, ఎన్.శంకర్, నిర్మాతలు దామోదర ప్రసాద్, అనిల్ సుంకర, రాధామోహన్, నటుడు డిఎస్ రావు, డైరెక్టర్ శేఖర్ సూరి, సత్తిబాబు, నారాయణ్‌గౌడ్ హరీష్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. హీరో సందీప్ కిషన్, డైలాగ్ కింగ్ సాయికుమార్ ఈచిత్రం బిగ్ టికెట్‌ను విడుదలచేశారు. అనంతరం సాయికుమార్ మాట్లాడారు.. మా నాన్నతో మొదలైన ఈ




జర్నీ ఆది వరకు వచ్చిందన్నారు. ఆదిని ఒక క్రికెటర్ అవ్వాలని కోరుకున్నానని, కానీ మెగాస్టార్ చిరంజీవి అన్నయ్య సాంగ్‌తో ఇండస్ట్రీకి వచ్చాడన్నారు.. మంచి సినిమాలు చేసుకుంటూ ముందుకు వెళున్నాడని అన్నారు. అందరూ ఈ చిత్రం ట్రైలర్, టీజర్ బాగుందని మెచ్చుకుంటున్నారని అన్నారు. మంచి కానెస్ప్ట్‌తో వస్తున్నఈసినిమా మా ఆదికి బిగ్‌బ్రేక్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, ఆది నాకు బెస్ట్‌ఫ్రెండ్ అని, ఈ సినిమాలో తను చాలా బాగా నటించాడని అన్నారు. తనకు ఈసినిమా బిగ్ హిట్ అవ్వటమే కాకుండా ఈ టాప్‌గేర్ సినిమాతో ఆది కెరీర్ బ్రేక్‌లేకుండా సాగిపోవాలి అన్నారు. నూతన సంవత్సరంలో ఆదితో ఒక సినిమా తీయటానికి ప్లాన్‌చేస్తున్నానని అన్నారు. చిత్ర నిర్మాత శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, దర్శకుడుశశి చెప్పిన కథ నచ్చటంతో ఈసినిమాచేశానని అన్నారు. హీరో,హీరోయిన్లు ఆది, రియా ఇద్దరూ చాలాబాగా నటించారన్నారు. ఎన్నో హిట్ చిత్రాలకు కెమెరామెన్‌గా పనిచేసిన సాయి శ్రీరామ్ ఈచిత్రానికి అద్భుతమైన విజువల్స్ అందించారన్నారు. ఈనెల 30న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు. హీరో ఆదిసాయికుమార్ మాట్లాడుతూ, ఇలాంటి సినిమాలను నిర్మాత శ్రీధర్‌గారు మళ్లీ తీయాలని అన్నారు. శశిగారు చాలా డిడికేషన్ ఉన్న వ్యక్తి అన్నారు. తను ఈసినిమాకు చాలా హార్డ్‌వర్క్‌చేశారన్నారు. హర్ష మంచి మ్యూజిక్ ఇచ్చారన్నారు. ఈసినిమా చాలా బాగా వచ్చిందన్నారు. ఈ మాచిత్రాన్ని అందరూ ఆదరించాలని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శశి మాట్లాడుతూ, థ్రిల్లర్, సస్పెన్స్ ఇలా అన్ని ఎమోషన్స్ ఉననిలాంటి మంచి కథ ఉన్న సినిమాకు ప్యాషన్ ఉన్న పొడ్యూసర్ శ్రీధర్‌రెడ్డి గారు లభించటంమే కాకుండా ఈసినిమాకు నన్ను సెలక్ట్ చేసుకోవటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ రియా, సంగీత దర్శకుడు హర్షవర్ధన్, లిరిసిస్ట్ రామజోగయ్యశాస్త్రి, , ప్రముఖ దర్శకుడు శంకర్, నిర్మాత దామోదర్ ప్రసాద్,నిర్మాత అనిల్ సుంకర ,నిర్మాత కెకె రాధామోహన్, నిర్మాత బెక్కం వేణుగోపాల్, డైరెక్టర్ శేఖర్ సూరి, డైరెక్టర్ సత్తిబాబు, నటుడు డిఎస్ రావు, దర్శకుల సంఘం అధ్యక్షుడు కాశీవిశ్వనాద్, నటుడు రవిప్రకాష్ మాట్లాడారు.

# 'బేబీ' ఫస్ట్‌సింగిల్‌కు అద్భుత స్పందన

హీరో ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య నటిస్తున్న కొత్త చిత్రం బేబీ.. ఈచిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్‌కెఎన్ , దర్శకుడు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా త్వరలోవిడుదలకు సిద్ధమవు



తోంది.. బిఫోర్ రిలీజ్ ఈ సినిమా మ్యూజిక్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.. ఇటీవల ఈచిత్రం నుంచివిడుదల చేసిన ఫస్ట్‌సింగిల్ ఓరెండు ప్రేమ మేఘాలిలా పాట స్పోటిఫై వంటి మ్యూజిక్ యాప్స్‌తోపాటు యూ ట్యూబ్‌లో టాప్ 5లో ట్రెండ్‌అవుతోంది. ఈచిత్రానికి విజయ్ బుల్గానిస్ సంగీతం అందిస్తున ఆనరు. త్వరలోనే ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# ఫ్యామిలీ కలిసి చూడదగ్గ 'లక్కీ లక్ష్మణ్'

బిగ్‌బాస్ ఫేమ్ సయ్యద్ సోహైల్, మోక్ష హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం లక్కీలక్ష్మణ్... దత్తాత్రేయ మీడియా గ్యారెంటీడ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఎఆర్ అభి దర్శకత్వంలో హరిత గోగినేని నిర్మిస్తున్నారు. డిసెంబర్ 30న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. బిగ్ టిక్కెట్‌ను దర్శకుడు అభి తండ్రి గంగిరెడ్డి ఆవిష్కరించి సోహైల్ తండ్రి సలీమ్‌కు అందించారు.కాగా కొరమీను టీంను ఈ వేడుకకు ఆహ్వానించారు.. ఈసందర్భంగా కొరమీను సినిమా హీరో ఆనంద్ రవి, హీరోయిన్ కిశోరి ధత్రిక్, లక్కీలక్ష్మణ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌కు



అతిథులుగా హాజరై ఈచిత్రం మంచి విజయంసాధించాలని కోరుకుంటూ ఆల్‌దిబెస్ట్ తెలిపారు. హీరో సోహైల్ మాట్లాడుతూ, తాను ఈస్థాయికి రావటం తెలుగు ప్రజలు కారణమన్నారు.. నా సక్సెస్ వెనుక మా నాన్న ఉన్నారన్నారు. మా నిర్మాత హరితగారు ఈసినిమాను ఓన్‌గా రిలీజ్ చేస్తున్నారని అన్నారు. డైరెక్టర్ అభి ఎంతోకష్టపడ్డారన్నారు. ఇది ఫ్యామిలీ సబ్జెక్టు మూవీ అనానరు. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమన్నారు.. తెలుగు ప్రజలే నా ధైర్యం అని అన్నారు. దర్శకుడు అభి, నిర్మాత హరిత గోగినేని, హీరోయిన్ మోక్ష, జుబేదా, కదంబరి కిరణ్, దేవీప్రసాద్, కొరమీను హీరో ఆనంద్‌రవి, కొరమీను హీరోయిన్ కిశోరి, ధత్రిక్, ఆర్పీ పట్నాయక్, నిర్మాత బెక్కెం వేణుగోపాల్, సాయిరాజేష్, రాజా రవీంద్ర, ఇయన, మోహబూబ్, సమీర్, రాహుల్ సిప్లిగంజ్ మాట్లాడారు.

# 'ఏ ఒక్కరినీ డిసప్పాయింట్ చేయదు'

ఆనంద్ రవి హీరోగా మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో ఫుల్‌బాటిల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై పెళ్లకూరు సమన్యరెడ్డి నిర్మిస్తున్న చిత్రం కొరమీను.. శ్రీపతి కర్రి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం డిసెంబర్31న గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది.. ఈచిత్రాన్ని గంగ ఎంటర్‌టైన్ మెంట్స్, బ్యానర్‌పై మహేశ్వర్‌రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.




ఈసందర్భంగా బుధ వారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.కాగా ఈ ఈవెంట్‌కు లక్కీ లక్ష్మణ్ టీంను కొరమీను టీం ఆహ్వానించింది.. నిర్మాత సమన్యరెడ్డి మాట్లాడుతూ, సినిమా బాగా వచ్చిందన్నారు. ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు శ్రీపతి మాట్లాడుతూ, ఒకప్రేక్షకుడిగా చెబుతున్నానని, ఈచిత్రం రోలర్ కోస్టర్ రైడ్‌లా ఉంటుందన్నారు.. ఆనంద్‌రవి మాట్లాడుతూ ఈ చిత్రాన్ని ప్రమోట్ చేయటానికి వచ్చిన లక్కీ లక్ష్మణ్ టీంకు థాంక్స్ అన్నారు. అందరినీ అలరించేలా ఈచిత్రం ఉంటుం దన్నారు. కార్యక్రమలో హీరోయిన్ కిషోరి, లక్ష్మీ లక్ష్మణ్ సినిమా డైరెక్టర్,ప్రొడ్యూసర్స్ అభి, హరత, సోహైల్, కమెడియన్ వేణు, రైటర్ లక్ష్మీభూపాల,లిరిక్ రైటర్‌పూర్ణాచారి, లక్ష్మీ ప్రియాంక, హరీష్ ఉత్తమన్, నటుడు శత్రు, సంగీత దర్శకుడు సిద్ధార్ద్ సదాశివుని, ఇందు, కెమెరామెన్ కార్తీక్ తదితరులు మాట్లాడారు.

# రిలీజ్‌కు ముందే భారీ మొత్తంతో థియేట్రికల్ హక్కులు

## ఎస్5 నో ఎగ్జిట్: దర్శక, నిర్మాతలు భరత్ కోమలపాటి



తారకరత్న , ప్రిన్స్, సునీల్, ఆలీ సాయికుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా ఎస్5 నోఎగ్జిట్.. భరత్ కోమలపాటి (సన్నీ కోమలపాటి) ఈ చిత్రానికి దర్శకత వ్ం వహిస్తున్నారు.. శౌరీ ఎంటర్‌టైనర్‌మెంట్స్ పతాకంపై అదూరి ప్రతాప్‌రెడ్డి , దేవు శామ్యూల్, షేక్ రహీమ్, మెల్కిరెడ్డి గాదె, గౌతమ్ కొండెపూడి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కిన ఈచిత్రం ఈనెల 30న థియేటర్లలోవిడుదలకు సిద్ధమవుతోంది.. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను దర్శక, నిర్మాతలు భరత్ కోమలపాటి, నిర్మాత రామ్ కొండెపూడి తెలిపారు. భరత్ కోమలపాటి మాట్లాడుతూ తాను 2004లో ఇండస్ట్రీకి వచ్చానని, మొదట్లో హీరో కావాలనే ఆలోచన ఉండేదన్నారు.. ఆ తర్వాత ఓ కార్యక్రమంలో నేనుచేసిన డ్యాన్సులు చూసి బాగా డ్యాన్సులు చేస్తున్నావ్ అంటూ మిత్రులు ఎంకరేజ్ చేశారన్నారు.. ఆ తర్వాత ఆట కార్యక్రమంలో పార్టిసిపేట్ చేశానన్నారు.. ఏ పాట చేసినా దానికో కాన్సెప్ట్ రాసుకోవటం అలవాటైందన్నారు. అలా కొరియోగ్రాఫర్‌గా మంచి పేరొచ్చిందని, పూరి జగన్నాద్‌గారు జ్యోతిలక్ష్మిలో ఓ పాట చేసే అవకాశం ఇచ్చారని తెలిపారు. ఇలా కొరియోగ్రాఫర్‌గా కొనసాగుతున్నా, నాకు డైరెక్షన్‌పై ప్యాషన్ ఉ ండేదన్నారు. ఖాళీగా ఉన్నపుడు రకరకాల కాన్సెప్ట్స్, కథలు రాసేవాడినని, అలా రాసుకున్న కథ ఎస్5 నో ఎగ్జిట్ . అన్నారు. హైదరాబాద్-విశాఖ వెళ్లే ఒక ట్రైన్‌లో ఒక కోచ్ మొత్తం మంటలు అంటుకుంటాయి.. సుబ్బు అనే పాత్రను తారకరత్న పోషించారని అన్నారు. ఆయన సిఎం సాయికుమార్ కుమారుడు, తన పుట్టినరోజు సెలబ్రేట్ చేసుకునేందుకు ఓ కోచ్‌ను బుక్ చేసుకుంటారు.. అందులోని వారంతా బోగిని అలరించుకుని పార్టీచేసుకుంటారు. అపుడు సడెన్‌గా కోచ్ డోర్స్ క్లోజ్ అవుతాయి. నో ఎగ్జిట్ అన్న మాట.. అ తర్వాత అగ్నిప్రమాదం జరుగుతుంది.. అసలా ప్రమాదం ఎందుకు జరిగింది.. ఎలా జరిగింది. అ తర్వాత ఏమైందనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుందన్నారు. తారకరత్న ఈచిత్రం కోసం45 రోజులు కష్టపడ్డారన్నారు. మరో కీ రోల్‌లో సునీల్ నటన ఆకట్టుకుంటుందన్నారు. అందరినీ నచ్చుతుందనే నమ్మకం ఉందని, ఇకపై దర్శకుడిగానే కొనసాగుతానని అన్నారు. నిర్మాత గౌతమ్ కొండెపూడి మాట్లాడుతూ, భరత్ తనకు మంచి మిత్రుడని, తనకు అన్పించిన పాయిట్స్ స్టోరీస్ చెప్పేవాడని అన్నారు.. ఒక రోజు ఈ కథతో వచ్చాడని, నాకు బాగా నచ్చిందన్నారు. కథ చాలాబాగుంది ప్యాడింగ్ ఆర్టిస్టులతో చేయాలని అన్పించిందన్నారు. కథ ఓకే అయిన వారంలోనే సెట్‌వర్క్ స్టార్ట్‌చేశామని, సాయికుమార్, ఆలీ, సునీల్ వంటి మంచి ప్యాండింగ్ తో ఎక్కడాకాంప్రమైజ్ కాకుండా నిర్మించామన్నారు. అందుకే ఎంతోమంది డిస్ట్రిబ్యూటర్లు కాంపిటీషన్‌కు వచ్చినా సాగా ఎంటర్‌టైన్‌మెంట్స్‌వారు భారీ అమౌఐంత్ ఇచ్చి , రిలీజ్ చేస్తున్నారంటే సినిమా మీద ఎంత నమ్మకమో మీరు అర్థంచేసుకోవచ్చన్నారు. సినిమాటోగ్రాఫర్ గరుడవేగ అంజి మా సినిమాకు పెద్దబలం అన్నారు. దాదాపు 300కుపైగా థియేటర్లలో విడుదల కాబోతోందన్నారు. కచ్చితంగా మా టీం అందరికీ ఈచిత్రంతోమంచి పేరొస్తుందని ఆశిస్తున్నామని అన్నారు.

# వ్యాపారంలో స్ఫూర్తి ప్రదాతలుగా..

వ్యాపారమంటేనే ఓ పరుగు పందెం. ఏ మాత్రం అలసట చూపినా.. వెనకబడే ప్రమాదముంది. అయితేనేం సవాళ్లకు మే సై అంటూ వ్యాపార రంగంలోకి వస్తున్న మహిళలెందరో! నిరాశ, అనుమానాలు, అవమానాలూ.. అన్నింటినీ తట్టుకొని నిలబడి తమ తలరాతను తామే లిఖించుకుంటున్నారు. స్ఫూర్తిప్రదాతలుగా నిలుస్తున్నారు. ఈ ఏడాది ఔరా అనిపించిన కొందరు వీళ్లు..

### మొదటి ఘనత తనదే..

ఆర్థికరంగం అమ్మాయిలకు తగదన్న మాటల్ని తోసి పుచ్చి ఫిన్‌టెక్ రంగంలో దూసుకెళుతోంది రుచి కల్రా! తొమ్మిదేళ్ల ఉద్యోగానుభవం. ఇక సొంతంగా ఏదైనా చేయాలని భర్తతో కలిసి 2016లో 'ఆఫ్‌బిజినెస్' ప్రారంభించింది. మధ్యతరగతి



అమ్మాయి. ఢిల్లీ ఐఐటిలో ఇంజినీరింగ్, ఐఎస్‌బి, హైదరాబాద్ నుంచి ఎంబిఎ చేసింది. ఇ-వాల్యూ సర్వ్, మెక్సిన్సే వంటి సంస్థలకు పనిచేసింది. కార్పొరేట్‌లకు వ్యాపార, ఆర్థిక సలహాలివ్వడానికి ఎన్నో సంస్థలుంటాయి. చిన్న మధ్య తరహా సంస్థలకు ఆర్థిక అండ ఇచ్చే వారు అరుదు. ఆ పని తానే చేయాలని 2017లో ఫిన్‌టెక్ సంస్థ 'ఆక్సిజో' ప్రారంభించింది. భర్త ఆశిష్ మహాపాత్రతోపాటు మరో ముగ్గురు తనతో కలిశారు. దీనికి 39 ఏళ్ల రుచి చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్. ఈ ఏడాది ప్రారంభంలో భర్త సంస్థతోపాటు 'యూనికార్న్' (సంస్థ విలువ రూ.10వేల కోట్లకు పైమాటే) హోదా దక్కించుకొని యూనికార్న్ సంస్థలను నిర్వహిస్తున్న దంపతులుగా నిలిచారు. 'లాభయకరమైన ఫిన్‌టెక్ యూనికార్న్‌ను నిర్వహిస్తోన్న తొలి భారతీయ మహిళ కూడా తనే.

### సాయం వ్యాపారమైంది...

కొందరికి వ్యాపారం కల. బెంగళూరు అమ్మాయి రాజోషి ఘోష్‌కి మాత్రం ఇదో అలవాటు. సింగపూర్ యూనివర్సిటీ నుంచి కంప్యూటేషనల్ జీనోమిక్స్‌లో డిగ్రీ. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ చేసింది. అవెలింక్. టెక్ సలూన్, ఫైండ్ ఎ కడాయి, 34 క్రాస్ వంటి స్టార్టప్‌లను ప్రారంభించింది. తన ఫుడ్ స్టార్టప్ కోసం కోఫౌండర్ తన్మయ్‌తో కలిసి యాప్ తయారు చేసేప్పుడు



ఎన్నో సమస్యలొచ్చాయి. అయితే తను వాటిని సులువుగా పరిష్కరించగలిగింది. దాన్ని చూసి ఓ స్నేహితుడు సాయమడిగాడు. ఇలా మరెందరికో చేసిచ్చారు. దీన్నే వ్యాపారంగా మలిస్తే అన్న ఆలోచనతో 2017లో 'హసుర' ప్రారంభమైంది. కన్సల్టేషన్, అప్లికేషన్ తయారీ వంటివన్నీ చేసిస్తుందీ సంస్థ. ఇన్నోవేషన్ విభాగంలో ఎన్నో పురస్కారాలు అందుకున్న 'హసుర'కి ఈ ఫిబ్రవరిలో 'యూనికార్న్' హోదా కూడా దక్కింది.

### మూడేళ్లలో రూ.వంద కోట్లు

కెరియర్ అయినా, వ్యాపారమైనా నచ్చినా దాంట్లో అడుగుపెడితే రాణించడం ఖాయమంటుంది కత్రినా కైఫ్. సినిమా తారగా సుపరిచితురాలైన తను 2019లో 'కే బ్యూటీ'తో వ్యాపారంలోకీ అడుగుపెట్టింది. తను వాడే ప్రతి మేకప్ ఉత్పత్తి గురించీ చాలా పరిశోధన చేస్తుంది. భారతీయుల అన్ని చర్మ తీరులకు తగ్గ ఉత్పత్తులు లభించకపోవడం, జంతు హింస లేనివాటిని అందించాలన్న



ఈ ఏడాది 21 సంస్థలు 'యూనికార్న్'లుగా నిలిస్తే.. వాటిలో ఏడింటికి మహిళలే కోఫౌండర్లు.
- మాబెల్ చకో (ఎపెన్)
- షగుఫ్తా అనురాగ్ (లివ్‌స్పేస్)
- స్మితా దియోరా (లీడ్),- శ్రీవిద్యా శ్రీనివాసన్ (అమాగీ)
- విల్మా మటిలా (ఫైర్).

వీళ్లే కాదు.. ఏ నేపథ్యం లేకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి రాణిస్తున్న మహిళలెందరో.. వాళ్ల స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగడమిక మనవంతు !

ఉద్దేశంతో ఏళ్ల పరిశోధన తర్వాత 'కే బ్యూటీ' ప్రారంభించింది. దాన్నీ ఏడాది రూ.100 కోట్లకు పైగా వ్యాపారంగానూ మలిచింది. ఏ వ్యాపారానుభవమూ లేకుండా ఈ దశకు చేరి 'ఫోర్బ్సు సెల్ఫ్ మేడ్ విమెన్-2022' జాబితాలో చోటునీ దక్కించుకుంది.



### 50ల్లో వ్యాపారం..

ఒక మొక్కనీ పెంచి ఎరుగని అనుజ్ శ్రీవాస్తవ.. వేల మంది రైతులకు ఉపాధి కల్పిస్తోంది. తనది బెంగళూరు అమెరికాలో మార్కెటింగ్ అడ్వర్టైజింగ్ విభాగంలో పనిచేసింది. వ్యవసాయాధారిత దేశమైన భారత్‌లో రైతులెందుకు నష్టాలు చవిచూస్తున్నారో అర్థం కాలేదు. మార్కెట్‌లోనేమో ఆహార పదార్థాలకి విపరీతమైన గిరాకీ. ఈ సమస్యకొక పరిష్కారం కనుక్కోవాలని తిరిగొచ్చి పరిశోధన చేసింది. తులసి, ఆవ, పుదీన వంటి వాటిని పేస్ట్‌లుగా అమ్మితే.. వాటికి అనూహ్యమైన డిమాండ్! దీంతో గుడ్‌గావ్‌లో మహిళా రైతుల సాయంతో 2012లో ఆరోగ్యకరమైన స్నాక్స్, డిప్స్, సాస్‌ల ఉత్పత్తి ('విన్ గ్రీన్స్ ఫామ్స్') ప్రారంభించింది. వేల మంది రైతులు, మహిళలకు ఉపాధి కల్పిస్తున్న ఈ సంస్థ వ్యాపారం రూ.400 కోట్లు పైమాటే. ఎన్నో అవార్డులను అందుకొన ఈమె ఈ ఏడాది స్వశక్తితో ఎదిగిన మహిళగా ఫోర్బ్సు జాబితాలోనూ నిలిచింది. ❑

# 14వ పాశురం

ఉజ్గళ్ పుళైక్కడై త్తోట్టత్తువావియుళ్
శెజ్గళునీర్ వాయ్‌నెకిళున్దు ఆమ్బల్
వాయ్ కూమ్బినకాణ్
శెంగల్ పొడిక్కూఱై వెణ్బల్ తవత్తవర్
తంగళ్ తిరుక్కోయిల్ శంగిడువాన్ పోకిన్ఱార్
ఎంగళై మున్నమ్ ఎళుప్పువాన్ వాయ్ పేశుమ్
నంగాయ్! ఎళున్దిరాయ్!
నాణాదాయ్! నావుడైయాయ్!
శంగొడు శక్కర మేన్దుమ్ తడక్కైయన్
పంగయక్కణ్ణానై ప్పాడేలో రెమ్బావాయ్॥

పధ్నాలుగవ పాట



## తిరుప్పావై

మీ తోట బావిలో ఎఱ్ఱకలువలు విరిసె
నల్ల కలువలు ముకుళించె నాతి లేవమ్మా
ధవళ దంతాలు మెరయ, కావి వస్త్రాలు కట్టి,
దేవళాలు తెరచి దేవతార్చన సేయ
తాపసుల బృందాలు తరలివెళ్ళె
మమ్మే లేపదనంచు మాట ఇచ్చిన నీవు
లేశ మాత్రము బిడియంబు లేకపోగ
మైమరచి నిదురించ మర్మమేమి?శంఖ
చక్రాలు చేబూనువాని ఆజానుబాహుని
కమల నయనాల కరుణకురుయువాని
మధురగీతాలు పాడుమా మా మంజువాణి

**భావం:** ఎఱ్ర తామరలు వికసించినవి, నల్లకలువలు ముడుచుకొన్నవి. జేగురురాళ్ల పొడితో రంగు అద్దిన వస్త్రములతో తెల్లని పలువరుస కలిగిన సన్యాసులు తమ దేవాలయమునకు ఆరాధన చేయుటకు పోవుచున్నారు. ఓ పరిపూర్ణులారా, ఓ సిగ్గులేనిదానా, ఓ మాటనేర్పుగలదానా మధురముగా మాటలాడుదానా శంఖ చక్రములు ధరించిన పొడవైన బాహువుల గల పుండరీకాక్షుని భజించుటకు రావమ్మా అని వెలుపలి గోపికలు లోపలి గోపికను మేల్కొలుపుతున్నారు. **ఫలం:** జ్ఞానము కలుగుతుంది.

# భోజనానికి ముందు.. తర్వాత !

హోటల్‌కెళ్తే భోజనం తర్వాత.. తప్పనిసరిగా కాసిని సోంపు పలుకులు రుచి చూస్తాం. లేకపోతే ఏదో వెలితిగా అనిపిస్తుంది. నోటికి తాజా పరిమళం ఇవ్వడంతోపాటు మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనీ ఈ సోంపు అందిస్తుంది.



- సాధారణంగా భోజనం తర్వాత ఆరుగుదల కోసమని సోంపు తింటాం కదా.. ఈ సారి టిఫిన్‌కీ, భోజనానికి మధ్య కాసిని గింజలు నమిలి చూడండి. ఇలా చేయడం వల్ల మన సాధారణంగా తినేదానికన్నా తక్కువ తింటామట దాదాపుగా పదిశాతం తక్కువ కెలొరీలు అందుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.
- దీనిలో పీచు చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే సోంపు తిన్న తర్వాత మళ్లీ ఇంకా ఏదో తినాలన్న కోరిక ఉండదు. కడుపు నిండిపోయినట్టుగా ఉంటుంది. బరువు తగ్గాలనుకొనేవారు సోంపుని అలవాటు చేసుకుంటే మంచిది.
- సోంపుతో చేసిన టీని ఎప్పుడైనా తాగారా? వారంలో ఒకసారైనా తాగండి మూత్ర సమస్యలుంటే తొలగిపోతాయి. శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లకి ఒత్తిడిని అదుపులో ఉంచే శక్తి ఉంది.
- మంచి నిద్ర పట్టించి, అలసట లేకుండా చేస్తాయి సోంపు గింజలు. దాంతో తెల్లారి చురుగ్గా ఉంటూ వ్యాయామం చేయాలన్న కోరిక మనలో కలుగతుందట. రక్తాన్నిశుద్ధిచేస్తుందీ సోంపు. ❑

# రాతి అందాలు..



మీ ఇంట్లో రాతి పాత్రలేమున్నాయి? మహా అయితే రోలు, తిరగలి ఉండొచ్చు. అపార్ట్‌మెంట్ ఇళ్లలోనూ, పట్టణాల్లోనూ ఉంటే అదికూడా కష్టమే అంటారా? కానీ ఇప్పుడు రాతితో చేసిన వంటపాత్రలు ట్రెండుగా మారాయి. తేలిగ్గా ఉంటే వండుకోవడానికీ, వడ్డించుకోవడానికి కూడా సౌకర్యంగా ఉంటున్నాయి. డైనింగ్ టేబుల్‌పైనా చూడ్డానికి బాగుంటున్నాయి.















### చెలి చిట్కా

యాపిల్స్ తరిగాక అవి త్వరగా రంగు మారిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే.. వాటిపై కొద్దిగా నిమ్మరసం చల్లండి. లేదా కత్తికి కొద్దిగా నిమ్మరసం రాసి ఆ తర్వాత యాపిల్‌ను కోయండి. ❑

# పుదీనా పరోటా

కావలసినవి : గోధుమ పిండి- మూడు కప్పులు, పుదీనా- అర కప్పు, పసుపు- పావు టీస్పూన్, కశ్మీరీ కారం । అర టీస్పూన్, జీలకర్ర- ఒక టీసూప్పన్, ధనియాల పొడి - పావు టీస్పూన్, గరంమసాల-పావు టీస్పూన్, అల్లం పేస్టు - ఒక టీస్పూన్, చాట్ మసాల- అరటీస్పూన్, మిరియాలు-పావు టీస్పూన్, నూనె సరిపడా, ఉప్పు- రుచికి తగినంత.

తయారీ విధానం : ఒక బౌల్‌లో రెండు కప్పుల గోధుమ పిండి తీసుకుని అందులో పుదీనా, పసుపు, కారం, జీలకర్ర ధనియాల పొడి, గరంమసాల, అల్లం పేస్టు, చాట్‌మసాల, దంచిన మిరియాలు, తగినంత ఉప్పు వేసి, కొద్దిగా నీళ్లు పోసి కలుపుకోవాలి. ఇప్పుడు పిండిని కొద్దిగా తీసుకుని చపాతీలా చేయాలి. పొడి పిండి అద్దుకుంటూ, రోల్ చేసుకుంటూ పరోటాలు తయారుచేసుకోవాలి. చేత్తో కూడా ఒత్తుకోవచ్చు. తరువాత స్టవ్‌పై పెనం పెట్టి నూనె వేసుకుంటూ రెండు వైపుల్ కాల్చుకోవాలి. ఏదైనా కర్రీతో వేడి వేడి పరోటాలు సర్వ్ చేసుకోవాలి. ❑




# మానసిక పరీక్షలు చేయించండి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న :** మా అమ్మాయి గత ఏడాదిగా తన గదికే అంకితమైపోయింది. రోజంతా తనగదిలోనే గడుపుతుంది. అప్పుడప్పుడు హాల్లోకి వచ్చి టివి చూస్తుంది. గదిలో ఉంటే సెల్‌ఫోన్ హాల్లో ఉంటే టివి తప్ప వేరే ధ్యాసే లేదు. అతికష్టం మీద ఇంటర్ పాసయ్యింది. తరువాత చదువుమానేసింది బి.టెక్ కష్టమైతే సాధారణ డిగ్రీ అయినా చదవమంటే తన వల్ల కాదంటూ మెండికేసింది. నేను, నాభర్త ఇద్దరం ఉద్యోగులం కావడంతో ఉదయం ఆఫీసులకు వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకుంటాము. అప్పటి వరకు ఆమెకు ఇతర పనులు, వ్యాపకం ఏమీ ఉండదు. తినడం, సెల్‌ఫోన్, టివితో గడపడం, నిద్రపోవడం తప్ప మరొక పనిచేయదు. 16 ఏళ్ళ అమ్మాయి కనీసం ఇంటిపని, వంటపని కూడ నేర్చుకోలేదు. చదువుకోక పోయినా పెళ్ళయిన తరువాత ఇంటిని చక్కబెట్టుకోవడం కోసం అంతో ఇంతో నేర్చుకోవాలంటే చెవినపెట్టుకోదు. వయస్సులో ఉన్న అమ్మాయిచలాకీగా ఉంటోంది. మేము ఏదైనా మంచి మాటలు చెపితే మాపైనే తిరగబడుతున్నది. ఎంతసేపు టివి చూస్తావని ఆపబోతే చేతిలో ఉన్న రిమోట్ మా మీదకు విసురుతుంది. ఒక్కోసారి నన్ను కొట్టి కిందపడదోస్తుంది. ఆమె ఒకతే అమ్మాయి కావడంతో గారాబంగా పెంచాము. ఇప్పుడు ఎందుకు కొరగాకుండా పోతున్నది. ఆరు నెలల నుంచి బరువు పెరుగుతున్నది అలాగే రుతుక్రమం ఆలస్యం అవుతున్నది తనను మేము సరిగా చూసుకోవడం లేదంటుంది అసలు తాను మా బిడ్డేకాదంటుంది ఒక్కోసారి అర్థం లేని వితండ వాదానికి దిగుతుంది. ఈడు పిల్లతో కలుద్దామని ఆడుకుందామని ఉండదు. రోజు కొంతసేపు బయటికి వెళ్లి వాకింగ్ చేయమన్నా వినడం లేదు. పోనీ ఇంటిలో చిన్న, చిన్న యోగాసనాలు సాధన చేయమన్నా పట్టించుకోవడం లేదు. చదువు అంటే భయంవల్ల అలా ప్రవరిస్తుందని కొందరు అంటున్నారు. ఒక కూతురని గారాబం చేయడం వల్ల మొండిగా తయారయ్యిందని అనేవారు ఉన్నారు. ఆమె ఏదో మానసిక సమస్యతో బాధపడుతున్నదని నా స్నేహితురాలు ఒకామె చెప్పింది. మంచి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే దారికొస్తుందని సలహా ఇచ్చింది. అయితే మా అమ్మాయి చేత యే పనీ చేయించలేము. ఎక్కడికీ తీసుకెళ్లలేము. ఈ పరిస్థితుల్లో మాకు సరైన మార్గం చూపండి.

\- ఒక సోదరి, చిలకలూరిపేట




**జవాబు :** అమ్మా, మీ అమ్మాయి ప్రవర్తనను బట్టి ఆమె ఏదో మానసిక సమస్యతో బాధపడుతున్నదని భావించాలి. అయితే నిపుణులు పరీక్షలు చేస్తే తప్ప సమస్య ఏదన్నది స్పష్టంగా తెలియదు. మీ అమ్మాయిలో హార్మోన్ల సమస్య కూడ ఉండవచ్చు. రుతుక్రమం ఆలస్యం అవుతున్నది. బరువుపెరుగుతున్నదంటే ఒత్తిడి, డిప్రెషన్ ఉండవచ్చు. లేదా థైరాయిడ్ సమస్యగావచ్చు. గదికే పరిమితం అవుతున్నదని, అసంబద్ధంగా మాట్లాడుతుందని, చేతిలో ఉన్న వస్తువులు మీదకు విసురుతుందని, మిమ్మల్ని కొడుతుందని చెప్పారు. ఇలాంటి లక్షణాలు తీవ్రమైన డిప్రెషన్, స్కిజోఫ్రెనియా లేదా ఇతర మానసిక రుగ్మతల్లోను ఉంటాయి. అయితే మీరు రాసిన లక్షణాలు, అందించిన సమాచారాన్ని బట్టి రుగ్మత ఏదన్నది స్పష్టంగా చెప్పలేము. కాగా ప్రతి మానసిక సమస్యను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించవచ్చని చెప్పలేము. శరీరంలో హార్మోన్లు, రసాయనాల అసమతుల్యత ఏర్పడినపుడు ఏర్పడే మానసిక రుగ్మతలకు సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించడం తప్పనిసరి. అలా కాకుండా దృక్పథం, ఆలోచనలు, ప్రవర్తన, ఉద్వేగాలలో లోపాలు తలెత్తినపుడు కౌన్సెలింగ్ ద్వారా సరిచేయవచ్చు. అలాగే జీవన శైలిలో మార్పు తీసుకరావడం, యోగ, ధ్యానం, అభిరుచులు, వ్యాయామాలు, సమతుల ఆహారం, సత్సంబంధాలు కూడా వ్యక్తిలో మార్పుకు దోహదపడుతాయి. అయితే తీవ్రమైన మానసిక రుగ్మతలకు చికిత్స తప్పనిసరి. అయితే మన సమాజంలో బాగా చదువుకున్న వారు కూడ సైకియాట్రిస్టు వద్దకు వెళ్లడానికి సంకోచిస్తున్నారు. సైకియాట్రిస్టును కలిసే పిచ్చివారని ముద్ర వేస్తారని భావిస్తున్నారు. ఈ భావన పూర్తిగా తప్పు. ప్రతి మానసిక రుగ్మత పిచ్చికాదు. మానసిక రుగ్మతల్లో వందల రకాలు ఉన్నాయి. తీవ్రమైనవి పదుల సంఖ్యలో ఉన్నాయి. సాధారణంగా మానసిక సమస్యలతో బాధపడివారిలో పలు లక్షణాలు కనిపిస్తుంటాయి. ఏదో తెలియని బాధవెంటాడుతుంది. ఏకాగ్రత తగ్గిపోతుంది. లేనిపోని భయాలు, వ్యాకులతకు గురవుతుంటారు. ఆలోచనలు మూడ్ (మనసు) మారి పోతుంటాయి. మిత్రులు, స్నేహితులు, బంధువులతో కలవడం మానేస్తుంటారు. నిద్ర సమస్యలు ఎదుర్కొంటుంటారు. అతిగా నిద్ర పోవడం లేదా నిద్రపట్టక పోవడం జరుగుతుంటుంది. అనుమానాలు, భ్రమలు, భ్రాంతులకు గురవుతుంటారు. ఒత్తిడి దినసరి వృత్తిలో ఎదురయ్యే సమస్యలను తట్టుకోలేక బాధపడుతుంటారు. పరిస్థితులను సరిగా అర్థం చేసుకోలేదరు. ఆహారం తీసుకోవడంతో సమస్యలు ఎదురవుతుంటాయి. మితిమీరిన కోపం ఆవేశం ప్రదర్శిస్తుంటారు. ఒక్కోసారి హింసాత్మకంగా ప్రవర్తిస్తుంటారు. శృంగారపర సమస్యలు ఎదురవుతుంటాయి. ఆత్మ హత్యాభావాలు కలుగుతుంటాయి. కొన్ని సందర్భాలలో మానసిక సమస్యలు శరీరంపై ప్రభావం చూపుతుంటాయి. అంటే తల, మెడ, కీళ్ళ , కాళ్ళ నొప్పులు, కడపు, నడుము, వెన్నునొప్పులు కనిపిస్తుంటాయి. గుండెదడ, కళ్ళు తిరగడం లాంటివి జరుగుతుంటాయి. అంటే ఇందులో ఏదో ఒక సమస్య కనిపించగానే మానసిక రుగ్మతగా భావించి భయపడవలసిన పనిలేదు. కొన్ని లక్షణాలు, కొన్ని రోజులు వెంటాడుతుంటే మానసిక రుగ్మతగా భావించి చికిత్స చేయించాలి. మీఅమ్మాయి కొన్ని సమస్యలతో ఏడాది నుంచి బాధపడుతున్నందున మానసిక పరీక్షలు చేయించి చికిత్స ప్రారంభించండి. ❑

వ్యధ

# ముత్యాల ముగ్గు



ఎన్. జానకి
సరూర్ నగర్
హైద్రాబాద్



17 చుక్కలు
5 వరుసలు
5 వరకుర



21 చుక్కలు
మధ్య చుక్క
11 వరకు



బి.రామలక్ష్మి
కల్లూరు
ఖమ్మం

### ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్,
వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్
మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్
, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

### వన్డే ప్రపంచకప్ జట్టును నడిపించేది

# రోహిత్, పాండ్యలే

## సీనియర్ క్రికెటర్ దినేశ్ కార్తిక్



**న్యూఢిల్లీ:** శ్రీలంకతో టి20, వన్డే సిరీస్‌లతో టీమిండియా 2023వ సంవత్సరాన్ని ప్రారంభించనుంది. ఇప్పటికే భారత జట్టును బిసిసిఐ ప్రకటించిన విషయం తెలిసిందే. టి20లకు హార్దిక్ పాండ్యా నాయకత్వం వహిస్తాడు. రెగ్యులర్ సారథి రోహిత్ శర్మ గాయం కారణంగా పొట్టి సిరీస్‌కు అందుబాటులో ఉండటం లేదు. అయితే లంకతో వన్డే సిరీస్‌కు మాత్రం రోహిత్ వచ్చేస్తాడు. అసలే వచ్చే ఏడాది భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2023 టోర్నమెంట్ జరగనుంది. కెప్టెన్ రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా ప్రతి మ్యాచ్‌ను తేలిగ్గా తీసుకోకుండా ఆడనుంది. ఈ క్రమంలో వరల్డ్ కప్‌లో పోటీపడే భారత జట్టుకు రోహిత్ శర్మ డిప్యూటీగా హార్దిక్ ఉంటాడని సీనియర్ క్రికెటర్ దినేశ్ కార్తిక్ అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే కెప్టెన్సీ సామర్థ్యం ఏంటో హార్దిక్ పాండ్య నిరూపించుకొన్నాడని, తప్పకుండా రోహిత్ తర్వాత అతడే సారథి అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని కార్తిక్ తెలిపాడు. ఈ ఏడాది చాలామంది ఆటగాళ్లు కెప్టెన్లుగా వ్యవహరించారు. అయితే అందరిలోకెల్లా పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య తానేంటో నిరూపించుకొన్నాడు. ఐపిఎల్‌లో గుజరాత్‌ను విజేతగా నిలిపాడు. అందుకే రోహిత్ శర్మ తర్వాత వైట్‌బాల్ క్రికెట్‌కు నాయకుడిగా అయ్యే అవకాశాలు కెఎల్ రాహుల్ కంటే హార్దిక్ పాండ్యకే ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే వైస్ కెప్టెన్సీ రేసులో కెఎల్‌తో పాండ్య పోటీ పడుతున్నాడు. ప్రపంచకప్ జట్టుకు తప్పకుండా రోహిత్‌కు డిప్యూటీగా పాండ్యనే ఉంటాడు. హార్దిక్ ప్రదర్శన కూడా అత్యుత్తమ స్థాయిలో ఉంది అని డికె వెల్లడించారు. రాహుల్ ద్రవిడ్ ప్రధాన కోచ్‌గా వచ్చిన తర్వాత భారత్ జట్టుకు చాలా మంది కెప్టెన్లుగా వ్యవహరించారు. రెగ్యులర్ సారథి రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవడం లేదా ఒకేసారి రెండు సిరీస్‌లు ఉన్న సందర్భంలో ఇలా జరిగింది. ఆసియాకప్, టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో రోహిత్ ఎక్కువగా టి20 సిరీస్‌లకు నాయకత్వం వహించాడు. శ్రీలంక వంటి జట్టుతో వన్డేలు ఆడినప్పుడు శిఖర్ ధావన్ సారథ్యం చేపట్టాడు. ఇలా ఒకే ఏడాది ధావన్, హార్దిక్, రిషభ్ పంత్, కెఎల్ రాహుల్ కెప్టెన్సీ బాధ్యతలను నిర్వర్తించారు. అయితే విభిన్నంగా ప్రయోగాలు చేయడం పెద్ద టోర్నీల్లో టీమిండియా విఫలం కావడానికి ప్రధాన కారణమైందని క్రీడా విశ్లేషకులు అంచనా వేశారు. దీంతో రాబోయే ఆసియా కప్, వన్డే ప్రపంచకప్ వరకు ఎలాంటి ప్రయోగాలు చేపట్టకూడదని అభిమానులు ఆశిస్తున్నారు.

## ఐపిఎల్‌లో రాణించినా ట్రోఫీ నెగ్గని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

### జట్టు ముందున్న ప్రధాన సమస్య బౌలింగ్: ఆకాష్ చోప్రా

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో ఎంత బాగా రాణించినా ఇప్పటివరకు ట్రోఫీ నెగ్గని జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకటి. ఈ జట్టు ముందు ఇప్పుడు కూడా ఒక ప్రధాన సమస్య కనిపిస్తోంది. అదే బౌలింగ్. గత మూడు సీజన్లలలో వరుసగా ఐపిఎల్ నాకౌట్స్ చేరిన ఆర్సీబి ఒక్కసారి కూడా ట్రోఫీ నెగ్గలేదు. గతేడాది చాలా మంది ఆటగాళ్ల ఫామ్‌లో లేకున్నా క్వాలిఫైయర్ 2 చేరింది. కానీ ఆ మ్యాచ్‌లో రాజస్థాన్ చేతిలో ఓడింది. వచ్చే యేడాది ఆర్సీబీ ముందు ఉన్న ప్రధాన సమస్య బౌలింగ్ విభాగంలో లోపమేనని మాజీ దిగ్గజంఆకాష్ చోప్రా చెప్పాడు. ఆర్సీబి హోం గ్రౌండ్ అయిన చిన్నస్వామి స్టేడియం పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఇక్కడ రాణించే బౌలర్లు బెంగళూరు వద్ద లేరని చోప్రా అభిప్రాయపడ్డాడు. ఆర్సీబి దగ్గర ఆరో బౌలింగ్ ఆప్షన్ ఉండాలి. లేదంటే చిన్నస్వామి స్టేడియంఅ జట్టు బౌలింగ్ విభాగంపై దయ చూపించదు. అక్కడ చాలా కష్టపడాల్సి వస్తుంది. గతంలో దుబాయ్, యూఎఇ మైదానాల్లో ఆర్సీబికి ఇది పెద్ద సమస్య కాలేదు. కానీ చిన్నస్వామి స్టేడియంలో ఇది చాలా పెద్ద సమస్య అని స్పష్టం చేశాడు. అలాగే ఆసీస్ స్టార్ పేసర్ జోష్ హాజీల్‌వుడ్ ఈ సారి ఐపిఎల్ ఆరంభంలో కొన్ని మ్యాచ్‌లకు దూరం అవుతున్నాడు. ఈ విషయాన్ని గుర్తుచేసిన ఆకాష్ చోప్రా అతని స్థానాన్ని తాజాగా కొనుగోలు చేసిన రీస్ టాప్లేతో ఆర్సీబీ భర్తీ చేయడానికి ప్రయత్నించాలని చెప్పాడు. అంతేకానీ డేవిడ్ విల్లేతో హాజిల్‌వుడ్ స్థానాన్ని భర్తీ చేయడం, అదీ ముఖ్యంగా చిన్నస్వామి స్టేడియంలో సాధ్యం కాదని అభిప్రాయపడ్డాడు. పేసర్లతో పాటు షాబాజ్ అహ్మద్, వానిందు హసరంగ మీదనే ఆధారపడినా కూడా ఆర్సీబీకి కష్టాలు తప్పవన్నాడు. హార్షల్ పటేల్, మహ్మద్ సిరాజ్‌కు కూడా చిన్నస్వామి స్టేడియంలో అంత గొప్ప రికార్డు లేదు. లంక ప్రీమియర్‌లీగ్ చూస్తే హసరంగ కూడా భారీగా పరుగులు సమర్పించుకుంటాడని కనిపిస్తోంది. ఇక చిన్నస్వామి వంటి స్టేడియంలో షాబాజ్ తన కోటా ఓవర్లు వేస్తాడా? అనేది అనుమానమే. అప్పుడు ఈ సమస్యను తీర్చడం కోసం మహిపాల్ లోమ్రోర్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే గ్లెన్ మాక్స్‌వెల్ చేత కూడా బౌలింగ్ చేయించాలి. అయితే చిన్నస్వామి స్టేడియంలో బౌలర్లు ఎక్కువ లెంగ్త్ డెలివరీలు వేసే అవకాశం ఉండదు. ఎందుకంటే అది పూర్తిగా బ్యాటింగ్ పిచ్ అని చప్రా వివరించాడు.

ఆట





# సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌కు కెప్టెన్సీ

## ఐసిసి రూల్స్ తెలియక మరోసారి నవ్వుల పాలైన పాక్ ఆటగాళ్లు!

**కరాచీ:** ఐసిసి రూల్స్ తెలియక పాకిస్థాన్ ఆటగాళ్లు మరోసారి నవ్వుల పాలయ్యారు. సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌తో కెప్టెన్సీ చేయించబోయి పరువు తీసుకున్నారు. న్యూజిలాండ్‌లో జరుగుతున్న తొలి టెస్ట్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్ మూడో రోజు ఆటలో పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ అనారోగ్యం కారణంగా మైదానంలోకి రాలేదు. ఈ టెస్టుకు పాక్ వైస్ కెప్టెన్‌ను ప్రకటించకపోవడంతో జట్టును ఎవరు నడిపించాలనే విషయంలో సందిగ్ధత నెలకొంది. బాబర్ స్థానంలో జట్టులోకి వచ్చిన సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. కానీ ఎంసిసి రూల్ 24.1.2 ప్రకారం సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ మైదానంలో అధికారిక కెప్టెన్‌గా వ్యవహరించలేడు. దీంతో పాకిస్థాన్ తాత్కాలికంగా కెప్టెన్సీ బాధ్యతలను సర్ఫరాజ్ ఖాన్‌కు అప్పగించింది. నౌమన్ అలీ బౌలింగ్‌లో డెవాన్ కాన్వే ఎల్బీ కోసం అప్పీల్ చేయగా అంపైర్ తిరస్కరించాడు. దీంతో డిఆర్ఎస్ కోసం రిజ్వాన్‌తో మాట్లాడకుండానే సర్ఫరాజ్ థర్డ్ అంపైర్‌కు అప్పీల్ చేశాడు. బాబర్ గైర్హాజరీలో జట్టును సర్ఫరాజ్ ముందుకు నడిపాడని రిజ్వాన్‌కు పగ్గాలు అప్పగించలేదని ఈ విధంగా పాక్ మేనేజ్‌మెంట్ క్లారిటీ ఇచ్చింది. టీ20 ప్రపంచకప్‌లోనూ ఇలానే రూల్స్ తెలియక పాక్ ఆటగాళ్ల మూల్యం చెల్లించుకున్నారు. భారత్‌తో జరిగిన మ్యాచ్ ఆఖరి ఓవర్లో అంపైర్ నోబాల్ నిర్ణయాన్ని తప్పుబట్టడం తర్వాత డెడ్ బాల్ ఇవ్వాలని కోరడం దాని కోసం నానా యాగీ చేయడం అందరిని విస్మయానికి గురి చేసింది. నోబాల్ అనంతరం కోహ్లీ క్లీన్ బౌల్డ్ అవ్వగా భారత ఆటగాళ్ల పరుగు తీయగా పాక్ ఆటగాళ్ల వ్యతిరేకించారు. చివరకు తప్పు తెలుసుకుని సైలెంట్ అయిపోయారు. కరాచీ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్, అఘా సల్మాన్ శతకాలు చేయడంతో పాకిస్తాన్ 438 పరుగులు చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ ధీటుగా బదులిస్తోంది. టామ్ లాథమ్ సెంచరీతో చెలరేగగా డెవాన్ కాన్వే తృటిలో శతకం చేజార్చుకున్నాడు. క్రీజులో కేన్ విలియమ్సన్‌తో పాటు టామ్ బ్లండెల్ ఉన్నాడు. టీ బ్రేక్ సమయానికి 101 ఓవర్లలో 4 వికెట్లకు న్యూజిలాండ్ 356 పరుగులు చేసింది. కివీస్ ఇంకా 82 పరుగుల వెనుకంజలో ఉంది.

# ధోనీ కూతురు జీవాకు లియోనల్ మెస్సీ స్పెషల్ గిఫ్ట్!





**న్యూఢిల్లీ:** ఫుట్‌బాల్ దిగ్గజం, ఫిఫా ప్రపంచకప్ విజేత, ఆల్‌టైమ్ గ్రేట్ లియోనెల్ మెస్సీ టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ కూతురు జీవాకు ప్రత్యేక బహుమతి అందచేశాడు. ఖతర్ వేదికగా జరిగిన ఫిఫా ప్రపంచకప్‌ను గెలిచి కెరీర్‌ను సార్థకం చేసుకున్న మెస్సీ ప్రస్తుతం ఆ సంతోషంలో మునిగి తేలుతున్నాడు. ఈ సంతోషంలో మెస్సీ తన అభిమానులు, ఫాలోవర్లను మాత్రం మరచిపోలేదు. ఇక భారత్‌లోనూ అతనికి పెద్ద సంఖ్యలో ఫ్యాన్స్ ఉన్న విషయం తెలిసిందే. ధోనీ, కోహ్లీ లాంటి క్రికెటర్లు కూడా అతన్ని ఫాలో అవుతుంటారు. ఈ నేపథ్యంలో ధోనీ కూతురు జీవాకు మెస్సి తాను సంతకం చేసిన అర్జెంటీనా జెర్సీని పంపి తన ప్రేమను చాటుకున్నాడు. ఆ జెర్సీని ఇన్‌స్టాలో పోస్టుచేసిన జీవా ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యింది. ఆ జెర్సీపై జీవా కోసం' అని రాసి దాని కింద మెస్సీ సంతకం చేశాడు. గతంలో కూడా మెస్సీ బిసిసిఐ సెక్రటరీ జైషాకు ఇలాంటి జెర్సీనే పంపిన విషయాన్ని స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారుతున్నాయి. ధోనికి క్రికెట్‌తో పాటు ఫుట్‌బాల్ అంటే కూడా చాలా ఇష్టం. క్రికెట్ ప్రారంభించడానికంటే ముందు ధోనీ ఫుట్‌బాల్ ఆడేవాడని గతంలో స్వయంగా అతడే పలు ఇంటర్వ్యూలలో తెలిపాడు. తండ్రి వలె జీవాకు కూడా ఫుట్‌బాల్ అంటే ఇష్టమేనట. ఇక ఫిఫా ప్రపంచకప్ విషయానికొస్తే ఫైనల్లో మెస్సీ సారథ్యంలోని అర్జెంటీనా 4,2 తేడాతో ఫ్రాన్స్‌ను షూటౌట్‌లో చిత్తు చేసింది. నిర్ణీత సమయం, ఎక్స్‌ట్రా టైమ్‌లో ఇరు జట్లు 3,3తో గోల్స్ సమం చేయడంతో మ్యాచ్ ఫలితాన్ని షూటౌట్ ద్వారా తేల్చారు. షూటౌట్‌లో అర్జెంటీనా నాలుగు గోల్స్ చేయగా ఫ్రాన్స్ రెండు గోల్స్ మాత్రమే చేసింది. దీంతో మెస్సీ అండ్ కో. విశ్వ విజేతగా నిలిచింది. కెరీర్‌లో లోటుగా ఉన్న ప్రపంచకప్ మెస్సీ ఖాతాలో చేరింది.

# బ్యాంకుల్లో తగ్గిన మొండి బకాయిలు

**ముంబై, డిసెంబరు 28:** భారత్ బ్యాంకుల స్థూల మొండిబకాయిలు సెప్టెంబర్ 2022 నాటికి 5శాతానికి తగ్గాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నివేదిక ఒకటి తెలిపింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో గరిష్టస్థాయికి చేరిన స్థూల మొండి బకాయిలు అటు తర్వాత క్రమంగా దిగి వచ్చాయి. 2022 మార్చిలో ఇది 5.8 శాతానికి తగ్గింది. చెల్లింపుల్లో వైఫల్యాలు తగ్గడం, రికవరీలు మెరుగు పడడం, బకాయిల మాఫీ వంటి అంశాలు స్థూల మొండి బకాయిలు తగ్గడానికి కారణం. ప్రస్తుతం బ్యాంకింగ్ ఒడుదుడుకులను తట్టుకొని నిలబడుతోంది. రుణ నాణ్యత పెరిగింది. మూలధన నిల్వలు పటిష్టంగా ఉన్నాయి. అయితే వడ్డీరేట్ల పెరుగుల, ఆర్థిక మందగమనం వంటి అంశాలు బ్యాంకింగ్ రంగంపై కొంత ప్రతికూల ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. రుణ వృద్ధిరేటు మరెంతో మెరుగుపడాల్సి ఉంది. రుణ పునర్వ్యవస్థీకరణ మొత్తంగా 1.1శాతం పెరిగితే, బడా రుణ గ్రహీతలకు సంబంధించి ఇది 0.5శాతంగా ఉంది. వ్యక్తిగత రుణాలు, చిన్న వ్యాపారాలకు సహాయం చేయడానికి సంబంధించి ప్రవేశపెట్టిన రుణ పునర్వ్యవస్థీకరణ స్కీమ్‌ల వల్ల తగిన ప్రయోజనాలు ఒనగూరుతున్నాయి. దేశీయంగా బ్యాంకుల స్థూల 2020-21లో ప్రైవేట్ బ్యాంకుల జీఎన్‌పిఎలు 0.2శాతం ఉంటే, 2021-22లో 0.5శాతానికి చేరాయి.




బ్యాంకింగ్‌లో 2021-22 నుంచి యూ టర్న్ తీసుకుంది. 2015-16 నుంచి 2019-20 వరకూ వరుసగా ఐదు సంవత్సరాలలో బ్యాంకింగ్ మొత్తంగా నష్టాలను నమోదు చేసుకుంది. 2017-18లో అత్యధికంగా రూ.85,370 కోట్ల నష్టం చోటు చేసుకుంది. తర్వాత స్థానాల్లోకి వెళితే, 2018-19లో రూ.66,636 కోట్లు, 2019-20లో రూ.25,941 కోట్లు, 2015-16లో రూ.17,993 కోట్లు, 2016-17లో రూ.11,389 కోట్లు బ్యాంకింగ్ నష్టాల బాట నడిచింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల మొత్తం లాభం రూ.66,539కోట్లు. 2020-21 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ.31,816 కోట్లు ఈ పరిమాణం రెట్టింపునకుపైగా పెరిగింది. 2022-23 మొదటి ఆరు నెలల్లో బ్యాంకింగ్ బ్యాలెన్స్ షీట్‌లో మంచి పురోగతి నెలకొంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల మొండి బకాయిల కట్టడికి తీసుకున్న చర్యల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో 12 ప్రభుత్వ రంగ బ్యాంకుల నికర లాభంతో పోలిస్తే ఇది 50శాతం పెరిగి రూ.25,685 కోట్లుగా నమోదయింది. తొలి త్రైమాసికంలో మొత్తం 12ప్రభుత్వరంగ బ్యాంకుల బ్యాంకింగ్ రంగం లాభాలు గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 9.2 శాతం పెరిగాయి.

# వాణిజ్యం

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం తీవ్ర ఒడుదుడుకుల్లో కొనసాగి, చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే కోలుకు న్నాయి. కానీ వెంటనే కొనుగోళ్ల ఒత్తిడితో మళ్లీ పతనదిశలో కొనసాగాయి. ఇలా రోజంతా లాభనష్టాల మధ్య సూచీలు ఊగిసలాడాయి. గత రెండు రోజుల లాభాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించారు. చివరికి సెన్సెక్స్ 17.15 పాయింట్ల నష్టంతో 60,910.28 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 9.80 పాయింట్లు నష్టపోయి 18,122.50 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొ రేషన్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, విప్రో, ఐటిసి, నెస్లే ఇండియా, ఎన్‌టిపిసి, హెడిఎఫ్‌సి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, యాక్సిస్‌బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటాస్టీల్, టాటామోటార్స్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.82 వద్ద నిలిచింది. శీలా ఫోమ్ తమ ప్రత్యర్థి సంస్థ కర్లాన్‌ను రూ.2వేల కోట్లకు కొనుగోలు చేయనుంది. దీంతో కంపెనీ షేరు బుధవారం 1.51శాతం పెరిగి 1,294 రూపాయల వద్ద నిలిచింది. బెస్ట్ స్మార్ట్ మీటరింగ్ పేరిట అదానీ ట్రాన్స్‌మిషన్ అనుబంధ సంస్థలను ప్రారంభించింది.

## టెలికం యూజర్లపై సైబర్ నేరగాళ్ల పంజా

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఇటీవలి కాలంలో వొడాఫోన్ ఐడియా యూజర్లకు 5జి సేవల పేరుతో మోసపూరిత ఎస్ఎంఎస్‌లు వస్తున్నాయి. ఇవి కంపెనీల నుంచి వచ్చాయనుకుంటే మోసపోవడానికి ఆస్కారం ఉంది. ఇప్పటి వరకు మన దేశంలో రిలయన్స్ జియో, భారతీఎయిర్‌టెల్ కంపెనీలే 5జి సేవలను అందిస్తున్నాయి. వొడాఫోన్ ఐడియా, బిఎస్ఎన్ఎల్ నుంచి ఈసేవలు ఇంకా మొదలు కాలేదు. జియో, ఎయిర్‌టెల్ కూడా కొన్ని పట్టణాల్లోనే 5జి సేవలను ఆఫర్ చేస్తున్నాయి. ఆయా పట్టణాల్లోని యూజర్లకు 5జి సేవలు అందుబాటులోకి వచ్చాయంటూ జియో, ఎయిర్‌టెల్ సంక్షిప్త సందేశాలు పంపిస్తున్నాయి. అచ్చం ఇదే మాదిరి ఎస్ఎంఎస్‌లు వొడాఫోన్ ఐడియా యూజర్లకు కూడా వస్తున్నాయి.



వాట్సాప్‌కు కూడా ఈ సందేశాలు వస్తున్నాయి. ఈ లింక్ పంపించి, దానిపై క్లిక్ చేయడం ద్వారా 5జి సేవలను పొందవచ్చనే సమాచారం ఉంటోంది. ఆ లింక్‌పై క్లిక్ చేస్తే ఫోన్‌లోకి మాల్వేర్‌ను జొప్పించి సున్నితమైన సమాచారాన్ని నేరగాళ్లు తస్కరిస్తారు. బ్యాంకు ఖాతా తదితర వివరాలు వారి చేతికి వెళ్లాయంటే ఉన్నదంతా వేగంగా ఊడ్చేసే ప్రమాదం లేకపోలేదు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, ఎయిర్‌టెల్, జియో యూజర్లకు కూడా ఇలాంటి సందేశాలను పంపిస్తున్నారు. ఇప్పటి వరకు 5జి సేవలు ఇంకా చేరని పట్టణాల్లోని వారిని సందేశాలతో మోసగించేందుకు సైబర్ నేరస్థులు ప్రయత్నిస్తున్నారు. కనుక వొడాఫోన్ ఐడియా యూజర్లుకానీ, మరే ఇతర నెట్‌వర్క్ యూజర్లు అయినా సరే ఫోన్‌కు వచ్చే సందేశాలకు స్పందించకుండా ఉండడమే మేలు. అది అధికారికంగా కంపెనీ పంపించినసందేశమే అయినా పట్టించుకోవచ్చు. ఫక్షన్ సెట్టింగ్స్‌లోని నెట్‌వర్క్ ఆప్షన్‌లో ప్రిఫర్డ్ నెట్ వర్క్ టైప్ వద్ద 3జి, 4జి, 5జి ఆప్షన్లు కనిపిస్తాయి. 5జి సెలక్ట్ చేసుకుంటే కంపెనీ సేవలు అందుబాటులో ఉన్నదీ, లేనిదీ తెలుస్తుంది.

## స్టార్టప్స్‌లో విదేశీ పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఔత్సాహిక వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు, స్టార్టప్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలతో దేశీయ అంకుర సంస్థల్లోకి కొత్త యేడాదిలో భారీగా విదేశీ పెట్టుబడులు రాగలవని ప్రభుత్వం అంచనా వేస్తోంది. పరిశ్రమలు, అంతర్గత వాణిజ్యం ప్రోత్సాహ విభాగం కార్యదర్శి అనురాగ్ జైన్ ఈ విషయం తెలిపారు. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా ఉందని, మన అంకుర సంస్థల పని తీరును బట్టి చూస్తే త్వరలోనే అంతర్జాతీయగా అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గుర్తింపు పొందిన స్టార్టప్స్ సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. స్టార్టప్స్ ఫండ్ ఆఫ్‌ఫండ్స్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ పథకాలను మంచి ఆదరణ ఉంటోంది అని జైన్ పేర్కొన్నారు. ప్రభుత్వం సరళతరమైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానాన్ని పాటిస్తుండడం కూడా అంకుర సంస్థల్లోకి మరిన్ని పెట్టుబడులు రావడానికి దోహద పడనుందని ఆయన చెప్పారు. మరోవైపు ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని వినియోగించుకునేందుకు అంతర్జాతీయ సంస్థలు కూడా ఆసక్తిగా ఉన్నాయని జైన్ తెలిపారు. పలు గ్లోబల్ సంస్థలు తమ తయారీ కార్యకలాపాలను భారత్‌కు మార్చుకునే యోచనలో ఉన్నాయని ఆయన వివరించారు. 14 రంగాల్లో పిఎల్ఐ స్కీములతో రూ.2.74 లక్షల కోట్ల పెట్టుబడులు రాగలవని అంచనా వేస్తున్నట్లు జైన్ చెప్పారు. ఎలక్ట్రానిక్స్ తయారీ, ఫార్మా, టెలికం, ఫుడ్ ప్రాసెసింగ్ మొదలైన రంగాలు పెట్టుబడులు, ఉత్పత్తి, విక్రయాలు, ఉద్యోగాల కల్పనలో కీలకంగా ఉంటున్నాయని ఆయన తెలిపారు. దేశీయంగా నవకల్పనలు, అంకుర సంస్థలు, స్టార్టప్ వ్యవస్థలోకి ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం 2016 జనవరి 16న స్టార్టప్ ఇండియా ప్రణాళికను ఆవిష్కరించింది. గణాంకాల ప్రకారం నవంబరు 30 వరకూ దీని కింద 84వేలకుపైగా అంకుర సంస్థలు గుర్తింపు పొందాయి. ఇక స్టార్టప్‌లకు వివిధ దశల్లో అవసరమైన ఆర్థిక తోడ్పాటును అందించేందుకు కేంద్రం ఎఫ్ఎఫ్ఎస్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్, రుణ హామీ పథకం మొదలైనవి అమలు చేస్తోంది. ఎఫ్ఎఫ్ఎస్ కింద 93 ప్రత్యామ్నాయ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ 773 స్టార్టప్స్‌లోకి పెట్టుబడులు పెడుతున్నాయి.




## బ్యాంకు లాకర్ నిబంధనల్లో మార్పులు

**ముంబై, డిసెంబరు 28:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం కొత్త యేడాది నుంచి లాకర్ల నిబంధనలను బ్యాంకులు మార్చేస్తున్నాయి. ఇప్పటికే లాకర్ సదుపాయం ఉపయోగించుకుంటున్న ఖాతాదారులకు బ్యాంకులు సందేశాలు పంపుతున్నాయి. లాకర్ ఒప్పందాన్ని మార్చుకోవాలని అందులో సూచిస్తున్నాయి. వాస్తవానికి ఈ యేడాది ప్రారంభంలోనే లాకర్ నిబంధనల్లో ఆర్‌బిఐ పలు మార్పులు సూచించింది. వాటి ప్రకారం నిబంధనల్లో మార్పులు చేసి, వచ్చే యేడాది ఫస్ట్ నుంచి అమల్లోకి తీసుకురావాలని బ్యాంకులు నిర్ణయించాయి. లాకర్ ఒప్పందంలో బ్యాంకులు ఎలాంటి అనైతిక షరతులు చేర్చడానికి వీల్లేదు. అదే సమయంలో బ్యాంకుల ప్రయోజనాలు దెబ్బ తీసేంత ఉదారత్వమూ పనికిరాదు. స్టాంప్ పేపర్‌పై లాకర్ ఒప్పందం జరగాలి. ఇందులో లాకర్ నియమ నిబంధనలు పొందుపరిచి, నకలు కాపీని వినియోగదారుడికి అందించాలి. ఒప్పందం తప్పకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే ఉండాలి. దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకు బిల్డింగ్ కూలిపోవడం, తదితర ప్రమాదాలు జరిగినప్పుడు లాకర్‌కు వసూలు చేసిన ఫీజుకు వంద రెట్లు ఎక్కువ మొత్తాన్ని వినియోగదారుడికి చెల్లించాలి. లాకర్‌రూమ్‌లో కచ్చితంగా సిసిటివి కెమెరాలను అమర్చాలి. వాటి డాటాను 180 రోజుల పాటు జాగ్రత్త చేయాలి. లాకర్ తెరిచిన ప్రతిసారీ వినియోగదారుడికి ఎస్ఎంఎస్, ఇ-మెయిల్ పంపాలి. మోసాలను అరికట్టేందుకు ఇది ఉపయోగపడుతుంది. కొత్తగా లాకర్ తీసుకునే వినియోగదారుడికి నుంచి మూడేళ్ల అద్దె, ఇతర ఖర్చులకు సమానమైన మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని బ్యాంకులు కోరవచ్చు. అయితే ఇది తప్పనిసరి కాదు. ఇప్పటికే లాకర్ సదుపాయం ఉపయోగిస్తున్న వినియోగదారుడి నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్ తీసుకోవాల్సిన అవసరం లేదు. లాకర్ తీసుకున్న వినియోగదారుడు మరణించిన సందర్భంలో మరణ ధ్రువీకరణ పత్రం తీసుకుని, నామినీకి లాకర్‌లోని వస్తువులను అప్పగించవచ్చు.




## ప్రభుత్వ రుణ భారం రూ.147 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** కేంద్ర ప్రభుత్వ మొత్తం రుణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికం చివరి నాటికి రూ.147.19 లక్షల కోట్లకు పెరిగిందని ఆర్థిక శాఖ తాజా గణాంకాలు వెల్లడించాయి. జూన్ త్రైమాసికం ముగిసేనాటికి ఈ పరిమాణం 145.72 లక్షల కోట్లు. అంటే మొదటి త్రైమాసికం నుంచి రెండవ త్రైమాసికానికి ప్రభుత్వ రుణభారం ఒకశాతం పెరిగింది. మొత్తం రుణ భారంలో సెప్టెంబర్ ముగిసే నాటికి పబ్లిక్ డెట్ వాటా 89.1 శాతం. జూన్ 30 నాటికి ఈ విలువ 88.3 శాతం. దీని పరిధిలోకి వచ్చే డేటెడ్ సెక్యూరిటీల్లో 29.6శాతం మేర ఐదు సంవత్సరాల కన్నా తక్కువ కాల పరిమితిలో మెచ్యూర్ అవడానికి సంబంధించినది. డేటెడ్ సెక్యూరిటీల ద్వారా ప్రభుత్వం రెండవ త్రైమాసికంలో సమీకరించాల్సిన నోటిఫై మొత్తం రూ.4,22,000 కోట్లు కాగా, సమీకరించింది రూ.4,06,000 కోట్లు. రీపేమెంట్లు రూ.92,371.15 కోట్లు. కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీల్లో కమర్షియల్ బ్యాంకుల వెయిటేజ్ సెప్టెంబర్ 38.3 శాతం ఉంటే, జూన్ త్రైమాసికానికి ఈ రేటు 38.04 శాతంగా ఉంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో బ్యాంకుల్లో ప్రభుత్వం చేసిన మొత్తం రీకేపిటలైజేషన్ పరిమాణం మొత్తం రూ.2,90,600 కోట్లు. ప్రైవేట్ రంగ బ్యాంకుగా వర్గీకరణ జరిగిన ఐడిబిఐ బ్యాంకుకు రీకేపిట లైజేషన్ విలువ రూ.4,557 కోట్లు. 2021 సెప్టెంబరు 24 నాటికి భారత్ విదేశీ మారకద్రవ్య నిల్వల పరిమాణం 638.64 బిలియన్ డాలర్లు అయితే, 2022 సెప్టెంబర్ 30 నాటికి ఈ విలువ 532.66 బిలియన్ డాలర్లకు తగ్గాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.